ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb.com/vaartha

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

19-8-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 201 పేజీలు: 12 వెల: 6.50


నేడు రాఖీ పౌర్ణమి.. నేడే సూపర్ బ్లూమూన్ 2లో

సిఎం చంద్రబాబు నేడు శ్రీసిటీకి రాక 4లో

# కేంద్రం సాయంతో రాష్ట్రం బలోపేతం

- జాతీయ స్థాయిలో మరింత ముందుకు
- త్వరితగతిన అమరావతి, పోలవరం నిర్మాణం
- నిర్దిష్ట వ్యవధిలో నిర్మాణాత్మక అభివృద్ధి
- ఢిల్లీ నుంచి తిరిగివచ్చిన సిఎం చంద్రబాబు



**విజయవాడ,ఆగస్టు 18,ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయస్థాయిలో ఆంధ్రప్రదేశ్‌ను అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.ఇందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందనే పరిపూర్ణ విశ్వాసం తమకు ఉందన్నారు.కేంద్ర సమన్వయంతో ఎపికి కీలకమైన అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.కేంద్ర ఆర్థిక ప్రణాళికలో ఎపికి రూ.15వేల కోట్లు కేటాయించారని,ఇందుకు ప్రధాని నరేంద్రమోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, హోంమంత్రి అమిత్‌షాలకు స్వయంగా కలిసి ధన్యవాదాలు తెలిపామన్నారు.

గత రెండు రోజులుగా ఢిల్లీలో పర్యటించిన సిఎం చంద్రబాబు ఆదివారం ఎపికి తిరిగి వచ్చారు.ఈ పర్యటన అంశాలను సిఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగా ప్రజలకు తెలిపారు. ఈ నెల 16 సాయంత్రం ఢిల్లీ వచ్చిన సిఎం చంద్రబాబు అదే రోజు కేంద్రజలశక్తి శాఖా మంత్రి పాటిల్‌ను కలుసుకున్నారు.పోలవరం సహా అనేక రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టుల గురించి సిఎం చంద్రబాబు కేంద్రమంత్రికి వివరించారు.పోలవరం ప్రాజెక్ట్‌కు డిజైన్ మార్పుతో కొత్తగా డయాఫ్రం వాల్ నిర్మించే అంశంపై చర్చించారు.శనివారం ఉదయం ఆయన కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వశాఖ మంత్రి కింజరపు రామ్మోహననాయుడు కార్యాలయాన్ని సందర్శించారు.మంత్రితో పలు అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో మరో 7 విమానాశ్రయాల ఏర్పాటుపై సమీక్షించారు.పుట్టపర్తిలో ప్రైవేటు సంస్థ నిర్వహణలో ఉన్న విమానాశ్రయాన్ని ప్రభుత్వ పరంగా తీసుకునే విషయంపైన చర్చల్లో ప్రస్తావనకు వచ్చింది.సాయంత్రం సీఎం చంద్రబాబు ప్రధాని నరేంద్రమోడీని కలుసుకున్నారు.కేంద్రం ప్రభుత్వానికి అందించిన రుణాల రీషెడ్యూలింగ్, పోలవరం,అమరావతి అంశాలపై ఆయనతో సీఎం చంద్రబాబు చర్చించారు.రాష్ట్రానికి బడ్జెట్‌లో రూ.15వేల కోట్లు కేటాయించడంపై ధన్యవాదాలు తెలిపారు.వీటి విడుదలను వెంటనే చేపట్టాలని కోరారు. రాష్ట్రంలో వెనుకబడిన 8 జిల్లాలకు నిధులు కేటాయించాలని .సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేసారు..రాష్ట్ర పునర్ నిర్మాణానికి అవసరమైన సహకారం అందించాలని ప్రధానితో బేటీలోచంద్రబాబు >>2

# కోల్‌కతా హత్యాచారంపై 'సుప్రీం' విచారణ

కేసును సుమోటోగా స్వీకరించిన సర్వోన్నత న్యాయస్థానం

సిజెఐ చంద్రచూడ్ ఆధ్వర్యంలో ధర్మాసనం రేపు విచారణ

కాలేజి మాజీ ప్రిన్సిపల్‌ను ప్రశ్నిస్తున్న సిబిఐ



**న్యూఢిల్లీ, ఆగస్టు 18:** కోల్‌కతా ఆర్జీకార్ ఆసుపత్రిలోని ట్రైనీ మెడికల్ డాక్టర్‌పై జరిగిన హత్యాచారం కేసును సుప్రీం కోర్టు విచారణకు స్వీకరించింది. చీఫ్ జస్టిస్ డా.డివై చంద్రచూడ్ ఆధ్వర్యంలోని బెంచ్ సుమోటోగా ఈకేసును విచారణచేస్తుంది. పిటిషన్ మంగళవారం బెంచ్‌పైకి వస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.మరోవైపు వైద్యులు తమ నిరసనలను కొనసాగిస్తూనే ఉన్నారు. భారతీయ వైద్యుల సంఘం (ఐఎంఎ) ఇచ్చిన పిలుపుమేరకు దేశవ్యాప్తంగా 24 గంటల సమ్మెనిర్వహించిన వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది,నర్సులు కొన్ని చోట్ల విధుల్లోకి చేరినట్లు వార్తలు వస్తున్నా మరికొన్ని చోట్ల ఇప్పటికీ సమ్మెలోనే ఉన్నట్లు తేలింది. ఇదిలా ఉంటే కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐ తన దర్యాప్తును వేగం చేసింది. ప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్ మానసిక స్థితిపై పరీక్షలునిర్వహించింది. కేంద్ర ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీస్‌కుచెందిన ఐదుగురు నిపుణులబృందం సిబిఐ పర్యవేక్షణలో నిందితుడు సంజయ్ రాయ్‌కు మానసిక పరీక్షలు నిర్వహించనున్నారు. నగరానికి చేరిన ఈబృందం ముందుగా >>2

## ప్రతిరెండుగంటలకు నివేదికలివ్వండి

### రాష్ట్రాల పోలీస్ బాస్‌లకు కేంద్ర హోంశాఖ ఆదేశాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 18:** కోల్‌కత్తాలోని ఆర్జీకార్ మెడికల్‌కళాశాలలోట్రైనీ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశవ్యాప్త ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈఘటనకు నిరసనగా అన్ని రాష్ట్రాల్లో వైద్యులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రాల్లో శాంతిభద్రతల పరిస్థితులపై ప్రతి రెండు గంటలకు ఒకసారి నివేదిక సమర్పించాలని ఆయా ప్రభుత్వాలకు కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీచేసింది. దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని పోలీసు ఉన్నతాధికారులు ప్రతి రెండు గంటలకు మెయిల్ ఫాక్స్, వాట్సాప్ ద్వారా కేంద్రానికి నివేదికలు పంపాలని హోంశాఖ ఆదేశించింది. వాటి ఆధారంగా పరిస్థితులను అంచనావేసి తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. హత్యాచారం జరిగిన ఆసుపత్రిలో >>2

# కుదిరిన 'పంపకాలు'!

## సిఎం చంద్రబాబు తుది పరిశీలనలో నామినేటెడ్ పదవుల జాబితా

**విజయవాడ.ఆగస్టు 18,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నామిటేడ్ పదవుల భర్తీపై కూటమి నేతలు ఒక ఒప్పందానికి వచ్చారు. టిడిపి, జనసేన,బిజెపిలకు స్థానిక సంస్థల పదవుల్లో ప్రాధాన్యతను ఇవ్వాలనే నిర్ణయానికి వచ్చారు. సిఎం చంద్రబాబుకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన నేత తమ తరపున కొన్ని సంస్థల నామినేడ్ పోస్టులు సూచించారు.అదే విధంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి,మంత్రి సత్యకుమార్ యాదవ్‌లు వారి పార్టీ తరపున కొన్ని ప్రతిపాదనలు చేసారు.మొత్తం మీద మూడు పార్టీలనేతలు నామినేటెడ్ పదవులపై ఒక అవగాహనకు వచ్చారు. రాష్ట్రంలో తొలి దశ నామినేట్ పదవులను ప్రకటించేందుకు కూటమినేతలు కసరత్తును పూర్తి చేసారు.నామినేట్ పదవులకు ఎంపిక చేసిన వారి తొలిదశ జాబితా ఖరారు చేసేదిశలో సిఎం చంద్రబాబు నాయుడు పరిశీలనలో ఉన్నాయంటున్నారు.

అందిన సమాచారం నామినేటెడ్ పదవుల్లో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, చలనచిత్ర నటుడు నాగబాబు కొణిదేల కీలక నామినేటెడ్ పదవి,గత ఎన్నికలల్లో పార్టీ ఆదేశాలను గౌరవించి ఎన్నికలకు దూరంగా ఉన్న టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుకు ఆర్టీసీ చైర్మన్ పదవి, టిడిపి అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభికి పౌరసరఫరాల సంస్థ చైర్మన్ పదవి. టిటిడి చైర్మన్ పదవికి ఒక మీడియా అధిపతికి,అంగీకరిస్తే సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణను నియమించాలని నిర్ణయించినట్లు చెబుతున్నారు.క్రిస్టియన్ మైనార్టీ కార్పోరేషన్‌కు ఆ పార్టీ సీనియర్‌నేత గురివిందపల్లి వరప్రసాదరావు(జీడీఎంఎంప్రసాద్)కు ఇచ్చే అంశంపైన చర్చించారంటున్నారు.గత ఎన్నికల పార్టీ ఆదేశాలను పాటించి ఎంఎల్ఏలుగా పోటీకి సిద్ధపడి వెనక్కు తగ్గిన వారికి నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఉంటుందన్నారు.పలు కార్పోరేషన్లు మహిళా నేతలను ఎంపిచేసారంటున్నారు. తొలి దశలో నామిటేడ్ పదవుల జాబితా ఆదివారం రాత్రి సమయంలోగాని, సోమ, మంగళ వారాల్లో వెలువడే అవకాశం ఉంటుందన్నారు. నామినేటెడ్ పదవుల ప్రకటన కోసం కూటమి పక్షాల ఆశావహులంతా ఎదురు చేస్తున్నారు.

# 8 మంది ఐఎఎస్ అధికారులు బదలీ

**విజయవాడ,ఆగస్టు 18,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో 8మంది ఐఎఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది.ఆ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేసారు. పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్‌ను ఎటపాక సబ్ కలెక్టరుగా బదిలీ చేసారు. చింతూరు ఐటిడిఎ పీవోగాను అపూర్వకు అదనపు బాధ్యతలు ఇచ్చారు.మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనాను కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టరుగా నియమించారు.పిడి మెప్మాగా ఎన్.భరత్‌తేజను నియమించారు పాడేరు పిడి ఐటిడిఎను చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గాను, తెనాలి సబ్ >>2

# ఫైళ్ల దగ్ధంపై కఠిన చర్యలు

## పోలవరం భూసేకరణ కార్యాలయాన్ని సందర్శించిన మంత్రి దుర్గేష్

## జాయింట్ కలెక్టర్‌తో విచారణ



ఆదివారం పోలవరం ఎడమ కాలువ భూసేకరణ ప్రాజెక్ట్ కార్యాలయాన్ని సందర్శించిన మంత్రి దుర్గేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 18, ప్రభాతవార్త:** గత ప్రభుత్వంపై పోలవరం ప్రాజెక్టు అవినీతి ఆరోపణలు, పోలవరం ఎడమ కాలువ ప్రాజెక్ట్ కార్యాలయంలో ఫైల్స్ తగలబెట్టి న ఘటనను తీవ్రంగా పరిగణించడం జరుగుతుందని ఇందులో బాధ్యులైన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంపై తగిన విచారణ చేపట్టవల్సిందిగా జాయింట్ కలెక్టర్‌కు సూచించడం జరిగిందని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం పోలవరం ఎడమ కాలువ భూసేకరణ ప్రాజెక్ట్ కార్యాలయాన్ని సందర్శించి, ఘటన వివరాలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా, జవాబుదారీతనం ఉండేలా ప్రజలకు పరిపాలన అందించాలనే సంకల్పంతో ఉందన్నారు.

గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిని కప్పిపుచ్చే రీతిలో కొందరు అధికారులు ఉద్యోగులు ప్రవర్తించడం, సంఘటనలు జరగడం వంటి వాటి విషయాల్లో ఉపేక్షించే ప్రశక్తే లేదని మంత్రి స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో గత ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు నేపథ్యంలో ఆఫీసు రికార్డు రికార్డులకు సంబంధించిన పేపర్లను తగులు పెట్టిన విషయాన్ని తీవ్రంగా పరిగణించడం జరుగుతుందన్నారు. ఇందులో వాస్తవాలను తెలసుకునేందుకు జాయింట్ కలెక్టర్ విచారణ చేపట్టాలని మంత్రి కోరడం జరిగింది. ఇందులో దోషులను గుర్తించాలని ఆశక్తి వద్దని ఈ ఘటనలో ప్రత్యక్షంగా పరోక్షంగా భాగస్వామ్యమైన వారిని ప్రతీ ఒక్కరిని గుర్తించి కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో బాధ్యులైన ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ కార్యాలయంకు సంబంధించిన ఫైల్స్ పాతవి భద్రపరిచే ఉంచాలని, ఏమైనా ఫైల్స్ డిస్పోజ్ (పారవేయడం- కాల్చడం ) చేస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు రావడం జరగాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అవినీతిని కప్పిపుచ్చే విధంగా సంఘటనలు జరగడంపై ప్రజల్లో చర్చ జరుగుతోందన్నారు.

ఫైల్స్ డిస్పోజ్‌చేసే క్రమంలో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించడంతో పాటు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకోవాల్సిన వాటి విషయంలో సంబంధిత సిబ్బంది అలసత్వాన్ని ఉపేక్షించబడదని >>2

నలుగురు ఉద్యోగుల సస్పెన్షన్, ఇద్దరు డిప్యూటీ తహసీల్దార్లకు షోకాజ్ 2లో

# పూర్తి బడ్జెట్‌కు ప్రభుత్వం కసరత్తు

## వచ్చేనెల అసెంబ్లీ సమావేశాలు!

**విజయవాడ ఆగస్టు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టే విషయమై ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ఎపిలో నూతనంగా కొలువైన ప్రభుత్వం ఓటాన్ బడ్జెట్‌ను గత నెల్లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టింది, ఆమోదింపబడి అమలులో ఉన్న ఈ బడ్జెట్ కాలపరిమితి అక్టోబరు నెలతో ముగుస్తుంది. ఈ క్రమంలో అంతకన్నా ముందుగానే పూర్తిస్థాయి ఆర్థిక ప్రణాళికను రూపొందించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.ఈ క్రమంలో సెప్టెంబర్ నెలలో పూర్తి స్థాయి బడ్జెట్ >>2

# అమరావతికి భారీగా ప్రపంచ బ్యాంక్ నిధులు!

## వచ్చేవారం రానున్న బ్యాంక్ ప్రతినిధి బృందం

**విజయవాడ ఆగస్టు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిలో కీలక అడుగు పడింది. రాజధాని నిర్మాణం కోసం కేంద్రం రూ 15 వేల కోట్లు రుణం ఇప్పించేందుకు ముందుకు వచ్చింది.అమరావతికి రుణం ఇచ్చే అంశంలో ప్రపంచ బ్యాంకు సుముఖంగా ఉంది.ఆ దిశలో బ్యాంకు నుంచి కీలక సమాచారం. అమరావతికి వచ్చేవారం అత్యున్నత స్థాయి ప్రపంచ బ్యాంకు బృందం రానుంది. 14 మంది సభ్యులతో కూడిన బృందం రానున్నట్లు సీఆర్‌డీఏకు సమాచారం ఇచ్చారు. అమరావతి రాజధానికి ప్రాజెక్టుల వారీగా ఎంత మేర రుణం ఇవ్వగలుగుతామన్నది ఈ బృందం నిర్ణయిస్తుంది. అమరావతి రాజధానిలో కీలక ప్రాజెక్టులకు లోన్ కాంపోనెంట్ ఎంతెంత ఇవ్వాలన్నది 14 మంది సభ్యులతో కూడిన అత్యున్నత కమిటీ నిర్ణయిస్తుంది. ప్రధానితో సిఎం చంద్రబాబు సమావేశం సమయంలోనూ ఈ అంశం చర్చకు వచ్చింది. రాజదానిలో న్యాయ పరంగా ఉన్న ఇబ్బందులను అధిగమించి ముందుకు వెళ్లేందుకు ప్రయత్నాలుజరుగుతున్నాయి.దీంతోఈ బృందా >>2





19-8pg2exHMNWJQE.qxdo/p:19-8pg2exHMNWJQE.qxd 1/1/02 8:20 AM Page 1



# నేడు రాఖీ పౌర్ణమి.. నేడే సూపర్ బ్లూమూన్

## భూమికి చేరువలో చంద్రుడు...వరుసగా రెండవ యేడాది శ్రావణ మాసంలో ఆవిష్కృతం



**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** సోమవారం నాడు ఆకాశంలో మరో అద్భుతం ఆవిష్కృతం కానుంది. శ్రావణమాస పౌర్ణమి సందర్భంగా ఆకాశంలో సోమవారం రాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము వరకు చంద్రుడు సాధారణ సమయాలలో కంటే మరింత ప్రకాశవంతంగా కనిపించనున్నాడు. ఈ ఏడాది ఇదే మొదటి సూపర్ బ్లూ మూన్ కావడం గమనార్హం. గత ఏడాది అధిక శ్రావణ మాసంలో ఇదే ఆగస్టు నెలలో పౌర్ణమి రోజున సూపర్ బ్లూ మూన్ సంభవించగా ఏడాది తరువాత తిరిగి ఆగస్టు నెలలో శ్రావణ మాసంలో మరోదఫా ఇది పునరావృత్తమవుతోంది. భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో ఈ అరుదైన దృశ్యం కనువిందు చేయనుంది. సాయంత్రం ఆరు గంటల సమయంలోనే పౌర్ణమి చంద్రుడు ఆకాశంలో దేదీప్యమానంగా ప్రకాశించనున్నా రాత్రి ఎనిమిది గంటల తరువాత సూపర్ బ్లూ మూన్ తేజోమయంగా కనిపించనుంది. మంగళవారం తెల్లవారుజామున 5.32 గంటల వరకు ఇది కనిపిస్తుంది. అయితే పౌర్ణమి తరువాత వరుసగా మూడు రోజుల పాటు సూపర్ బ్లూ మూన్ ప్రభావం వల్ల చంద్రుడు సాధారణంకన్నా ఎక్కువ వెలుగులు చిమ్మనున్నాడు. ఇంతకు బ్లూ మూన్, సూపర్ మూన్ అంటే ఏమిటో ఒకసారి పరిశీలిస్తే...సూపర్ మూన్ అంటే చంద్రుడు భూమికి దగ్గరగా వచ్చినపుడు సంభవిస్తుంది. ఆ సమయంలో చంద్రుడు కాస్త నీలం రంగులో సాధారణం కంటే 14 శాతం పెద్దదిగా 40 శాతం ప్రకాశవంతంగా కనువిందు చేస్తాడు. సాధారణంగా బ్లూ మూన్ వ్యవధి ఐదారు గంటలు మాత్రమే వుండగా సోమవారం నాటి సూపర్ బ్లూ మూన్ దీనికి భిన్నంగా తొమ్మిదిన్నర గంటలకు పైగా కనువిందు చేయనుంది. ఇంత ఎక్కువ కాలంపాటు చంద్రుడు ప్రకాశించడాన్ని శాస్త్రవేత్తలు సూపర్ మూన్‌గా స్టర్జన్ మూన్ అని కూడా పిలుస్తుంటారు. నిండు పున్నమి రోజున 25 శాతం బ్లూ మూన్‌లు సంభవిస్తుంటాయి. కానీ ఇందులో మూడు శాతం నిండు పున్నమిలే సూపర్ బ్లూ మూన్స్‌గా వుంటాయి. సోమవారం నాటి సూపర్ బ్లూ మూన్ ఇలాంటిదేనని శాస్త్రవేత్తలు అంటున్నారు. సోమవారం నాడు ఆవిష్కృతం కానున్న సూపర్ బ్లూ మూన్ ఇదే ఏడాదిలో సెప్టెంబర్ 18, అక్టోబర్ 17, నవంబర్ 15 తేదీల్లోనూ కనువిందు చేయనున్నాయి.

కాగా సూపర్ బ్లూ మూన్ రోజున చంద్రుడు ఎక్కువ ప్రకాశ వంతంగా కనిపించినా కొంతమేర నీలం రంగు మినహా మిగతా విషయంలో పెద్దగా తేడా వుండదని శాస్త్రవేత్తలు అంటున్నారు. సగటున రెండు నుంచి రెండున్నర సంవత్సరాలకు ఒకసారి ఆకాశంలో బ్లూ మూన్ ఏర్పడుతుందని అయితే చాలా కాలం తరువాత వరుసగా రెండవ ఏడాది కూడా ఇది ఏర్పడిందని శాస్త్రవేత్తలు చెబుతు న్నారు. ఇదంతా ఖగోళంలో ఏర్పడే మామూలు పరిణామాలేనని వారంటున్నారు. చంద్రుడు భూమికి కొంత దగ్గరగా వచ్చే క్రమంలో ఇటువంటివి సంభవిస్తుంటాయని వారంటున్నారు.




బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై హింసాకాండకు వ్యతిరేకంగా ఆదివారం న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ప్రదర్శన జరిపిన హిందూ సంఘాలు

# 'సుప్రీం' విచారణ

>> సిద్ధంచేసిన జాబితానుంచి ప్రశ్నలు అడుగుతారు. ఈపరీక్షల అనంతరం కోర్టు అనుమతితో బ్రెయిన్ మ్యాపింగ్, లైడిటెక్టర్, నార్కో అనాలిసిస్ వంటిపరీక్షలు నిర్వహించినున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా కోల్‌కత్తా ఆర్జీకార్ ఆసుపత్రి వైద్యకళాశాల మాజీ ప్రిన్సిపాల్‌ను మూడోరోజు కూడా ప్రశ్నించింది. అంతేకాకుండా ప్రిన్సిపాల్ కాల్ వివరాలను సేకరించింది. ఇదిలా ఉంటే తృణమూల్ ఎంపి సుఖేందుర్ శేఖర్‌రాయ్‌ను కోల్‌కతా పోలీసులు విచారణకు పిలిచారు. వైద్యవిద్యార్థిని రేప్‌హత్యకు సంబంధించి అవాస్త వాలనుప్రచారంచేయడంపై పోలీసులు ఆయనకు సమన్లు జారీచేసారు. ఈనెల 9వ తేదీ మృతురాలి దేహాన్ని గుర్తించిన తర్వాత మూడురోజులకు నేరం జరిగిన ప్రాంతానికి పోలీస్ జాగిలాలను పంపించారని సుఖేందు వ్యాఖ్యలుచేసారు. ఇందుకు సంబంధించి రాయ్‌కు నోటీసులు జారీచేసినట్లు కోల్‌కత్తా పోలీసులు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్, కోల్‌కత్తా పోలీస్ కమిషనర్లను కస్టోడియల్ విచారణచేస్తే తప్ప విచారణ సవ్యంగా సాగదని సిబిఐ నిష్పాక్షికంగా వ్యవహరించాలంటూ వ్యాఖ్యలుచేసారు. సెమినార్ హాలు గోడను ఎందుకు కూల్చివేసారని, సంజయ్‌రాయ్‌ను ఎవరు తీసుకున్నారు. ఎందుకలా హీరోలా మారాడు. ఎవరి పరపతి పనిచేసింది. మూడురోజుల తర్వాత జాగిలాలు వచ్చి ఏంచేసాయన్నది సుఖేందు శేఖర్‌రాయ్ ప్రశ్నలు గుప్పించారు. అయితే పార్టీలో సిటీ కమిషనర్ గోయల్ ఇంటరాగేషన్‌ను అన్నివర్గాలు అంగీకరించలేదు. కునాల్‌ఘోష్ అయితే తీవ్రంగా వ్యతిరేకించారు. కమిషనర్ తన శాయశక్తులా కృషిచేస్తున్నారని, ఆయన స్వయంగా పర్యవేక్షిస్తున్నారని, తన పార్టీ సీనియర్ నాయకుడినుంచి ఇలాంటి వ్యాఖ్యలు రావడం బాధాకరమని, వీటిని తీవ్రంగా వ్యతిరేకి స్తున్నట్లు కునాల్‌ఘోష్ చెప్పారు. కోల్‌కతా పోలీసులు సుఖేందుతోపాటు బిజెపి నాయకురాలు లాకెట్ ఛటర్జీ, మరో ఇద్దరు ప్రముఖ వైద్యులకు కూడా నోటీసులు జారీచేసారు.

# ప్రతిరెండుగంటలకు నివేదికలివ్వండి

>> అధికారులనుంచి సరైన సమాచారం, మద్దతు లేకపోవడం, పోలీసులు నిందితుడికి సహకరిస్తు న్నారన్న ఆరోపణల నేపథ్యంలో ఈకేసును కోర్టు సిబిఐకి అప్పగించిందని వెల్లడించింది. ఈ సంఘటనలతో దేశంలోని అన్ని వైద్యకళాశాలలకు నేషనల్ మెడికల్ కమిషన్ మార్గదర్శకాలు విడుదలచేసింది.
జాతీయ స్థాయిలో డాక్టర్లు, వైద్య విద్యార్థులు, కళాశాల ఆసుపత్రి పరిసరాల్లోభద్రతకు తగిన విధానాన్ని రూపొందించాలనిసూచించింది. ఈ చర్యలు ఒపిడి, వార్డులు, క్యాజువాలిటీ, హాస్టల్స్ ఇతర నివాస ప్రాంతాలుసహా అన్ని బహిరంగ ప్రదేశాల్లోను ఉండేలా చూడాలని తెలిపింది. వైద్యులు సిబ్బంది కారిడార్లలో తిరిగే సమయంలోను భద్రత ఉండేలా తగినంత రక్షణ సిబ్బందిని ఏర్పాటుచేయాలని పేర్కొంది. ఇదిలా ఉంటే సిబిఐ తన విచారణలో మొత్తం 40 మందిపేర్లతో జాబితా రూపొందించుకుంది. వారిలో మాజీ ప్రిన్సిపాల్‌ను కూడా సుదీర్ఘంగా విచారిస్తోంది.

# రాష్ట్రం బలోపేతం

>> ఒక రకమైన ఉన్మాదంతో రాష్ట్రాన్ని నష్టాలు పాలు చేసిందన్నారు. ఆ విధ్వంసంతో రాష్ట్రం పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయంపై ప్రధాన మంత్రికి చంద్రబాబు నాయుడు సమగ్ర సమాచార నివేదికను అందించారు. ఇక్కట్లను ఎదుర్కొంటున్న తమ రాష్ట్రానికి కేంద్రమే అండగా ఉండాలన్నారు. అమరావతి నిర్మాణం, పోలవరం పూర్తి చేయడానికి తోడ్పాటు అందించాలని కోరారు. ప్రాజెక్టుకు సంబంధించి విదేశీ నిపుణులు అందించిన నివేదికను అనుసరించి నూతన డయాఫ్రమ్ నిర్మాణానికి నిధులు ఇవ్వాలని కోరారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి కేంద్రం, రాష్ట్రం ఉమ్మడి నిర్ణయాలను అమలు చేయాలన్నారు. అనంత పురం- అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంతో పాటు, కీలక రహదారుల మరమ్మత్తులు, పట్టణ, గ్రామీణ పేదల ఇళ్ళు, జల్ జీవన్ మిషన్ కింద ఇంటింటికి మంచినీటి సరఫరా వంటి ముఖ్యమైన అంశాలపై విజ్ఞప్తులు చేసారు.
రాష్ట్రంలో పోర్టుల నిర్మాణం, విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు, బోగాపురం ఎయిర్‌పోర్టు ఇతరంశాలపైన ప్రధానితో చంద్ర బాబు చర్చించారు. కేంద్ర సహకారం ఉంటే ఒక నిర్దిష్ట కాలవ్యవధిలోనే రాష్ట్రానికి తిరిగి అభివృద్ధి పథంలోకి ముందుకు తీసుకుని వెళ్తామని తెలిపారు.
రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఒక ఆదర్శమైన, మాదిరికరమైన దిశలో అడుగులు వేయాలను కుంటుందని ఇందుకు అన్ని అంశాల్లోను కేంద్ర ప్రభుత్వం అండగా ఉండాలని ఆయన ప్రధాని నరేంద్రమోడీని కోరారు. సీఎం చంద్రబాబు విజ్ఞప్తులకు అనుగుణంగా కేంద్రం నుంచి సహ కారం లభిస్తోందని ప్రధాని నరేంద్రమోడీ వాగ్దానం చేసినట్లు సమాచారం.
అనంతరం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, హోంమంత్రి అమిత్‌షా, కేంద్రమంత్రులు కుమార్ స్వామి, జెపినడ్డాలతో భేటీ అయ్యారు. సీఎం చంద్రబాబు తమతో భేటీ అయిన విషయాన్ని అమిత్‌షా తన ఎక్స్ ఖాతాలో తెలిపారు. ఇరువురి మధ్య రాష్ట్ర సమస్యల పరిష్కారం, దేశ సమగ్రత, జాతీయంశాలపై కీలకంగా చర్చ జరిగినట్లు అమిత్‌షా వివరించారు. ఈ క్రమంలో సిఎం చంద్రబాబు ఈ రోజు మధ్యాహ్నం విజయవాడ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ నుంచి తన నివాసగృహమున్న ఉండవల్లికి రోడ్డు మార్గంలో చేరుకున్నారు.

# అధికారులు బదలీ

>> కలెక్టర్ ప్రకార్‌జైన్‌ను పాడేరు సబ్ కలెక్టర్‌గాను. ఐటిడిఎ పీవోగా అదనపు బాధ్యతలను ఇస్తూ బదిలీ చేసారు. ఆదోని సబ్ కలెక్టర్ శివనారాయణ్ శర్మను అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టరుగాను, కందుకూరు సబ్‌కలెక్టర్ విద్యాదరిని కర్నూల్ నగరపాలక సంస్థ కమీషనర్‌గా నియమించారు. కొవ్వూరు సబ్ కలెక్టరు అశుతోష్ శ్రీవాత్సవను పార్వతీపురం సబ్ కలెక్టర్‌గాను, ఐటిడిఎ పీవోగా పూర్తి బాధ్యతలపై నియమించారు.

# అమెరికాలో మృతి చెందిన తెలుగు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి



బుచ్చిబాబు(ఫైల్)

**ఒంగోలు, ప్రభాత వార్త:** ముండ్ల మూరు గ్రామానికి చెందిన దొద్దాల కోటేశ్వర రావు కుమారుడు బుచ్చి బాబు (బుచ్చ య్య) అమెరికాలోని కాలి ఫోర్నియాలో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తూ వీకెండ్ కావడంతో ఫ్యామి లీతో సరదాగా బీచ్‌కు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందిన ఘటన శనివారం సాయంత్రం జరిగింది. తల్లిదండ్రులకు కొడుకు చనిపోయిన విషయం తెలియడంతో శోకసంద్రంలో మునిగి పోయారు. తమకుమారుడి మృతదేహాన్ని త్వరగా సొంతగ్రామానికి తీసుకొని వచ్చేం దుకు ప్రభుత్వం చొరవ చూపాలని కోరుతున్నారు.

**సాఫ్ట్‌వేర్ మృతిపట్ల సంతాపం తెలిపిన గొట్టిపాటి లక్ష్మీ:** ముండ్లమూరు గ్రామానికి చెందిన దొద్దాల కోటేశ్వరరావు కుమారుడు బుచ్చిబాబు కాలిఫోర్నియా రాష్ట్రంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ శనివారం సరదాగా బీచ్‌కి వెళ్లి ప్రమాదవశాత్తు చనిపోవడం జరిగింది. ఆయన మృతి పట్ల దర్శి టిడిపి ఇన్‌ఛార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌లు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌న మరియు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ల సాయంతో మృతదేహాన్ని అమెరికా నుండి ముండ్లమూరుకు తెచ్చేందుకు చర్యలను చేపట్టారని వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఆమె సానుభూతి తెలిపారు.

# ప్రపంచ బ్యాంక్ నిధులు!

>> నికి సవివర నివేదికలను అందించేందుకు వీలుగా సీఆర్‌డీఏ కమిషనర్ భాస్కర్ కొద్ది రోజులుగా వివిధ శాఖల అధికారులతో కీలక సమా వేశాలు నిర్వహిస్తున్నారు. సిఆర్‌డిఎ విభాగాలను సమీక్షిస్తున్నారు. ఈ సమీక్షల్లో అమరావతిలో శాశ్వత ప్రభుత్వ కాంప్లెక్స్‌లో భాగంగా నిర్మించే సచివాలయ టవర్లు, హైకోర్టు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఐఏఎస్, ఎన్‌జీఓ , సెక్రటరీలు, జడ్జీల భవనాలు, ప్రభుత్వ టైప్-1, టైప్-2 భవనాలు, ఎల్‌పీఎస్ ఇన్ఫ్రా, ట్రంక్ ఇన్ఫ్రా, రాజధాని సంబంధిత ప్రాజెక్టులు, ప్రతిపాదిత ప్రాజెక్టులన్నింటిపైనా సమగ్ర సమాచారాన్ని ఆయా విభాగాలు సిద్ధం చేసేలా నిర్దేశించారు. అమరావతి రాజధాని ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిగతులను ఇంతకు ముందు వచ్చిన ప్రపంచ బ్యాంకు ఫోర్‌మెన్ బృందం రెండు రోజుల పాటు అమరావతిలో పర్యటించి ప్రాథమిక పరిశీలన జరిపింది. అమరావతి ప్రణాళికల గురించి బృంద సభ్యులకు చంద్రబాబు వివరించారు. ఈ బృందం వెళ్లిపోయిన వెంటనే రుణాన్ని నిర్ణయించే కీలక బృందం రాకకు సంబందించిన సమాచారం వచ్చింది.

# ఫైళ్ల దగ్ధంపై కఠిన చర్యలు

>>మంత్రి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు పారదర్శకంగా పరిపాలన అందించాలని సంకల్పానికి తూట్లు పొడిచే విధంగా ఇటువంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసి అందించిన సామాజిక భద్రత పెన్షన్లు రైతు బకాయిల చెల్లింపులు సరసమైన ధరలకు నిత్యవసర వస్తువులు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేసు న్నారన్నారు. ఈ సంఘటనపై జాయింట్ కలెక్టర్ ఎస్ చిన రాముడు వివరణ ఇస్తూ, పోలవరం ఎడమ కాలువ ప్రాజెక్టుకు సంబంధించి పూర్తి స్థాయిలో విచారణ చేపట్టడం జరుగుతుందనా న్నరు. భూసేకరణకు సంబంధించి ఫైల్స్ విషయంలో సంబంధిత సిబ్బంది అలసత్వంపై విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు. దోషులని తేలితే శాఖా పరమైన చర్యలతో పాటు, పోలీసు వారి ద్వారా క్రిమినల్ చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పరిపాలనలో భాగంగా ఎలి్డ్స్, డిడిస్, ఆర్డ్డిస్ విధానంలో కాల పరిమితికి లోబడి ఆయా ఫైల్స్‌లను డిసో ్జ్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎటువంటి ఫైల్స్‌ను డిస్పోజ్ చేసే క్రమంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి అనుమతులను అనుసరించి చర్యలు చేపట్టడం జరగాలన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి తదుపరి దోషులని తేలితే సస్పెండ్ చేయడం గాని, క్రిమినల్ కేసులు నమోదు సిఫార్సు చేయనున్నట్లు తెలిపారు. ఎస్‌పిడి నరసింహ కిషోర్ మాట్లాడుతూ పోలవరం ఎడమ కాలువ భూసేకరణ ప్రాజెక్టు కార్యాలయంలో శని వారం మధ్యాహ్నం ఫైల్స్ దగ్ధం చేసిన విషయం తెలిసిందేనని ఆమేరకు డిఎస్పి ఆధ్వర్యంలో ఈ ప్రాంతాన్ని పరిశీలించినట్లు తెలియజేశారు. చెత్త తగులపెట్టే చిన్న ప్రదేశంలో కొన్ని ఆఫీసు కాగి తాలు కాల్చివేశారన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదు చేసినదృష్ట్యా విచారణ చేపట్టడం జరుగు తోందన్నారు. ఫైల్స్ డిస్పోజ్‌చేసే దిశలో మార్గదర్శ కాలు ఖచ్చితంగా పాటించాలన్నారు.

# నలుగురు ఉద్యోగుల సస్పెన్షన్, ఇద్దరు డిప్యూటీ తహసీల్దార్లకు షోకాజ్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 18, ప్రభాతవార్త:** పోలవరం ఎడమ కాలువ భూసేకరణ కార్యాలయంలో ప్రాధాన్యత లేని కాగితాలు ముందస్తు అనుమతి లేకుండా, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి దహనం చేసిన అంశాన్ని విధుల్లో నిర్లక్ష్య వైఖరిగా భావించి నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు, ఇద్దరూ డిప్యూటీ తహసీల్దార్‌లకి షోకాజ్ నోటీసు జారీ చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం స్థానిక ధవళేశ్వరం పోలవరం ఎడమ కాలువ భూసేకరణ కార్యాలయ (ఎల్ఎంసి-ఎల్ఏ) కార్యాలయ ఆఫీసుకు చెందిన కాగితాలు దహనం ఘటనను తీవ్రంగా పరిగణించడం జరుగుతుందని పేర్కొన్నారు. రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజనల్ అధికారి ప్రాథమిక విచారణలో సంబంధిత పత్రాల ప్రాధాన్యత లేనివిగా గుర్తించినప్పటికీ, విధుల విషయంలో నిర్లక్ష్యం వహించిన సంబంధిత అధికారులు సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ అంశంపై పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ళ నిర్వహణ వాటిని భద్రపరిచే అంశాలపై అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం, జాగ్రత్త వహించాల్సి ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా, బాధ్యతా రాహిత్యంతో వ్యవహరించిన సంబంధిత అధికారులు, ఉద్యోగులపై శాఖా పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. ఆ మేరకు పోలవరం ఎడమ కుడికాలువ (ఎల్ఏ) కార్యాలయా నికి చెందిన కొన్ని కాగితాల దహనం చేసిన సీనియర్ అసిస్టెంట్‌లు కె.నూకరాజు, కారం బేబి, స్పెషల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కె.కళాజ్యోతి, ఆఫీసు సబార్డినేటర్ కె.రాజశేఖర్‌లను సస్పెండ్ చెయ్యడం జరిగింది. డిప్యూటీ తహసీల్దార్‌లు ఏ.కుమారి, ఏ.సత్యదేవిలకు షోకాజ్ నోటీసులు జారీ చేశామ న్నారు. ఈ ఘటన నేపథ్యంలో ధవళేశ్వరం పోలీస్ స్టేషన్లో డిప్యూటీ కలెక్టర్ కె.వేదవల్లి ఫిర్యాదు చెయ్యడం జరిగింది. పోలీస్ స్టేషన్లో క్రైం నెంబరు 211/2024 ఎఫ్ఐఆర్‌గా పోలీసులు నమోదు చేశారు. ఈవిష యమై పోలీసులు సమగ్ర విచారణ చేపట్టనున్నట్లు, అదేవిధంగా శాఖా పరంగా కూడా విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు.

# పూర్తి బడ్జెట్‌కు ప్రభుత్వం కసరత్తు

>> ప్రవేశ పెట్టే అవకాశం ఉంది. ఈ నెల 19వ తేదీ నుంచి 22 వ తేదీ వరకు వివిధ శాఖలతో ఆర్థిక శాఖ వరుస సమావేశాలు కానుంది. బడ్జెట్ అంచనాలు పంపాలని కోరుతూ అన్ని శాఖల ఉన్నతాధికారులకు ఆర్థిక శాఖసర్క్యులర్ జారీ చేసింది. కొత్త ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకుని అంచనాలు పంపాల్సిందిగా ఆర్థిక శాఖ సూచనలు చేసింది. ఈ నెల 31 వ తేదీలోగా అన్ని శాఖలు బడ్జెట్ అంచనాలను పంపాలని ఆర్థిక శాఖ కోరింది. ప్రస్తుతఆర్థిక సంవత్సరంలోగత ప్రభుత్వం కుడా ఓటాన్‌అకౌంట్ బడ్జెట్టును అమలు చేసింది. రాష్ట్ర అభివృద్ధి కేంద్రం కేటాయించిన రూ.15వేల కోట్లు నిధులువిడుదలచేస్తే, ఆ దిశలోనే పూర్తిస్థాయి బడ్జెట్‌ను రూపొందించాలని ఆర్థికశాఖ భావిస్తోంది.

## వారం - వర్జ్యం

తేది : 19-08-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం
పౌర్ణమి రా.11.56,
శ్రవణం ఉ.8.10, ధనిష్ఠ తె.5.45,
వర్జ్యం ఉ.11.45-1.12,
దు.ము.12.45-1.36, 2) ము.3.17-4.08
శుభసమయం : ఉ.6.30-7.10,
సా.4.10-5.01
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం:** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది.

**వృషభం :** ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తిచేస్తారు. రుణాలు తీరి ఊరట చెందుతారు.

**మిథునం:** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కర్కాటకం :** వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. బాధ్యతలు నెర వేరుస్తారు.

**సింహం:** నూతన కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. పరపతి పెరుగుతుంది.

**కన్య :** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. వాహనాలు, భూములు కొనుగోలు చేస్తారు.

**తుల :** రాజకీయ, కళారంగాల వారికి విదేశీ పర్యటనలు వుంటాయి. వివాదా లకు దూరంగా వుండండి.

**వృశ్చికం:** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. నూతనోత్సాహంతో ముందుకు సాగుతారు.

**ధనుస్సు:** ఉద్యోగ, వివాహ ప్రయత్నాలు కలిసి వస్తాయి. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**మకరం:** భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. సాంకేతిక విద్యాలపై ఆసక్తి.

**కుంభం:** సొంత ఆలోచనలతో ముందుకు సాగడం మంచిది. ప్రత్యర్థులపై పట్టు సాధిస్తారు.

**మీనం :** ఉద్యోగులకు ఏర్పడిన చికాకులు తొలగుతాయి. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 18/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:7
1st Prize Rs.100000/- 757845
2nd Prize Rs.7000/- 31852
3rd Prize Rs.3500/-
12508 13785 33535 43935 51895
55748 65471 79483 80887 85874
4th Prize Rs.200/-
0121 0260 2545 2857 4442
5731 6502 8233 9293 9365
5th Prize Rs.100/-
0006 0628 2301 2418 4835
5343 5493 5904 7066 8388
6th Prize Rs.50/-
0009 1653 3508 5136 7534 9092
0024 1658 3715 5552 7575 9178
0103 1687 3816 5862 7615 9288
0131 1755 3906 5939 7794 9301
0172 1795 3950 6099 7931 9337
0485 2019 4213 6123 8071 9419
0625 2042 4343 6153 8095 9532
0735 2204 4382 6157 8165 9578
0766 2239 4388 6327 8223 9594
0977 2820 4661 6439 8275 9677
0987 2840 4680 6458 8321 9733
1074 2982 4702 6567 8740 9768
1153 3084 4750 6629 8783 9770
1352 3148 4890 6689 8890 9874
1399 3353 4986 7012 8924 9954
1472 3395 5039 7158 8938
1513 3439 5092 7417 9003

SINGAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 026582
2nd Prize Rs.7000/- 50225
3rd Prize Rs.3500/-
05505 11955 23181 23312 27647
27840 42901 61107 75067 87424
4th Prize Rs.200/-
0209 1354 1619 3338 3831
4524 4583 6601 7675 9111
5th Prize Rs.100/-
0381 0404 3036 3837 3894
3899 4132 4979 5485 5874
6th Prize Rs.50/-
0161 1664 3197 5552 7529 8911
0331 1682 3202 5955 7554 8920
0349 1712 3286 5993 7562 8936
0498 1960 3397 6138 7584 9018
0591 1969 3566 6180 7767 9043
0654 2114 3574 6326 7776 9124
0783 2360 3604 6334 7777 9319
0838 2424 3605 6517 7805 9418
1026 2535 3836 6518 7929 9423
1052 2601 4096 6546 8026 9580
1068 2609 4177 6752 8242 9653
1253 2658 4302 6768 8340 9699
1341 2669 4322 6792 8360 9732
1377 2741 4868 7117 8552 9849
1424 2975 5013 7256 8619 9895
1471 3028 5339 7277 8662
1493 3150 5458 7298 8873

KUIL SERIES Dr No:7
1st Prize Rs.100000/- 792722
2nd Prize Rs.7000/- 30318
3rd Prize Rs.3500/-
05407 06128 06411 15292 19272
23599 45858 46819 56166 70208
4th Prize Rs.200/-
0846 1151 1973 2203 2496
6814 8205 9152 9375 9975
5th Prize Rs.100/-
0395 1057 1739 2431 2434
2981 4172 5345 5980 9162
6th Prize Rs.50/-
0049 1531 3247 4854 6428 8253
0061 1626 3379 4856 6794 8505
0072 1753 3454 4936 6898 8582
0138 1773 3477 5150 7141 8620
0154 1864 3488 5176 7276 8697
0169 1917 3572 5227 7318 8842
0454 1941 3584 5386 7363 8901
0582 2017 3676 5546 7377 9024
0583 2035 3791 5549 7455 9053
0697 2115 3864 5599 7514 9077
0770 2435 3946 5614 7697 9282
0771 2821 4000 5932 7749 9594
0795 2866 4141 5939 7804 9886
1091 2900 4479 5990 8128 9923
1105 2978 4494 6035 8153 9943
1348 3121 4499 6192 8211
1379 3180 4763 6383 8220

ROSA SERIES Dr No:7
1st Prize Rs.100000/- 326235
2nd Prize Rs.7000/- 70490
3rd Prize Rs.3500/-
01954 06302 38384 41921 45094
47905 61963 63307 93098 94255
4th Prize Rs.200/-
0285 2378 3459 4051 4278
4561 4660 5118 6446 8070
5th Prize Rs.100/-
1851 2038 2680 3940 3967
4109 5402 6835 8762 8961
6th Prize Rs.50/-
0042 1248 3233 4505 6152 7801
0146 1250 3320 4553 6153 8060
0157 1572 3321 4610 6255 8262
0211 1690 3559 4637 6404 8330
0213 1820 3576 4667 6485 8377
0315 1836 3657 4775 6526 8524
0458 1928 3737 4965 6555 8796
0524 1932 3807 4978 6597 8846
0570 1957 3929 5029 6601 9025
0665 2001 3937 5033 6847 9055
0733 2230 4166 5039 6849 9088
0762 2253 4193 5058 7101 9402
0837 2292 4194 5069 7218 9503
0897 2362 4355 5501 7243 9625
1023 2577 4404 5555 7382 9939
1125 2875 4413 5647 7421
1174 2901 4491 5959 7776

DEAR SERIES Dr No:7
1st Prize Rs.100000/- 719143
2nd Prize Rs.7000/- 73041
3rd Prize Rs.3500/-
04315 12352 32934 33380 36813
46440 82106 88099 97361 98611
4th Prize Rs.200/-
0138 0447 2522 2886 3335
4798 4821 5495 6068 6553
5th Prize Rs.100/-
0055 0643 2554 4141 4609
4699 5454 5707 8710 9793
6th Prize Rs.50/-
0073 2288 3904 5346 7008 8595
0299 2411 3947 5385 7051 8613
0320 2590 4024 5445 7068 8715
0712 2598 4217 5664 7302 8747
0741 2670 4258 5706 7422 8769
0868 2682 4330 5765 7450 8856
1080 2738 4368 5966 7626 8884
1083 2782 4535 6089 7633 8951
1154 2795 4615 6296 7758 8985
1213 2882 4809 6298 7867 9027
1236 3007 4835 6451 8116 9128
1401 3026 4859 6510 8203 9452
1627 3217 4934 6533 8263 9511
1895 3399 4936 6892 8364 9650
1932 3522 5148 6903 8408 9837
2191 3599 5218 6937 8463
2256 3844 5229 6949 8584

THANGAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 664914
2nd Prize Rs.7000/- 59678
3rd Prize Rs.3500/-
00119 07260 08909 26514 46102
61143 63305 67329 71098 97655
4th Prize Rs.200/-
0083 6168 6692 6808 8583
8695 8726 8783 8933 8970
5th Prize Rs.100/-
0460 0739 1153 1869 2793
6383 6583 8659 8852 9388
6th Prize Rs.50/-
0021 1362 3476 5204 6683 8798
0087 1664 3532 5353 6853 8886
0191 1893 3597 5513 6856 8935
0204 2010 3614 5554 6923 8937
0220 2052 3841 5645 7015 8954
0266 2109 3879 5648 7221 9028
0331 2320 3919 5973 7347 9081
0401 2450 4052 6029 7425 9197
0409 2479 4230 6041 7472 9305
0449 2630 4253 6097 7566 9417
0647 2659 4269 6210 7925 9429
0834 2728 4304 6218 7982 9646
0877 2783 4459 6341 8087 9760
0927 3045 4604 6357 8096 9786
0959 3090 4632 6384 8421 9858
1139 3235 4982 6492 8622
1150 3412 5179 6680 8678

THE GOVERNMENT OF BODOLAND
Results of 18/08/2024
M.R.P. ₹.2/-

NALLANERAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 568269
2nd Prize Rs.7000/- 01114
3rd Prize Rs.3500/-
03458 09570 12392 18699 19480
71705 75759 79339 80319 94006
4th Prize Rs.200/-
1157 1469 3467 3599 5081
7378 7467 8290 9174 9939
5th Prize Rs.100/-
0213 0342 3236 3343 4253
4343 5401 7169 9191 9374
6th Prize Rs.50/-
0111 2261 3986 5199 6570 8270
0203 2399 3990 5211 6663 8466
0235 2419 3998 5279 6698 8476
0470 2445 4079 5305 6742 8541
0506 2596 4204 5319 6807 8677
0644 2641 4346 5365 6999 9029
0917 2654 4357 5369 7249 9205
0921 2687 4370 5466 7260 9302
1214 2766 4377 5570 7323 9338
1404 2877 4412 5704 7451 9554
1678 2973 4539 5801 7561 9686
1683 3210 4579 5907 7608 9707
1885 3295 4585 5934 7614 9720
1896 3329 4652 6143 7635 9800
1962 3377 4672 6195 7656 9833
2117 3390 4802 6201 7708
2213 3394 5143 6255 7749

KUMARAN SERIES Dr No:7
1st Prize Rs.100000/- 442690
2nd Prize Rs.7000/- 69165
3rd Prize Rs.3500/-
19565 32640 33010 35370 35743
37292 55683 74033 74145 88984
4th Prize Rs.200/-
1619 2502 3214 3566 4234
4615 7421 7948 8154 8345
5th Prize Rs.100/-
0164 0303 0711 2606 3071
3299 3539 4789 6193 9885
6th Prize Rs.50/-
0112 1492 2763 4680 6458 8502
0116 1618 2766 4860 6730 8599
0129 1629 2851 4941 6744 8610
0159 1821 2864 5182 6769 8833
0209 1917 3103 5185 6898 8891
0223 1928 3208 5208 6970 8974
0570 1964 3228 5333 7033 9029
0651 2016 3498 5696 7059 9177
0677 2022 3587 6019 7656 9179
0853 2108 3684 6066 7664 9225
1084 2268 3987 6261 7671 9458
1139 2490 4001 6262 7782 9601
1142 2584 4167 6297 7834 9743
1200 2652 4375 6332 7963 9747
1337 2666 4429 6348 7974 9922
1433 2715 4577 6421 8418
1455 2741 4619 6422 8459

VISHNU SERIES Dr No:7
1st Prize Rs.100000/- 138765
2nd Prize Rs.7000/- 37958
3rd Prize Rs.3500/-
09885 11863 13944 25442 38714
45843 45912 68114 89827 97784
4th Prize Rs.200/-
0845 1298 1892 2462 3516
4398 4886 6095 8208 9691
5th Prize Rs.100/-
1876 2587 2901 3353 4328
4501 6578 9007 9637 9760
6th Prize Rs.50/-
0028 2139 3445 5633 7719 8630
0109 2190 3844 5748 7737 8660
0112 2323 3964 5973 7740 8746
1015 2466 3965 6000 7837 8788
1097 2515 4035 6034 7840 8819
1101 2669 4073 6149 8091 8870
1141 2735 4091 6209 8096 8953
1186 2780 4333 6421 8220 9163
1242 2822 4641 6728 8230 9293
1363 2891 4656 6729 8307 9388
1497 2895 4705 6782 8310 9436
1529 2899 4831 7014 8319 9563
1618 3100 4851 7197 8357 9583
1736 3135 5121 7365 8431 9624
1819 3182 5299 7416 8600 9932
1943 3319 5445 7481 8624
2081 3427 5459 7704 8629

SWARNALAXMI SERIES Dr No:7
1st Prize Rs.100000/- 859770
2nd Prize Rs.7000/- 94389
3rd Prize Rs.3500/-
15519 26738 37652 48491 59294
61249 61815 72475 83580 94235
4th Prize Rs.200/-
0388 0959 4374 5244 6128
8032 8106 8694 8992 9359
5th Prize Rs.100/-
0192 1981 2966 3143 3951
4048 5293 5514 5735 6571
6th Prize Rs.50/-
0002 1461 3324 4152 5938 8011
0045 1539 3413 4254 6439 8104
0170 1703 3450 4491 6516 8165
0188 1729 3453 4513 6670 8185
0292 1790 3561 4940 6706 8414
0435 1828 3612 5004 6884 8457
0493 1832 3618 5320 7109 8573
0675 1914 3712 5367 7204 8699
0749 1935 3808 5484 7245 9182
0872 2242 3818 5494 7329 9270
0962 2284 3837 5571 7362 9341
1066 2492 3888 5602 7463 9749
1082 2506 4052 5625 7556 9805
1241 2721 4062 5688 7700 9812
1295 3021 4109 5747 7799 9905
1405 3180 4130 5792 7885
1427 3192 4149 5893 8004


LION SERIES Dr No:7
1st Prize Rs.100000/- 836723
2nd Prize Rs.7000/- 58179
3rd Prize Rs.3500/-
14239 25138 36334 47466 58811
69566 71504 82523 82797 93810
4th Prize Rs.200/-
0008 1259 1973 5483 5775
5801 7857 9150 9613 9877
5th Prize Rs.100/-
0270 3336 3387 5312 5511
7623 8339 8367 8927 9954
6th Prize Rs.50/-
0106 2013 3721 5153 6474 8119
0298 2094 3788 5195 6497 8167
0456 2095 3966 5557 6635 8193
0549 2231 4335 5575 6818 8217
0826 2516 4404 5598 7027 8331
0982 2525 4407 5644 7201 8384
0997 2704 4415 5723 7336 8534
1169 2876 4446 5732 7347 8671
1260 2889 4528 5743 7510 8696
1263 2984 4577 5791 7515 8748
1278 2995 4767 5819 7578 8838
1281 3070 4839 5863 7701 9035
1580 3239 4848 5960 7819 9368
1670 3447 4905 6307 7821 9766
1834 3457 4931 6366 7900 9874
1899 3490 4996 6400 8010
2012 3640 5003 6456 8069

ABBLE SERIES Dr No:7
1st Prize Rs.100000/- 933408
2nd Prize Rs.7000/- 63579
3rd Prize Rs.3500/-
08903 23459 25182 33171 37988
38715 61407 62014 88814 92335
4th Prize Rs.200/-
0592 2600 2814 2844 3352
5606 6181 6793 7511 9143
5th Prize Rs.100/-
1449 1904 4361 5956 6093
8015 8136 8352 8653 9302
6th Prize Rs.50/-
0052 2460 4191 5422 7055 9295
0189 2529 4195 5450 7309 9324
0326 2537 4351 5536 7365 9330
0346 2817 4617 5777 7433 9466
0602 2838 4741 5835 7735 9477
0707 2925 4849 5901 8014 9487
0739 2981 4888 5976 8050 9540
1041 3012 4895 6064 8091 9600
1313 3119 4901 6164 8119 9615
1330 3236 4905 6187 8162 9678
1412 3479 4907 6188 8327 9681
1684 3596 4958 6638 8345 9870
1718 3886 4973 6651 8534 9875
2061 3957 5110 6758 8747 9940
2142 3958 5171 6835 8991 9992
2193 4132 5370 6896 8994
2357 4140 5375 6983 9095

# అగ్నిప్రమాదంపై వీడని అనుమానాలెన్నో!?

## టిటిడి ఇంజినీరింగ్‌లో నిధుల దుర్వినియోగంపై ఆరోపణలు

## ప్రభుత్వ విజిలెన్స్ విచారణ సమయంలో ఫైళ్ల దగ్ధంపై ఉత్కంఠ





**తిరుమల,ఆగస్ట్ 18ప్రభాతవార్తప్రతినిధి:** మినీ సచివాలయంగా పాలనసాగిస్తున్న హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానమ్ ప్రధాన పరిపాలన భవనం(తిరుపతిలో)లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సబ్‌డివిజన్ ఎన్.భాస్కర్ కార్యాలయంలో అగ్నిప్రమాదం సంభవించడంపై పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. శనివారం మధ్యాహ్నం 2.10-2.20 గంటల ప్రాంతంలో కార్యాలయంలోని డిఇఇ ఛాంబర్ 5వ గదిలో శ్రీవేంకటేశ్వరస్వామి ప్రతిమలకు పూజలు నిర్వహించే సమయంలో దీపాలు వెలిగించడం, అదే సమయంలో ప్రమాదవశాత్తు దీపం క్రిందపడటంతో మంటలు చెలరేగి టేబుల్‌పై పలు ఫైళ్ళు, ప్రింట్ తీసిన విలువైన కాగితాలు దగ్ధమైన విషయం సంచలనంగా మారింది. అసలు ఇది వరకు ఎన్నడూలేని రీతిలో పలు రోడ్ల నిర్మాణాలు, ఆలయాల నిర్మాణాలకు,అభివృద్ధిపనులకు సంబంధించిన డిఇఇ సబ్‌డివిజన్ కార్యాలయంలో అగ్నిప్రమాదం జరగడంతో టిటిడి ఉద్యోగులు కలవరపాటుకు గురయ్యారు. టిటిడి ఇంజనీరింగ్ విభాగంలో నిధులు దుర్వినియోగమయ్యాయని, తిరుపతిలో రోడ్ల నిర్మాణానికి సంబంధించి నిధులు పక్కదారిపట్టించారని, అసలు కొన్నిచోట్ల పనులు చేపట్టకనే కమీషన్లు దండుకున్నారనే బలమైన ఆరోపణలు వినిపించాయి. దీనిపై రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపి కూటమి ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వ విజిలెన్స్ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణకు ఆదేశించింది. దాదాపు 20మంది బృందం అధికారులు గతనెలలో మూడువారాలు పాటు తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో ఇంజనీరింగ్ విభాగం కార్యాలయాల నుండి విలువైన రికార్డులు, ఫైళ్ళు, కంప్యూటర్ హార్డ్ డిస్క్‌లు, ఈ ఫైలింగ్ సంబంధించిన వివరాలు స్వాధీనం చేసుకున్నారు. ఇంజనీరింగ్ విభాగంలో కీలకమైన నలుగురు అధికారుల నుండి సమాచారం సేకరించి రికార్డు చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విజిలెన్స్ విచారణ సాగుతున్నపుడు ఒక్కసారిగా డిఇఇ బైపాస్‌రోడ్ సబ్‌డివిజన్స్ విభాగంలో ఫైళ్ళు అగ్నిప్రమాదంలో దగ్ధమవడం సంచలనంగా మారింది. ప్రమాదవశాత్తు జరిగిందా?లేక వైసిపి నేతల ఒత్తిడితో కావాలనే ఇలా చేశారా?!అనే అనుమానాలు టిటిడి వర్గాల్లోనే బలంగా వినిపిస్తున్నాయి. శనివారం మధ్యాహ్నం అగ్నిప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక పరికరాలతో మంటలను అదుపుచేసే ప్రయత్నం విఫలమవ్వడంతో తిరుపతిలోని ప్రభుత్వఅగ్నిమాపకశాఖ వాహానం చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అప్పటికే సగం ఫైళ్ళు కాలిబూడిదయ్యాయి. కొన్నిగంటల్లోనే ఈ ఘటనపై టిటిడి సిఇ నాగేశ్వరరావు, సివిఎస్ఒ శ్రీధర్, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు డిఇఇ ఛాంబర్‌ను తనిఖీ చేశారు. ప్రమాదం ఎలా జరిగిందనే ఘటనపై ఆరా తీశారు. అయితే అగ్నిప్రమాదంపై అన్నికోణాల్లో విచారణ చేస్తున్నామని సమగ్రంగా దర్యాప్తుచేపట్టి కారణాలు వెల్లడిస్తామని సివిఎస్ఒ శ్రీధర్ మీడియాకు తెలిపారు.

**వీడని అనుమానాలెన్నో!?:** ప్రపంచప్రఖ్యాతిగాంచిన ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల శ్రీవారి ఆలయంతోబాటు తిరుపతి పరిసరాల్లోని స్థానిక ఆలయాలు, దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఉన్న శ్రీవారి ఆలయాలు, కల్యాణమండపాలు, విద్యవైద్యం తదితర విభాగాలకు సంబంధించి పరిపాలన పర్యవేక్షణ తిరుపతి కెటిరోడ్డులోని ప్రధాన పరిపాలన భవనం నుండే సాగుతుంది. మినీసచివాలయంగా కూడా విరాజిల్లుతోంది. ఇటీవలే టిటిడి పరిపాలన భవనాన్ని పూర్తిస్థాయిలో ఆధునీకరణ చేశారు. నూతనంగా అన్ని విభాగాల కార్యాలయాలను మార్పుచేసి ,కంప్యూటరీకరణ, ఇ ఫైలింగ్ విధానం అమ లు చేస్తున్నారు. ఈ సమయంలో టిటిడి పరిపాలన భవనంలో అగ్నిప్రమాదం జరగడానికి అవకాశమే లేదు. అయితే డిఇఇ ఛాంబర్ 5వ నంబర్ గదిలో మధ్యాహ్నం వేళ దీపం వెలిగించారని, దీపం ప్రమాదవశాత్తు క్రిందపడి మంటలు వ్యాపించాయని టిటిడి ఇంజనీరింగ్ అధికారుల మాటలు నమ్మశక్యంగా లేదు. పైగా కార్యాలయంలోని సిబ్బంది మంటలను అంత త్వరగా అదుపుచేయలేకపోవడం వెనుక కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు డిఇఇ బైపాస్‌రోడ్ సబ్‌డివిజన్ కార్యాలయంలోనే అగ్నిప్రమాదం జరగడం,అదీ మధ్యాహ్నం వేళ దీపం వెలిగించారని చెబుతుండటం అనుమానాలకు బలాన్ని చేకూరుస్తోంది. తిరుపతితో బాటు పలుచోట్ల అవసరంలేని చోట్ల రోడ్లుని ర్మాణం చేశారని, నిధులు దండుకున్నారనే ఆరోపణలు పలువురు ఇంజనీరింగ్ అధికారులు 53 మంది వరకు నోటీసులు అందుకుని అభియోగాలను ఎదుర్కొంటున్న వేళ ఇలా జరగడం విచారణకు మరింత బలం చేకూర్చేలా మారింది. ఆదివారం కావడంతో ఈ ఘటనపై దర్యాప్తు సాగలేదు.

నేడు సోమవారం మరోసారి సివిఎస్ఒ, తిరుపతి జిల్లా పోలీసులు సమగ్రంగా దర్యాప్తు చేపట్టనున్నారు. కాగా ఉమ్మడి చిత్తూరుజిల్లాలో గతనెలలో మదనపల్లిలోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో విలువైన రికార్డులు దగ్ధంచేసేందుకు అగ్నిప్రమాదం జరిగేలా చూశారనే ఆరోపణలు సంచలనంగా మారాయి. ఆ ఘటన మరచిపోకముందే ప్రభుత్వ విజిలెన్స్ విచారణ సమయంలో టిటిడిలో డిఇఇ ఛాంబర్‌లో అగ్నిప్రమాదం జరగడం, ఫైళ్ళు దగ్ధమవడం వెనుక విచారణలో అసలు నిజాలు వెలుగుచూడాల్సి ఉంది. అయితే టిటిడిలో ఇ ఫైలింగ్ అమలవుతోందని,సాంకేతికతకు ఎలాంటి నష్టంలేదని,సమా చారం భద్రంగా ఉందని అంటున్నారు.

## తిరుమల సమాచారం

# నేడు పౌర్ణమి గరుడసేవ



**తిరుమల,ఆగస్ట్18ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్ప గరుడసేవకు ఎంతో విశిష్టత ఉంది. గరుడసేవలో స్వామివారు లక్ష్మీకాసులహారం, పచ్చలహారం, మరిన్ని అమూల్యమైన ఆభరణాలు ధరించి ఆలయ మాఢవీధుల్లో భక్తులకు కటాక్షిస్తారు. సోమవారం శ్రావణపౌర్ణమి పురస్కరించుకుని నేటి రాత్రి 7గంటలకు మలయప్ప గరుడసేవ జరుగుతుంది. ఇదే నెలలో 9వతేదీ గరుడ పంచమిన గరుడ వాహానసేవ జరిగింది.

## నేడు ఆన్‌లైన్‌లో నవంబర్ నెల ఆర్జితసేవ టిక్కెట్లు



**తిరుమల,ఆగస్ట్ 18ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న నవంబర్‌నెలకు సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, ఆర్జితసేవలకు సంబంధించిన టిక్కెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. ఆర్జిత సేవాటిక్కెట్లు ఎలక్ట్రానిక్ డిప్‌లో 19వతేదీ (నేడు)సోమవారం ఉదయం 10గంటలకు విడుదల చేస్తుండగా 21వ తేదీ వరకు బుక్‌చేసుకునే సదుపాయం ఉంది. ఇక ఆర్జితసేవా కల్యాణం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవల టిక్కెట్లు వర్చువల్ కోటా తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 22వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. ఇక ఆర్జితసేవల టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో, కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. అంగప్రదక్షణ టోకెన్లను 23వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. రోజువారీగా (శుక్రవారం తప్ప)750 టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్న విషయం విదితమే. 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు కోటా 24వతేదీ ఉదయం 10గంటలకు, వసతి కల్పన అదేరోజు విడుదల చేస్తారు. ఇదిలా ఉండగా శ్రీవాణి టిక్కెట్లు ఆన్‌లైన్‌లో 23వతేదీ ఉదయం 11గంటలకు విడుదల చేస్తారు. వృద్ధులు దివ్యాంగులకు సంబంధించిన దర్శనాల కోటాను 23వతేదీ సాయంత్రం 3గంటలకు విడుదల చేస్తోంది. 27న శ్రీవారి సేవ కోటా విడుదలవుతుంది. భక్తులు "టిటిదేవస్థానమ్స్.ఎపి.జివొవి.ఇన్"వెబ్‌సైట్‌ద్వారా బుక్‌చేసుకోవాలి.



## బ్రహ్మోత్సవాలకు ముందు తిరుమలలో పోలీసుల జల్లెడ

### అనధికార, అసాంఘిక శక్తుల కోసం వేట

**తిరుమల,ఆగస్ట్ 18ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రపుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల భద్రత,స్వామివారి ఆలయానికి మరింత రక్షణ కోసం అసాంఘిక ,అనధికార వ్యక్తులు తిష్టవేశారనే అనుమానంతో పోలీసులు, విజిలెన్స్ సెక్యూరిటీ విభాగం జల్లెడపట్టింది. తిరుమలలో స్థానికులు ,వ్యాపారులు నివాసముంటున్న బాలాజీనగర్‌ప్రాంతంతో బాటు హెచ్‌టి కాంప్లెక్స్, బాలాజీనగర్‌వెనుక కార్మికుల గుడారాలపై ఆదివారం ఉదయం నుండి దాదాపు నాలుగుగంటలపైగా వేట ప్రారంభించారు. సహజంగానే ప్రతిరోజూ లక్షమంది వరకు భక్తులు తిరుమలకు వస్తున్నారు. అంతేగాక తిరుమలలో పలు రకాల కాటేజీలు, అతిధిగృహాలు ఆధునీకరణ పనులకు కాంట్రాక్టర్లు బయటి రాష్ట్రాలనుండి కార్మికులను తీసుకువచ్చారు. హోటళ్ళు, చిన్నచిన్న వ్యాపారాల్లో కార్మికులు బయటి రాష్ట్రాలు, జిల్లాలకు చెందిన వారే ఉంటున్నారు. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్స వాలకు ముందు తిరుమలలో ప్రశాంతవాతావరణం నెలకొల్పేందుకు, అసాంఘిక,అనధికార వ్యక్తులు తిష్టవేయకుండా ఉండేందుకు తనిఖీలు చేపట్టారు. తిరుమలలో చాలావరకు భవన నిర్మాణ పనులు కాంట్రాక్టర్లు పూర్తిచేసిని 70కిపైగా షెడ్లలో కార్మికులు ఉన్నట్లు అందిన సమాచారంతో తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఒ ఎస్. శ్రీధర్ ఆదేశాలతో తిరుమల డిఎస్పీ విజయశేఖర్, సిఐలు విజయకుమార్, సత్యనారాయణ, టిటిడి విజిలెన్స్ విఎస్ఒ అల్లంసురేంద్ర, ఏవిఎస్ఒ సాయిగిరధర్, విజిలెన్స్ సిబ్బందితో కార్మికులు ఉంటున్న గుడారాలను నిశితంగా పరిశీలించారు. ఇక్కడ ఉంటున్న వారి ఆధార్‌కార్డులు తనిఖీ చేసి, జాబితాను తయారుచేసి ఇంజనీరింగ్ విభాగంకు పంపారు. అనధికారికంగా తిరుమలలో తిష్టవేసినవారిని బయటకుపంపేందుకు ఇలాంటి దాడులు తరచూ చేపట్టాలని ,సరైన ధృవీకరణ పత్రాలులేని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని టిటిడి విజిలెన్స్ హెచ్చరించింది.

# విజయవాడలో క్రికెట్ అకాడెమీ స్థాపనకు కృషి

## ఎంపీ కేశినేని శివనాథ్



ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ కేశినేని శివనాథ్

**విజయవాడ ఆగస్టు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలో క్రికెట్ అకాడమీ ఏర్పాటుకు, నగర అభివృద్ధికి కృషి చేస్తామని ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) తెలిపారు. విజయవాడలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కలిసి పాల్గొన్నారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వారిద్దరిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మీడియాతో కేశినేని శివనాథ్ మాట్లాడుతూ అమరావతిలో 2027లో నేషనల్ గేమ్స్ నిర్వహించేందుకు కృషి చేస్తామని చెప్పారు. మంగళగిరిలో క్రికెట్ స్టేడియాన్ని ఆరు నెలల్లో ప్రారంభిస్తామన్నారు. మూలపాడులోని జాతీయ స్థాయి స్టేడియం అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

విజయవాడలో క్రికెట్ అకాడమీ స్థాపనపై పలువురు తన వద్దకు తీసు కుని వచ్చారని తెలిపారు. వారి ప్రతిపాదనల అమలుకు చర్యలు తీసుకుంటామన్నారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యుల పలు సమస్యలను ఎంపీ దృష్టికి తీసు కుని వెళ్ళారు. వారి సమస్యలపై ఎంపీ సానుకూలంగా స్పందించారు. ఇటీవల కేశినేని శివనాథ్ ఆంధ్రా క్రికెట్ సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ విజయవాడ నగరం క్రికెట్ అకాడమి ఏర్పాటుతో పాటు అమరావతి ఐపిఎల్ టీమ్ రూపొందించే దిశలో ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు.

## నేటి నుంచి ఇంజినీరింగ్ తుది, మూడో దశ ప్రవేశాల ప్రక్రియ

### నోటిఫికేషన్ విడుదల చేసిన కన్వీనర్ గణేష్ కుమార్

**విజయవాడ ఆగస్టు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం నిర్ధేశించిన ఎపి ఈఎపిసెట్ 2024 తుది, మూడో దశ అడ్మిషన్ల ప్రక్రియ ఆగస్టు 19 న ప్రారంభం అవుతుందని సాంకేతిక విద్యాశాఖ సంచాలకులు, ప్రవేశాల కన్వీనర్ గణేష్ కుమార్ తెలిపారు. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు ప్రక్రియను విద్యార్థులు ఆగస్టు 19 నుండి 21 లోపు పూర్తి చేయవలసి ఉంటుందన్నారు. ఆగస్టు 19 నుండి 22 వరకు సర్టిఫికేట్ల వెరిపికేషన్ ఉంటుందని, ఆగస్టు 20 నుండి 22 వరకు 3 రోజుల పాటు ఆప్షన్ల ఎంపిక పూర్తి చేసుకోవాలని కన్వీనర్ స్పష్టం చేశారు. ఐచ్చికాల మార్పుకు ఆగస్టు 23వ తేదీ నిర్ధేశించామన్నారు. 26వ తేదీన సీట్ల కేటాయింపును పూర్తి చేస్తామని తెలిపారు. సెల్ఫ్ జాయినింగ్, కళాశాలలో రిపోర్టింగ్ కోసం ఆగస్టు 26 నుండి ఆగస్టు 30 వరకు ఐదు రోజుల పాటు అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికే జులై 19వ తేదీ నుండి తరగతులు ప్రారంభం అయ్యాయని కన్వీనర్ వివరించారు. విద్యార్థులు ఐచ్చికాల ఎంపిక సందర్భంలో ఓటీపీలను సాంకేతిక విద్యా శాఖ సంచాలకులు గణేష్ కుమార్ హెచ్చరించారు.

## హంసలదీవి బీచ్‌లో విషాదం

## సముద్రంలో ఇద్దరు పర్యాటకులు గల్లంతు

**విజయవాడ ఆగస్టు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గం హంసల దీవి బీచ్‌లో విషాదం చోటుచేసుకుంది. గుడి వాడకు చెందిన ఐదుగురు సముద్రంలో కొట్టుకుపోతుండగా ముగ్గురిని తోటి పర్యాటకులు, మెరైన్ పోలీసులు కాపాడారు. ఇద్దరు సముద్రంలో గల్లంతు కాగా ఒకరి మృతదేహం ఒడ్డుకు కొట్టుకు వచ్చింది. మరో ముగ్గురు సముద్రం నీరు తాగేయడంతో ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన మహిళను షేక్ ఫజలగా గుర్తించారు.గల్లంతైన వ్యక్తిని ముషారఫ్‌గా గుర్తించారు. ఈరోజు ఉదయం గుడివాడ నుంచి హంసలదీవి బీచ్ వద్దకు వారు విహారయాత్రకు వచ్చినట్టు తెలుస్తోంది. గల్లంతయిన వ్యక్తి కోసం మెరైన్ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. కాపాడిన ముగ్గురు పరిస్థితి విషమంగా ఉండటంతో 108 వాహనంలో అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ప్రొటోకాల్ పాటించలేదని వార్డు సచివాలయాల సిబ్బందిపై చైర్మన్ ఫిర్యాదు

**జగ్గయ్యపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుగుతుండగా ఎంఎల్ఏ విజిట్ ప్రొటోకాల్ పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన సచివాలయాల సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర కమిషనర్ మల్లేశ్వరరావుకు లిఖిత పూరకంగా ఫిర్యాదు చేశారు. 15వ తేదీన 31వ వార్డులోని తిరంగ పార్కు వద్ద 150 అడుగుల ఎత్తున జాతీయ పతాకావిష్కరణ వేడుకలు జరుగుతుండగా,ఇది ప్రభుత్వ కార్యక్రమమని తప్పని సరిగా సిబ్బంది అంతా హాజరుకావాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేసినా కొంతమంది సచివాలయ ఉద్యోగులు నిర్లక్ష్యం చేశారని చైర్మన్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈమేరకు మున్సిపల్ మంత్రినారాయణ, ఎంఎల్ఏ శ్రీరాం తాతయ్య, ప్రాంతీయ డైరెక్టర్ కమ్ అపిలేట్ కమిషనర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రాజమహేంద్రవరం, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్‌లకు కూడా ఫిర్యాదులు పంపినట్లు వివరించారు.

# మోడీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలి

### కామ్రేడ్ ఎం.వి.రమణ పోరాట స్ఫూర్తిని విప్లవ శ్రేణులు అనుసరించాలి


### సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్దయర్శి కె.రామకృష్ణ, సభకు హాజరైన పార్టీ కార్యకర్తలు, అభిమానులు

**అనంతపురం, ఆగస్టు 18 ప్రభాతవార్త బ్యూరో:** నిత్యావసర వస్తువులు విపరీతంగా ఉంచి ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న బిజెపి ప్రభుత్వాన్ని, మోడీని ఇంటికి పంపాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ జాతీయ కార్యదర ఇశ నారాయణ అభిప్రాయపడ్డారు. ఇందులో భాగంగా కమ్యునిస్టు పార్టీలు వివిధ రూపాయల్లో చేసే ఉద్యమాలకు ప్రజలు సహకరించాలని, కామ్రేడ్ ఎంపి విరమణ ఉద్యమ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని ఆయన పార్టీ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానిక లలిత కళపరిషత్‌లో దివంగత సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎంవి.రమణ సంస్మరణ సభకు అనంతపురం సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ అధ్యక్షతన వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ, రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, జాఫర్ సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవరగుడి జగదీష్, జి.ఓబులేసు, జి.ఈశ్వరయ్య, రాజు కార్యవర్గ సభ్యులు కె.రామాం జినేయులు, ఏఐఎస్ఎఫ్‌రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్‌బాబు, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు చంద్రానాయక్ హాజరై దివంగత ఎంవి రమణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ మాట్లాడుతూ ఎంవి రమణ సుమారు 60 సంవత్సరాలపైగా సుదీర్ఘ కాలం విప్లవోద్యమంలో పని చేశారన్నారు. కామ్రేడ్ రమణ మరణం పార్టీకి విప్లవోద్యమానికి కాకుండా పిడిత వర్గాలకు ఎనలేని లోటు అన్నారు. అధిక ధరలతో పేదల నడ్డి విరుస్తున్న కార్పోరేట్ మోదీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాల్సిన చారిత్రక కర్తవ్యం ప్రజలపైన ఉందని అందుకు కమ్యునిస్టు పార్టీలకు ప్రజల సహకరిస్తే అది సాధ్యమన్నారు. రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఉద్యమంలో రమణ పాత్ర చెప్పుకోదన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఉద్య మానికి కామ్రేడ్ రమణ కన్వీనర్‌గా పని చేశారన్నారు.సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాయలసీమ కరువు నివారణ ఉద్యమ సృష్టి కర్తలో రమణ కూడా ఒకరన్నారు. సభలో అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్, ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఈశ్వరయ్య, సిపిఐ సత్యసాయి జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్య యాదవ్, అనంతపురం జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శిలు పి.నారాయణస్వామి, మల్లికార్జున సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్, అనంతపురం అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షులు దాదా గాంధీ, వైసీపీ జిల్లా నాయకులు అనంతపురం మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ కొగటం విజయ భాస్కర్‌రెడ్డి, ఎస్‌యుసిఐ జిల్లా అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు నాగరాజు, మాజీ సిపిఐ నాయకులు శ్రీనివాసుల నాయుడు, ఐదుకల్లు రవీంద్రనాథ్, వి.కె.రంగారెడ్డి, మానవ హక్కుల వేదిక నాయకులు చంద్రశేఖర్, సి.ఎం.బాషా, ఎస్‌కె. యూనివర్సిటీ రిజిస్ట్రార్ రమేష్‌బాబు తదితరులు తమ ప్రసంగాల్లో కామ్రేడ్ రమణ చేసిన పోరాటాలను జిల్లా సమస్యల కోసం చేసిన ఉద్యమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు పెద్దవడుగూరు వై.సూర్యనారాయణరెడ్డి ఉరవకొండ, శివన్న, సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.సంజీవప్ప, జె.రాజారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బి.కేశవరెడ్డి, సి.లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారీ టేకు చేప లభ్యం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగష్టు 18, ప్రభాతవార్త:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంతర్వేది మినీ హార్బర్‌కు భారీ టేకు చేప లభించింది. పశ్చిమగోదావరి జిల్లా వేముల దీవికి చెందిన బలంగం వెం కటేశ్వర్లు చేపల బోటుపై కాకినాడ మత్స్యకారులు అంతర్వేది సముద్ర తీరంలోకి చేపలు వేటకు వెళ్లగా ఈ భారీ టేకు చేప వలకు చిక్కింది. దీనిని అతి కష్టంగా హార్బర్ లోకి తీసుకుని వచ్చారు. సుమారు 30 మంది జాల ర్లు తాళ్లతో లాగినా రాక పోవడంతో జేసిబీని తీసు కువచ్చి లాగారు. ఇక్కడ తక్కువ రేటు వస్తుందని వ్యాన్‌లో కాకినాడ కుంబా భిషేకం రేవుకు తీసు కెళ్తా _మని యజమాని తెలిపారు.

## ఆకట్టుకున్న ఆక్టోపస్ సిబ్బంది విన్యాసాలు

**విజయవాడ,ఆగస్టు 18,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ బస్‌స్టేషన్ ఆవరణలో ప్రయాణికుల భద్రతంశాల పై ఆక్టోపస్ బృందాలు అవగాహన కల్పించాయి. కీలకంగా ఉగ్రవాదశక్తులను ప్రతిఘటించే అంశాలపై విన్యాసాలు చేసి వివరించాయి. ప్రయాణికులకు సరళంగా అవగాహన అయ్యే రీతిలో ఉన్న ఈ విన్యాసాలు వారిని ఆకట్టుకోవడమే కాకుండా,ప్రతికూల సమయంలో ఎలా వ్యవహరించాలో అనేఅంశంపై అవగతం చేసాయి.ఈ మాక్ డ్రిల్‌లో ముగ్గురు సీఐలు, నలుగురు ఎస్ఐలు 35 మంది ఆక్టోపస్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.బెజవాడ ఆర్టీసీ సిబ్బంది, సివిల్ పోలీసులకు వీరు కొన్ని సూచనలు చేసారు.దేశంలో అక్కడక్కడ ఉగ్రచర్యలు జరుగుతున్న దృష్ట్యా ప్రజల రక్షణ కోసం భద్రతాపరంగా నిరంతరం ఎలా అప్రమత్తంగా ఉండాలో తెలిపారు.ఈ విన్యాసాలు,ఇతర రక్షక పద్ధతులను ఆక్టోపస్ సిబ్బంది ఆసక్తికరంగా నిర్వహించారు. ఉగ్రవాదులు, ఇతర అరాచక శక్తులు ఆకస్మికంగా దాడులకు దిగితే ఎలా ప్రతిఘటించే దిశలో ఈ విన్యాసాలు జరిగినట్లు కొందరు ప్రయాణికులు తెలిపారు.ఆక్టోపస్ మంచి అవగాహన కలిగించాయన్నారు.

## రైలు ప్రయాణికుల రక్షణ, భద్రతకై కృషి చేస్తా..

### గుంతకల్లు రైల్వే ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రాహుల్ మీనా..



**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 18 ప్రభాతవార్త:** రైలు ప్రయాణికుల రక్షణ, భద్రతలపై ప్రత్యేక దృష్టి సారించి అహర్నిశలు కృషి చేస్తామని గుంతకల్లు రైల్వే జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రాహుల్ మీనా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా చేపట్టిన బదిలీలలో భాగంగా గుంతకల్లు రైల్వే పోలీసు జిల్లా సూపరింటెండెంట్‌గా బదిలీపై విచ్చేసిన ఆయన ఆదివారం స్థానిక రైల్వే పోలీసు జిల్లా ఎస్పీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లా డుతూ.. రైలు ప్రయాణికుల రక్షణ, భద్రతలపై దృష్టి సారించి వాటిని అరికట్టేందుకు రైల్వే యాజమాన్యంతో సమన్వయంతో కలిసి పని చేస్తామన్నారు. కొత్తగా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రాహుల్ మీనాను, డిఎస్ఆర్‌పి షేక్ అబ్దుల్ అజీజ్, కార్యాలయం సూపరింటెండెంట్ నర్సింహులు, ఐఆర్‌పిలు బివి నగేష్‌బాబు రామాంజినేయులు, ఎస్ఐలు సురేష్‌బాబు, బివి.రమణ, గోపినాథ్, బాలరాజు, ఎస్పీ కార్యాలయ సిబ్బంది చిన్న రాయుడు, రంగస్వామి, వీరన్న, ఖాసీం పీరాన్, అలీఖాన్, శర్మాస్ జిఆర్‌పి సిబ్బంది కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం జరిగిన సమీక్షా సమావేశంలో ఆయనను గుంతకల్లు రైల్వే పోలీసు జిల్లా భౌగోళిక స్వరూపాన్ని జిల్లా పరిధి, క్రైం, జిల్లా రైళ్ల రాకపోకల వివరాలను డిఎస్ఆర్‌పి అజీజ్, సంబంధిత పోలీసు అధికారులు వివరించారు.

19-8Pg6exHMNWJQE.qxd:19-8Pg6exHMNWJQE.qxd 1/1/02 8:25 AM Page 1



# నేడు గిరిప్రదక్షణ



దుర్గమ్మవారి ధ్వజస్తంభానికి పవిత్రాలు సమర్పిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 18, ప్రభాతవార్త :** ప్రతి పౌర్ణమి పర్వదినాన నిర్వహించే గిరి ప్రదక్షణ సోమవారం నిర్వహిస్తామని ఆలయ ఇఓ కెఎస్ రామారావు వెల్లడించారు. ఉదయం 5.55లకు ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షణ ప్రారంభానికి ముందుగా గాలిగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను మాతకు పూజలాచరించి ప్రారంభిస్తామన్నారు. విద్యాధరపురం, కుమ్మరిపాలెం, నాలుగుస్తంబాల సెంటర్, సితార, కబేళా, పాలఫ్యాక్టరీ, బ్రాహ్మణవీధి గుండా శ్రీ అమ్మవారి ఆలయం వరకు గిరి ప్రదక్షణను నిర్వహిస్తామన్నారు. భక్తులు ఈ గిరి ప్రదక్షణలో పాల్గొని శ్రీ అమ్మవారి కృపకు పాత్రులుకావాలన్నారు.

**ఆగమోక్తంగా పవిత్రోత్సవాలు**

దుర్గమ్మ ఆల యంలో ఆదివారం ఉదయం 3గంటలకు స్నప నాభిషేకం నిర్వహించి పవిత్రోత్స వాలను ఆగమో క్తంగా నిర్వహించారు. దుర్గమ్మవారితో పాటు ధ్వజస్థంభం, ఆలయం లోని ఉపాలయాల దేవీ, దేవతా మూర్తులకు పవిత్ర సమర్పణ గావిం చారు. ముందుగా పవిత్రాలను ఆలయ ప్రధా నార్చకులు లింగంబొట్ల దుర్గాప్రసాద్ , ఆలయ ఇఓ బుట్టల్లో పెట్టుకుని మేళతాళాలు, మం గళవాయిద్యాలు, మంత్రపఠనముల నడుమ దుర్గమ్మవారి వద్దకు తీసుకొచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉదయం 9 గంటలకు భక్తులకు సర్వదర్శనం ప్రారం భమైంది. ఈ పవిత్రోత్స వాల సందర్భంగా ఈనెల 18 నుండి 20 వరకు 3రోజులు అన్ని ఆర్జితసేవలను నిలిపివేస్తున్నామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. శ్రీ అమ్మవారికి పరోక్షంగా ఈ సేవలను అర్చకులు నిర్వహిస్తారన్నారు.19వ తేదీ సోమవారం ఉదయం 8 గంటలకు మండపారాధన, సర్వప్రాయశ్చిత్తవిధి, తత్తత్ దేవతారాధన, సాయంత్రం 4 గంటలకు మూలమంత్ర హవనములు, వేదపారాయణలు, హారతి, మంత్రపుష్పము, 20 వ తేదీ మంగళవారం కూష్మాండబలి, 10.30 గంటలకు పూర్ణాహుతి, కలశోద్వాశన, మార్జన, మహదాశీర్వచనముతో కార్యక్రమం పరిపూర్ణమవుతుందన్నారు.

**దుర్గమ్మకు బంగారు సూత్రాలు కానుక**

దుర్గమ్మకు అలంకరణ నిమిత్తం 29 గ్రాముల బరువైన బం గారు రాళ్ళ సూత్రాలను విజయవాడకు చెందిన కొండపల్లి హరిప్రసాద్ కుటుంబసభ్యులతో కలిసి ఆదివారం సమర్పించారు. వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు, దుర్గ మ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అం దించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**నిత్యాన్నదానినికి విరాళం**

దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి పిడుగురాళ్ళకుచెందిన యార్లగడ్డ వేం కటేశ్వరరావు కుటుంబసభ్యులతో కలసి రు.1,01,116ల విరాళాన్ని అందించారు. అలాగే కంకిపాడు కుచెందిన వణుకూరు వెంకటరమణ పేరిటనిత్యాన్నదానం జరుపుటకు రు.1,00,116 ల విరాళాన్ని ఎల్ఎల్ అన్నపూర్ణ అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు, దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**మజ్జిగ పంపిణీ**

దుర్గమ్మ దర్శనానికి వచ్చిన భక్తజనం దాహార్తిని తీర్చేందుకు ఇఓ కెఎస్ రామారావు ఆదేశాల మేరకు ఆదివారం భక్తులకు మజ్జిగను పంపిణీ చేశారు. భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇఓ చర్యలు తీసుకున్నారు.

**లోకసుభిక్షానికి సూర్యోపాసన**

దుర్గమ్మ ఆలయం లో ఆదివారం సందర్భంగా లోకాలన్ని సుభిక్షంగా వుండాలనే సత్సంకల్పంతో సూర్యోపాసన సేవను అర్చకులు నిర్వహించారు. అరుణ పారాయణ, ఆదిత్యహృదయం, సూర్యాష్టకం, సూర్య శతకాలను పఠిస్తూ పూజాదికాలునిర్వహించి ధూపదీపనైవేద్యాలు సమర్పించారు.

**దుర్గమ్మవారికి నృత్యార్చన:** ధర్మపథంలో భాగంగా ఆదివారం కళావేదికపై నరసాపురంకు చెందిన ఆదిపరాశక్తి నృత్యనికేతనం నాట్యాచార్యులు వలవల అనంతలక్ష్మి దేవి నేతృత్వంలో శిష్యబృందం సర్వదేవతాస్తుతి, శివ పార్వతి తాండవలాస్య నృత్యకేళి, గణపతికీర్తన, దేవీకిర్తన, అమ్మలగన్నయమ్మ, స్వాగతనృత్యం, కదిరి నరసింహుడ, లింగాష్టకం, దండాలు అమ్మోరుతల్లి, శివపంచాక్షరి స్తోత్రం, దేవీకీర్తన దుర్గమ్మ కనకదుర్గమ్మ, కనకదుర్గావైభవం, మహిషాసుర మర్ధనిస్తోత్రంలకు అనుగుణంగా కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించారు.



దుర్గమ్మకు బంగారు సూత్రాలు సమర్పించుకున్న, నిత్యాన్నదాన పథకానికి విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# సీఎం చంద్రబాబు నేడు శ్రీసిటీకి రాక

## పలు పరిశ్రమలకు భూమిపూజ, కొన్ని ప్రారంభోత్సవం, ఇంకొన్ని పరిశ్రమలకు ఒప్పందాలు

**తడ, ఆగస్టు 18 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి శ్రీసిటీకి వస్తున్నారు. ఇక్కడ వాణిజ్య సముదాయంలో సీఎం రాకతో మరిన్ని పరిశ్రమలు వస్తాయని, ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని సమీప నియోజకవర్గాల ప్రజలు భావిస్తున్నారు. సీఎం పర్యటన ఉదయం 11.55 నిమిషాల నుంచి మధ్యాహ్నం 2.40 గంటలకు ముగుస్తుంది. ఈ మధ్యలో ఆయన తడకు సమీపంలోని పూర్వపు నెల్లూరు జిల్లా పరిధిలో ఉన్న ప్రదేశంలో హెలిప్యాడ్‌లో దిగుతారు. అక్కడ ముఖ్యమంత్రికి స్వాగతం పలకడానికి సూళ్లూరుపేట, గూడూరు, వెంకటగిరి నియోజకవర్గం కూటమి నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే శ్రీసిటీ పర్యటన ఒక ప్రైవేటు కార్యక్రమంగా అధికారులు స్థానికులకు అవకాశం కల్పించడం లేదు. ముఖ్యమైన నేతలను ఎన్నుకొని వారు మాత్రమే ఆయనను చూసి స్వాగతం పలికేందుకు ఒప్పుకున్నట్లు సమాచారం. శ్రీసిటీలో జరిగే కార్యక్రమాలకు కూడా మీడియాను అనుమతించడం లేదు. అసాధారణ భద్రత ఏర్పాట్ల వల్ల మీడియా వారు సహకరించాలని ఆదివారం సాయంత్రం తిరుపతి డిఐపిఆర్ఓ నుంచి ప్రకటన వచ్చింది. ఇదిలావుంటే 8 పరిశ్రమలకు ముఖ్యమంత్రి సోమవారం భూమిపూజ చేయనున్నారు. మరో 16 పరిశ్రమలను ఆయన ప్రారంభించనున్నారు. ఇంకో ఐదు పరిశ్రమలకు ఒప్పందాలు (ఎంఓయు) కుదుర్చుకోనున్నారు. మొత్తంమీద సీఎం పర్యటన శ్రీసిటీకి కొత్త కాకపోయినప్పటికీ గతానికి భిన్నంగా తిరుపతి జిల్లా అధికారులు ఏర్పాట్లు చేయడం విశేషం. గతంలో కూడా సీఎం హోదాలో చంద్రబాబు పర్యటించినప్పుడు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్స వాలకు మీడియాను ఆహ్వానించారు. ఈ సారి పర్యటనలో ఈ పరిశ్రమల ప్రారంభోత్స వాలతో పాటు బిజినెస్ సెంటర్లో సీఈఓలతో కూడా ప్రత్యేక సమావేశం జరగనుంది.

**ఏర్పాట్ల పరిశీలన:** సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనకు సంబంధించి గత నాలుగురోజులుగా తిరుపతి జిల్లా అధికార యంత్రాంగం శ్రీసిటీలోనే ఉండి ఏర్పాట్లు పరిశీలిస్తోంది. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌తో పాటు ఎస్పీ ఎల్.సుబ్బనాయుడు, జాయింట్ కలెక్టర్ శుభం భన్సల్, అదనపు ఎస్పీలు కులశేఖర్, రాజేంద్ర, ఆర్డీఓ కిరణ్‌కుమార్, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ చంద్రశేఖర్, ఆర్అండ్‌బి ఎస్ఇ మధుసూదన్‌రావు, పలువురు అధికారులు ఆదివారం ఏర్పాట్లు పరిశీలించారు. శ్రీసిటీ అధికారులు, ప్రతినిధులతో కూడా వారు మాట్లాడారు.



సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలిస్తున్న జిల్లా అధికారులు

# వైద్యురాలిని హత్యచేయడం అమానుషం

## మహిళల రక్షణకు పటిష్టమైన చట్టాలు తేవాలి: మంగళగిరి ఏయిమ్స్ వైద్యులు

**మంగళగిరి,ఆగస్టు 18,ప్రభాతవార్త :** కోల్‌కత్తా లోని ఆర్‌జి కార్ మెడికల్ కళాశాల్లో పీజీ చదువుతున్న వైద్యురాలిపై అత్యంత కిరాతకంగా అత్యాచారం చేసి హత్యచేయడం దారుణమైన ఘటన అని దీన్ని ప్రతిపౌరుడు ఖండించాలని మంగళగిరి ఎయిమ్స్ వైద్యులు కోరారు. ఈ మేరకు ఆదివారం ఎయిమ్స్ ప్రాంగణం నుండి మంగళగిరి అంబేడ్కర్ సెంటర్ వరకు శాంతియుత ర్యాలీ నిర వ్యహించారు. ఈ ర్యాలీకి ప్రజారోగ్య ఐక్యవేదిక నాయకులు, ఎయిమ్స్ ఆటోస్టాండ్ యూనియన్ నాయకులు సంఘీభావంగా ర్యాలీలో పాల్గొన్నారు. అంబేడ్కర్ కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. ఇతరుల ప్రాణాలను రక్షించే వైద్యులకే రక్షణ లేకపోతే ఎలా అంటూ ప్రశ్నించారు. అనంతరం కొవ్వొత్తులతో నిరసన వ్యక్తంచేశారు. అనంతరం పలువురు వైద్యులు, వైద్య విద్యార్థులు మాట్లాడుతూ కోల్‌కత్తా ఘటనలోని నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.




# రామచంద్రనగర్ చర్చిపై కబ్జా దారుల కన్ను

### చర్చి ఫాస్టర్‌ను బెదిరించి దౌర్జన్యంగా సంతకాలు

### స్పందించిన 4వ పట్టణ పోలీసులు

### కేసు నమోదు చేసి రంగంలోకి దిగిన పోలీసు అధికారులు

**అనంతపురం, ఆగస్టు 18 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం నగరంలోని రామ్‌చంద్రనగర్‌లో ఉన్న యోహోవాసమ్మ ప్రార్థనా మందిరం (చర్చి) స్థలాన్ని కొందరు భూ కబ్జా దారులు ఆక్రమించుకోవాలని గత కొద్దిరోజులుగా సన్నాహాలు చేస్తున్నారు. వివిధ రూపాల్లో చర్చి ఆస్తులను కొట్టేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా ఒక ఆపార్ట్‌మెంట్‌లోకి చర్చి ఫాదర్‌ను, ఫాదర్ డ్రైవర్‌ను నిర్బంధించి చర్చి స్థలానికి సంబంధించి బెదిరించి సంతకాలు చేయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యేతోపాటు మంత్రి లోకేష్‌బాబు పేరు చెప్పి కూడా తమను బెదిరించి చర్చి స్థలాలపై సంతకాలు చేయించుకున్నట్లు చర్చి ముఖ్యులు జిల్లా ఎస్పీకి సమర్పించిన వినతిపత్రంలో పేర్కొన్నారు.

ఇటీవల జిల్లాఎస్పీని కలిసి రామ్‌చంద్రనగర్ చర్చి ముఖ్య లు తమకు జరిగిన అన్యాయంపై రాత పూర్వ కంగా ఫిర్యాదు చేయడంతో అనంతపురం నగరం లోని 4వ పట్టణ పోలీసులు కేసు నమోదు చేయ డం సంచలనంగా మారింది. 163/2024 సెక్షన్ 333, 127 (2), 308(2), 359(3), ఆర్‌డ బ్ల్యూ3 కింద పోలీసులు ఎఫ్ఐఆర్ కట్టారు. 4 టౌన్ సిఐ సాయినాథ్ నేతృత్వంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు రంగంలోకి దిగి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకునేం దుకు రంగంలోకి దిగారు. రామచంద్ర నగర్‌లోని యోహోవాసమ్మ ప్రార్థనా మందిరం (చర్చి) పాస్టర్‌కు డ్రైవర్‌గా ఉన్న ఎం.సునీల్‌రాజ్ జిల్లా ఎస్పీకి పై సంఘటనకు సంబంధించి సమర్పించిన ఫిర్యాదులో వివరాలు యదా విధిగా ఇలా ఉంది..

అయ్యా.. నాపేరు సునీల్‌రాజ్ నేను రామచంద్ర నగర్‌లో ఉన్న యోహోవాసమ్మ ప్రార్థనా మందిరంలో ఫాస్టర్‌కు డ్రైవర్‌గా గత కొద్ది ఏళ్లగా పని చేస్తున్నాను. గత గురువారం సాయంత్రం మా చర్చికి సంబంధించి లీగల్ అడ్వైజర్ విజయ్‌బాబుగారిని సైమన్ ఫీటర్ దానం అలియాజ్ కుల్లయ్య ఆయన సంబంధించిన కొందరు వ్యక్తులు దాదాపు 10 నుంచి 20 మంది నిర్బంధించారు. ఈ విషయాన్ని విజయ్‌బాబు మాకు ఫోన్ చేసి తెలపగా పాస్టర్ అపార్ట్‌మెంట్ వద్దకు వెళ్తూ నన్ను కూడా తీసుకెళ్లారు. అక్కడకు వెళ్లగానే మా పాస్టర్‌ను నన్ను కూడా నిర్బంధించి కర్రలతో బెదిరించడంతోపాటు బూతులు తిట్టారు. మా పాస్టర్‌ను, లీగల్ అడ్వైజర్ విజయ్‌బాబును బెదిరించి కొన్ని పత్రాల మీద సంతకాలు తీసుకున్నారు.

మా మొబైల్‌ఫోన్లను లాక్కుని చర్చిని ఖాళీ చేసి వెళ్లాలని లేకుంటే చంపుతామని బెదిరిం చినట్లు సునీల్‌రాజ్ ఫిరా ్యదులు పేర్కొన్నారు. సైమన్ పీటర్, దానం అలియాజ్ కుల్లయ్య నుంచి ప్రాణహాని ఉందని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. మేము అధికార పార్టీకి సంబంధించిన వ్యక్తులమని, మాకు మంత్రి లోకేష్‌బాబు అండదండలు ఉన్నాయని, చర్చి మేటర్‌ను సెటిల్ చేయాలని మంత్రి చెప్పాడని, తమను బెదిరించి సంతకాలు చేయించుకున్నవారు చెప్పినట్లు ఎస్పీకి ఇచ్చిన ఫిర్యాదులో సునీల్‌రాజు పేర్కొన్నారు. ఇదే విధంగా రామచంద్రనగర్ చర్చి ఫాస్టర్ మిస్టర్ డేవిడ్, చర్చి సభ్యులు ఎస్.మురళీమోహన్, పి.పాల్, బి.నాగరాజు, ఎం.సునీల్‌రాజ్, బర్నాబాస్, జగన్ మోహన్, కె.నవీన్, ఎం.ఎ.విజయబాబులు విడుదల చేసిన ఒక అధికారిక ప్రకటనలో కూడా స్థానిక అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, మంత్రి లోకేష్‌బాబు పేర్లు చెప్పి తమను బెదిరించి పత్రాలపై సంతకాలు దౌర్జన్యంగా చేయించుకున్నారని, అందుకు బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు అధికారులను విజ్ఞప్తి చేశారు. 4వ పట్టణపోలీసులు కేసు నమోదు చేయడంతో పోలీసు అధికారులు రంగంలోకి దిగి నిజానిజాలను వెలుగులోకి తీసుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



రామచంద్రనగర్‌లోని చర్చి భవనం

# యేడాదిలోగా ఇంటర్నేషనల్ మ్యాచ్ ఆడేందుకు స్టేడియాన్ని సిద్ధం చేస్తాం

### మంగళగిరి క్రికెట్ స్టేడియం నిర్మాణ పనులపై అసంతృప్తి

### బిసిసిఐలో ఏసిఏకి మంచి గుర్తింపు తెచ్చేలా కృషిచేస్తా

### కాంట్రాక్టర్ తప్పిదం వల్లే స్టేడియానికి ఇబ్బందులు

### గత ప్రభుత్వం పట్టించుకోక ఈ స్టేడియం మూల పడింది: ఎంపి కేశినేని శివనాథ్

**మంగళగిరి,ఆగస్టు 18,ప్రభాతవార్త :** రాజధాని ప్రాంతంలో ఇంటర్నేషనల్ క్రికెట్ ఉండాలనేది ప్రజల కోరిక..గత ఐదేళ్ళుగా కాంట్రాక్టర్, గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం వలన మూలన పడిందని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ చెప్పారు. మంగళగిరిలోని ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం గ్రౌండ్‌తోపాటు గ్యాలరీలను ఆదివారం ఎంపి కేశినేని శివనాధ్ పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ స్టేడియం నిర్మాణంలో చాలా లోపాలున్నాయని, కాంట్రాక్టర్లు అనుభవ రాహిత్యం స్టేడియం నిర్మాణం చూస్తే అర్థమవుతుందన్నారు. పనుల విషయంలో ఒక్కఅడుగు కూడా ముందుకు పడలేదు. నిర్మాణంలో చాలా లోపాలు ఉన్నాయన్నారు. కాంట్రాక్టర్‌తో లీగల్ ఇష్యూస్ సెటిల్ చేసుకొని రెండు మూడు నెలల్లో నిర్మాణ పనులు ప్రారంభించి, ఏడాదిలోపు ఇంటర్నేషనల్ క్రికెట్ మ్యాచ్‌లు ఈ స్టేడియంలో జరిగే విధంగా సిద్ధం చేస్తామని విజయవాడ ఎంపి చెపా ్పరు. సే ్టడియం నిర్మాణం చేపట్టిన కంపెనీ ఐవిఆర్ సిఎల్ దివాలా తీసింది. కోర్టులో ఆ కంపెనీ దివాలా ప్రక్రియ నడుస్తుంది. కాబట్టి ముందుగా ఆ కంపెనీతో లీగల్ ఇష్యూ సెటిల్ చేసుకోవాలని తెలిపారు.

**లీగల్ ఇష్యూస్ సెటిల్ చేసుకోకుండా ఈ స్టేడియంలో ఏమి చేపట్టలేమన్నారు:** ఒకవైపు ఆ కంపెనీ వా ళ్ళతో మాట్లాడుతూ, మరోవైపు ఎలాంటి జాప్యం లేకుండా నిర్మాణ పనుల ప్రక్రియకు కావలసిన విధంగా స్టేడియాన్ని సిద్ధంగా ఉంచుతామన్నారు. ఈ స్టేడియంలో డ్రెస్సి ంగ్ రూమ్‌లు, రెస్ట్ రూములు, రిఫరీ అండ్ ఎనలిస్ట్ గది అనువుగా నిర్మించలేదని వాటిని పునర్మించాల్సి న అవసరం ఉందన్నారు. ప్రేక్షకులు గ్యాలరీలో నుంచి మ్యాచ్ వీక్షించేందుకు కొన్ని మార్పులు చేయాల్సి ఉందన్నారు. ఈ మారు ్పలు చేయడానికి కన్సల్టెన్సీకి అప్పగిస్తామని చెప్పారు. సమస్యల పై అపెక్స్ బాడీ ఏర ్పడిన తర్వాత వీలైనంత త ్వరగా పరిష్కరించేందుకు చేస్తామన్నారు. వచ్చేనెల 8అపెక్స్ బాడీ ఏర్పాటు అవుతుందని, ఈలోపు స్టేడియం సమస్యలు తెలుసుకునేందుకు రావడం జరిగిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. స్టేడియంలో లేని వాటిని నిర్మిస్తామని కొన్ని ప్రాంతాల్లో గ్రౌండ్‌లో లేనివి క్రికెట్ గ్రౌండ్‌ల్లో ఏర్పాటు చేస్తామని, క్రికెట్ అకాడమీలు కూడా అవసరమైన ప్రాంతాల్లో ఏర్పాటుచేసేందుకు కృషిచేస్తామన్నారు. స్టేడియం నిర్మాణం పూర్తయ్యే లోపు రోడ్ల నిర్మాణం, అవసరాలు వాటర్ సప్లై పూర్తి చేస్తామన్నారు. రైల్వే డిఆర్ఎంకి ఆర్ఓబి గురించి లెటర్ రాయడం జరిగిందని, నిర్మాణం పూర్తయ్యే లోపు ఆర్ఓబి అయిపోతుందన్నారు. స్టేడియం కెపాసిటీ దృష్టిలో పెట్టుకొని డబల్ ఆర్ఓబి వచే ్చందుకు కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా క్రికెటర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమణమూర్తి, సెక్రటరీ రమేష్, మంగళగిరి సెంట్రల్ జోన్ అకాడమీ చైర్మన్ పురుషోత్తం, స్టేడియం మేనేజర్ భాస్కర్ ,క్రికెట్ ఉమెన్స్ వింగ్ మేనేజర్ బాపూజీ తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం క్రికెట్ స్టేడియంను పరిశీలిస్తున్న విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్

## సుంకిశాల ఘటనలో అధికారులపై చర్యలు సరే

# కాంట్రాక్టరుపై చర్యలు ఉండవా?

### బ్లాక్ లిస్టులో పెట్టాలంటూ ప్రతిపక్షాల డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** సుంకిశాల ఘటనకు సంబంధించి ఒక్కోక్కరిగా అధికారులపై వేటు పడుతుంది. సుంకిశాల ఘటనకు బాధ్యులను చేస్తూ ప్రాజెక్టు డైరెక్టర్ సుదర్శన్‌ను నాన్ ఫోకల్ స్థానానికి బదిలీ చేయగా, సర్కిల్ - 3 అధికారులపై సస్పెన్షన్ చేసింది. సిజిఎం కిరణ్ కుమార్, జిఎం మారియారాజ్, డిజిఎం ప్రశాంత్, మేనేజర్ లతను సస్పెండ్ చేశారు. శనివారం ఈఈడి సత్యనారాయణ సైతం బదిలీ వేటు వేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. కానీ పనులు నిర్వహించిన కాంట్రాక్టరుపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. సుంకిశాల విషయంలో విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం, కాంట్రాక్టరుపై సైతం చర్యలు తీసుకోవాలంటూ ప్రతిపక్ష నేతలు డిమాండ్ చేశారు. మరోవైపు సుంకిశాల ప్రాజెక్టు పరిస్థితి ఎలా ఉంది? టన్నెల్‌గోడతో పాటు ప్రాజెక్టు పరిస్థితి ఎలా ఉందో అధికారులు వివరాలు వెల్లడించడం లేదు. ప్రాజెక్టు వాస్తవ పరిస్థితులతో పాటు, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి నిపుణులతో తనిఖీ చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా సుంకిశాల ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపిం చాలంటూ బిజెపితో పాటు బిఆర్ఎస్ నేతలు గత కొంత కాలంగా డిమాండ్ చేస్తున్నారు. సుంకిశాల ఘటనలో టన్నెల్ గోడకు కాంట్రాక్టరే భరిస్తాంటూ ప్రభుత్వానికి సంబంధించిన మంత్రులు ప్రకటించారు. కానీ ప్రాజెక్టులో ఒక టన్నెల్ గోడ పరిస్థితే ఇలా ఉందా? మిగిలిన పనులన్ని నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారన్న లేదా అన్నది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం సుంకిశాల వద్ద ఈ ప్రాజెక్టును నిర్మించతలపెట్టగా 2021 జూన్ 11న మెఘా ఇంజనీరింగ్ సంస్థ కాంట్రాక్టు దక్కించుకుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా పంపుహౌజ్, సంపు, మూడు టన్నెల్, పంపుహౌజ్ సూపర్ స్ట్రక్చర్ నిర్మిస్తున్నారు. పంపింగ్ మెయిన్స్ 50 కిలోమీట ర్లమేరకు మూడువరసల 2,325 ఎంఎం డయాపైపులైన్ నిర్మాణం చేస్తున్నారు. ఎలక్ట్రోమెకానికల్, పనుల్లో భాగంగా పంపులు, మోటార్ల సబ్‌స్టేషన్ పవర్ ట్రాన్స్ మిషన్ మెయిన్స్ నిర్మాణాలు చేపడుతున్నారు. జూలై 2021 నుంచి పనులు నడుస్తున్నాయి. 60-70 శాతం పనులు దాదాపు పూర్తి అయ్యాయని అధికారులు పేర్కొంటుంది. ఈ పనుల్లో ఎంత మేర నాణ్యతా ప్రమాణాలు పాటించారో ప్రభుత్వం విచారణ జరిపితే తప్ప నాణ్యత పరిస్థితి, ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కావు. కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మిస్తున్న ప్రాజెక్టు పనుల్లో నిర్లక్ష్యం జరగడం చర్చనీయాంశంగా మారుతుంది. సుంకిశాల ఘటనకు సంబంధించి అధికారులపై చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం, కాంట్రాక్టరుపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచిచూడాల్సి ందే.

## అర్హులైన రైతుల రుణమాఫీ బాధ్యత సర్కారుదే: తెలంగాణ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** అర్హత ఉన్న ప్రతీ రైతుకు వారి పంట రుణాలను మాఫీ చేసే బాధ్యత తమదేనని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రటకటనలో ఇప్పటి వరకూ కేవలం 2 లక్షల రూపాయల వరకూ కుటుంబ నిర్థారణ జరిగిన ఖాతాదారులందరికీ పథకాన్ని వర్తింప చేశామని చెప్పారు. 2 లక్షల రూపాయల లోపు మిగిలి ఉన్న ఖాతాలకు కుటుంబ నిర్థారణ చేసి వారికి కూడా చెల్లిస్తామన్నారు. ఇక 2 లక్షల రూపాయల పైన ఉన్న ఖాతాలకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం వారు ముందు అంతకు మించి ఉన్న బాకీని చెల్లించినట్లయితే తదుపరి అర్హతను బట్టి మిగిలిన రుణాన్ని మాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. బ్యాంకర్ల నుండి వచ్చిన డేటా తప్పుగా ఉన్న వివరాలను మరల రైతుల నుండి సేకరిస్తున్నామని చెప్పారు.

19-8pg5.qxd:19-8pg5.qxd 1/1/02 6:43 AM Page 1



# జార్ఖండ్‌లో మాయం.. ఢిల్లీలో ప్రత్యక్షం

## చంపయి సోరెన్ బిజెపిలో చేరికపై ఉత్కంఠ



**న్యూఢిల్లీ, ఆగస్టు 18:** జార్ఖండ్ మాజీ సీఎం, జెఎంఎం సీనియర్ నాయకుడు చంపయి సోరెన్ ఆదివారం ఢిల్లీలో కనిపించడంపై పార్టీలో అంతర్గత ముసలం మొదలయిందన్న చర్చలు తారస్థాయికి చేరాయి. గడచిన రెండురోజుల నుంచి ఆయన బిజెపిలో చేరిపోతున్నట్లు కథనాలు వెలువడుతున్న సంగతి తెలిసిందే. అయితే దీనిపై చంపయి మాత్రం తాను ఎక్కడుండాలో అక్కడే ఉన్నానని చెపుతూ సమాధానాన్ని చాకచక్యంగా దాటవేస్తూ వస్తున్నారు. ఢిల్లీలో మీడియా కురిపించిన ప్రశ్నలకు కూడా ఇదే సమాధానం ఇచ్చారు. అయితే తాను తన కుమార్తెను కలుసుకునేందుకు వచ్చానని చెప్పాడు. ఎయిర్‌పోర్టులో దిగిన వెంటనే చుట్టుముట్టిన మీడియా అడిగి ప్రశ్నలకు సమాధానాలు దాటవేసారు. తాను తన వ్యక్తిగత పనుల నిమిత్తం ఢిల్లీకి వచ్చానని ఆయన చెపుతున్నారు. జార్ఖండ్ అసెంబ్లీకి ఈ ఏడాదిలో ఎన్నికలు జరగనున్న దృష్ట్యా బిజెపి పాగా వేసేందుకు అక్కడ విస్తృత కసరత్తులు ప్రారంభించింది. ఇందులో భాగంగానే హేమంత్ సోరెన్‌పై అసంతృప్తి ఉన్న నాయకులకు బిజెపి గేలం వేస్తోంది. ముఖ్యమంత్రిగా అతికొద్దికాలం మాత్రమే పనిచేసిన చంపయి సోరెన్ తనకు సీఎం పదవి ఇచ్చినట్లే ఇచ్చి లాగేసుకున్నారన్న అసంతృప్తిలో ఉన్నారు. అంతేకాకుండా జార్ఖండ్ ముక్తిమోర్చా వ్యవస్థాపకుడు శిబుసోరెన్‌కు అత్యంత వీర విధేయునిగా కొనసాగిన సోరెన్ పట్ల హేమంత్‌సోరెన్ వైఖరికి ఆయన అసంతృప్తిలో ఉన్నట్లు తెలుస్తోంది. పైకి తనకు ఎలాంటి అసంతృప్తి లేదనిచెపుతున్నా ఆయన లోలోపల రగులుతున్నట్లు ఆయన సన్నిహితులే చెపుతున్నారు. పార్టీ మారి బిజెపిలో చేరితే తనకు విస్తృతప్రయోజనాలుంటాయని, మళ్లీ సీఎం పీఠం లభించినా ఆశ్చర్యం లేదని విశ్వసిస్తున్న చంపయి అనుచరులు ఆయన్ను అటువైపు ఆలోచించాలనికూడా చెపుతున్నట్లు సమాచారం. దీనికితోడు చంపయి కూడా హటాత్తుగా ఢిల్లీలో కనిపించడంతో ఆయన బిజెపిలో చేరేందుకు మార్గం సులువయిందన్న వార్తలు వెలువడ్డాయి. అంతేకాకుండా ఆదివారం ఆయన బిజెపి పెద్దలను కలుసుకుంటారని అనంతరం పార్టీలో చేరిక నిర్ణయంపై ఒక స్పష్టత ఇస్తారని చంపయి వర్గీయులు చెపుతున్నారు. అలాగే ఆయనతోపాటుగా మరికొందరు ఎమ్మెల్యేలు కూడా పార్టీ ఫిరాయించేందుకు సిద్ధపడుతున్నట్లు సమాచారం. మాజీ సీఎం చంపయి బెంగాల్‌లోని బిజెపి నాయకుడు సువేందు అధికారిని కోల్‌కత్తాలో ముందురోజే కలిసారని చంపయితోపాటు నలుగురు ఇతర జెఎంఎం నాయకులు కూడా ఆయన వెంట వెళ్లారని తెలుస్తోంది. అయితే వీటినిఖండించిన చంపయి ఈ ప్రచారంపై తనకు తెలియదని, తానెక్కడ ఉండాలో అక్కడే ఉన్నానని ఆయన అన్నారు. హేమంత్‌సోరెన్ అరెస్టుతో చంపయి సోరెన్ జార్ఖండ్ సీఎం పగ్గాలుచేపట్టారు. గత ఫిబ్రవరిలో బాధ్యతలు స్వీకరించిన ఆయన కేవలం నాలుగు నెలలు వ్యవధిలోనే ఆ పదవికి రాజీనామాచేసి బెయిల్‌పై వచ్చిన హేమంత్ సోరెన్‌కు తిరిగి పగ్గాలు అప్పగించేసారు. మాజీ ఎమ్మెల్యేలోబిన్ హెంబ్రోమ్ ఇటీవలే జెఎంఎం నాయకులతో సంప్రదింపులు జరుగుతున్నట్లు సమాచారం. అలాగే బిజెపినాయకులతో కూడా టచ్‌లో ఉన్నారని తెలుస్తోంది. అయితే చంపయి మాత్రం ఈ కలయికను కొట్టిపారేస్తున్నారు. ఇదంతా రొటీన్ వ్యవహారమేనని తేలిగ్గా తేల్చి పారేశారు. ఇదిలా ఉంటే పార్టీ ఫిరాయింపుల చట్టం కింద జెఎంఎం ఎమ్మెల్యే లోబిన్ హెంబ్రోమ్‌ను ఇటీవల అనర్హత వేటు వేసిన సంగతి తెలిసిందే.

బిజెపికి టచ్‌లో ఉన్న లోబిన్ జెఎంఎం నుంచి సాధ్యమైనంతగా నాయకులను బిజెపిలో చేర్చే లక్ష్యంతో ఉన్నారు. ఇప్పటికే బిజెపి జార్ఖండ్‌లో పార్టీ చైతన్య జాతాలను షురూ చేసింది. అసోం సీఎం హిమంతబిశ్వశర్మ, కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌లు జిల్లాల హెడ్‌లతో సమావేశాలు కూడా నిర్వహించారు. అయితే ఇప్పటి వరకూ ఎవరూ తమతో టచ్‌లోకి రాలేదని కేవలం మీడియా నుంచే వింటున్నా మని హిమంత బిశ్వశర్మ అన్నారు. జార్ఖండ్ బిజెపి మాజీ అధ్యక్షుడు రాజ్యసభ ఎంపి దీపక్ ప్రకాష్ కూడా ఇదే విధంగా వివరణ ఇచ్చారు. ఈ నిర్ణయం కేంద్ర నాయకత్వంపై ఉంటుందని తనకు కూడా మీడియా ద్వారానే సమాచారం అందిందని అన్నారు. జార్ఖండ్‌కు సేవలందించిన మంచి సీఎం అని ఆయన కితాబునిచ్చారు.

# జమ్మూ కాశ్మీర్ మాజీ సిఎం గులాంనబీ ఆజాద్‌కు షాక్

## కాంగ్రెస్ గూటికి తాజ్ మొహియుద్దీన్!



**శ్రీనగర్, ఆగస్టు 18 :** జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు మాజీ సిఎం గులాంనబీ ఆజాద్.. డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ ఆజాద్ పార్టీకి షాక్ తగిలింది. ఈ పార్టీకి చెందిన సీనియర్ నేత, మాజీమంత్రి తాజ్ మొహియుద్దీన కాంగ్రెస్‌లో చేరనున్నట్లు ప్రకటించారు. 'కొన్ని రోజుల్లో నేను కాంగ్రెస్ పార్టీలో చేరుతాను. ఆజాద్ సాబ్ నాకు పార్టీలో చాలా గౌరవం ఇచ్చారు ఆజాద్ కూడా మళ్లీ కాంగ్రెస్‌లోకి రావాలని కోరుకుంటున్నా. అప్పుడు నేను పూర్తి స్థాయిలో సంతోషంగా ఉంటాను. నాకు కాంగ్రెస్ పార్టీతో సుమారు 45 యేళ్ల అనుబంధం ఉంది. నేను మళ్లీ నా సొంత గూటికి చేరుకోబోతున్నా. అయితే నేను నా కార్యకర్తల అభిప్రాయాలను బట్టి ఈ నిర్ణయం తీసుకున్నా. వారంతా నేను కాంగ్రెస్‌లో చేరాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. అందుకే నేను మళ్లీ కాంగ్రెస్‌లో చేరనున్నాను' అని అన్నారు. ఉత్తర కాశ్మీర్‌లోని బారాముల్లా జిల్లాలోని ఉరీ అసెంబ్లీ సెగ్మెంట్ మాజీ ఎమ్మెల్యే అయిన మొహియుద్దీన్ 2022 ఆగస్టులో ఆజాద్‌కు మద్దతుగా కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు. అనంతరం ఆజాద్ పెట్టిన డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ ఆజాద్ పార్టీలో చేరారు. గులాంనబీ ఆజాద్‌కు చెందిన డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ (డిపిఎపి) కాంగ్రెస్‌లో విలీనం అవుతుందని కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. శనివారం తాజ్ మొహియుద్దీన్ కాంగ్రెస్‌లో చేరనున్నట్లు ప్రకటించడంతో ఊహాగానాలు మరింత ఎక్కువ అయ్యాయి. అయితే ప్రచారాన్ని డిపిఎపి అధికార ప్రతినిధి సల్మాన్ నిజామీ ఖండించారు. గులాంనబీ ఆజాద్ కాంగ్రెస్ పార్టీని విడిచిపెట్టినప్పటి నుంచి ఆయనకు ఏ కాంగ్రెస్ నాయకుడు నేరుగా లేదా టెలిఫోన్ ద్వారా సంప్రదించలేదని స్పష్టం చేశారు. ఈ పుకార్లు పూర్తిగా నిరాధారమైనవి, అబద్ధం మాత్రమే అని అన్నారు. గందరగోళాన్ని సృష్టించి తమ పార్టీని విచ్ఛిన్నం చేయడానికి ఇలాంటి ప్రచారం జరుగుతోందని తెలిపారు ఈ ట్రాప్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలు చిక్కు కోవద్దని విజ్ఞప్తి చేశారు. ఇక.. జమ్మూకాశ్మీర్‌లో సెప్టెంబరు 18, 25, అక్టోబరు 1న, హర్యానా లో అక్టోబరు 1న అసెంబ్లీ జరుగుతాయని, రెం డు రాష్ట్రాల్లో అక్టోబరు 4న ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని ఇసి వెల్లడించిన విషయం తెలిసిందే. జమ్మూ కాశ్మీర్‌లో మొదటి దశలో 24 సీట్లకు, రెండో దశలో 26 సీట్లకు, మూడో దశలో 40 సీట్లకు ఎన్నికలు జరుగుతాయి. ఇక్కడ చివరి సారిగా 2014 నవంబరు-డిసెంబరులో ఐదు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి.

# ఉక్రెయిన్, రష్యాల మధ్య కాల్పుల విరమణ చర్చలు వాయిదా




**న్యూఢిల్లీ, ఆగస్టు 18:** ఉక్రెయిర్ రష్యాలమధ్య జరుగుతున్న యుద్ధకాండను నిలిపివేసేందుకు ఖతార్ మధ్యవర్తిత్వ చర్చలుప్రారంభించింది. ఇరుదేశాలమధ్య జరుగుతున్న దాడులు తీవ్రతరం కావడం ప్రత్యేకించి ఇంధనరంగం, విద్యుత్‌మౌలికవనరులు, అణు వ్యవస్థలపై జరుగుతున్న దాడులు ఆందోళనకరమని ప్రపంచ దేశాలు భావిస్తున్న తరుణంలో ఖతార్ మధ్యవర్తిత్వానికి ముందుకురావడం దోహాలో ఇందుకు సంబంధించి చర్చలు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఉన్నట్లుండి ఈ వారంలోనే ఉక్రెయిన్‌సేనలు రష్యా పశ్చిమప్రాంతంలోని కర్స్క్ ప్రాంతంలోకి చొచ్చుకురావడం రష్యాకు ఆందోళన కలిగించింది. దీనిపై దౌత్యపరమైన మధ్యవర్తిత్వంలో ఉక్రెయిన్ మాస్కోలు రెండూ కూడా కాల్పుల విరమణపై చర్చించేందుకు ముందుకు వచ్చినట్లు సమాచారం. రెండుదేశాలు కూడా ఒకరిపై ఒకరు అవిశ్రాంతంగా దాడులుచేసుకోవడంవల్ల ఇంధన గ్రిడ్‌లు దెబ్బతింటున్నాయి. దీనివల్ల రెండువైపులా కూడా ఆర్థికసంక్షోభం తలెత్తుతున్నదని ఇరుదేశాలు కూడా అంగీకరించాయి. అయితే ఉక్రెయిన్ సేనలు రష్యాలోని కర్స్క్‌ప్రాంతంలోకి చొరబడటం తన మిలిటరీ కార్యకలాపాలను ఉధృతం చేయడంతో ఈ చర్చలు పక్కనపెట్టినట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ మాట్లాడుతూ తమ దళాలు కర్స్క్‌లో అప్రమత్తంగా ఉన్నాయని, 11రోజులుగా ఈ ప్రాంతంలో ఉక్రెయిన్ సేనలకు ఈప్రాంతం కీలకంగా నిలిచిందని, ఇదే తీరుతో ముందుకుపోతామని ప్రకటించారు. రష్యాకు చెందిన సరఫరా రూట్లను, దళాల కదలికలను దెబ్బతీసేందుకు ఈప్రాంతం కీలకంగా నిలిచింది. ఈవాదనలకు తోడుగానే రష్యా ఇటీవలే ఉక్రెయిన్ తమకు కీలకమైన వంతెనను ధ్వంసంచేసిందని ఆరోపణలుకూడా చేసింది. దీనితో రష్యా అధికారులు ఉక్రెయిన్ చొరబాట్లకు పాల్పడుతోందని, అందువల్ల ఖతారి మధ్యవర్తులతో తమ భేటీ వాయిదా వేసుకున్నట్లు సమాచారం అందించింది. అయితే రష్యా బృందం అధికారికంగా ఈ చర్చలను రద్దుచేస్తున్నట్లు ప్రకటించలేదు.

మరింత గడువు కావాలని మాత్రమే కోరింది. దీనితో తప్పనిసరి పరిస్థి తుల్లో ఖతార్ చర్చలను కొంతమేర జాప్యం చేస్తు న్నట్లు వెల్లడించక తప్పలేదు. గతంలో ఇస్తాం బుల్లోను, ఐక్యరాజ్యసమితిలో కూడా ఇలాంటి చర్చలకు ప్రయత్నాలు జరిగాయి. అయితే ఇవన్నీ గోప్యంగా ఉంచారు. ఈ చర్చలు కూడా వాయిదా పడ్డాయి. రెండుదేశాలమధ్య దాడులు భీకర రూపం దాల్చడంతో ఆనాడు కూడా చర్చలను వాయిదా వేసారు.

# రష్యా తూర్పుతీరంలో భూకంపం

## 7.0 తీవ్రతతో ప్రకంపనలు



**మాస్కో, ఆగస్టు 18:** రష్యాలోని తూర్పుతీరంలో షివెలక్ అగ్నిపర్వతం బద్దలవడంతో ఒక్కసారిగా భూకంపం వచ్చింది. రిక్టర్ స్కేలుపై 7.0 అయస్కాంత శక్తితో ఈభూకంపం సంభవించిందని చెపుతున్నారు. రష్యాకు తూర్పుతీరంలో ఈ అగ్నిపర్వతం వద్ద సంభవించిన ఈభూకంపం సముద్ర మట్టానికి ఎనిమిది కిలోమీటర్ల లోతున సంభవించింది. అంతేకాకుండా ఈ అగ్నిపర్వతం బద్దలు కావడంతో లావా, అందుకు సంబంధిన దుమ్ము ఈప్రాంతాన్ని చుట్టుసింది. కోస్తాతీరంలో ఉన్న పెట్రోపావ్లోవ్స్క్ కమంచాట్స్కీ నగరానికి 280 మైళ్ల దూరంలో ఈ షివలెక్ అగ్ని పర్వతాలున్నాయి. సుమారు 1.81 లక్షలమంది జనాభా ఉన్న ఈ నగరం రష్యాలోని కమ్‌చట్క కిందకు వస్తుంది. అమెరికా జియలాజికల్ సర్వే నివేదికలప్రకారం చూస్తే భూకంపం కేంద్రం ఈ నగరానికి 55 మైళ్ల దూరంలోసంభవించిందని, 30 మైళ్ల లోతున వచ్చినట్లు వెల్లడించింది. అయితే ఎలాంటి తీవ్రస్థాయి నష్టం జరగలేదని, భవనాలు ఎక్కడా కూడా దెబ్బతిన్న సమాచారం రాలేదని అధికార యంత్రాంగం వెల్లడించింది. అయితే ఈప్రకంపనలపై రష్యా సునామి కేంద్రం కూడా ఎక్కడా సునామి హెచ్చరికలు జారీచేయలేదు. అయితే అమెరికా సునామి కేంద్రం మాత్రం ప్రమాదకరమైన సునామీ తరంగాలు ఈ భూకంపంనుంచి రావచ్చని అంచనావేసింది. భూకంప కేంద్రానికి 300 కిలోమీటర్ల పరిధి వరకూ భూమి కంపించవచ్చని, సునామి రావచ్చని వెల్లడించింది. ప్రకంపనలు తీవ్రస్థాయిలో రావడంతో ఈనగర వాసులు ఇళ్లను వదిలి వెళ్లిపోయారు. ఫర్నిచర్ ఊగిపోతూ కిందపడిపోయాయి. వంటపాత్రలు కూడా చెల్లాచెదురయినట్లు చెపుతున్నారు. అనేక గ్లాస్ పాత్రలు ఈ భూకంపం కారణంగా దెబ్బతిన్నట్లు చెపుతున్నారు.


## చికిత్సకోసం వచ్చి డ్యూటీ డాక్టర్‌పై దాడి..నిందితులు పరార్

**ముంబయి, ఆగస్టు 18:** గాయాలతో ఆసుపత్రికి వచ్చిన వ్యక్తికి చికిత్స చేస్తున్న మహిళా వైద్యురాలిపై దాడి జరిగింది. రోగితోపాటు మరో ఐదారుగురు వ్యక్తులు దాడిచేసి డాక్టర్‌ను గాయపరిచారు. ముంబయిలోని సియోన్ ఆసుపత్రిలో ఆదివారం తెల్లవారుజామున ఈ ఘటన చోటు చేసుకుంది. రోగితోసహా అందరూ మద్యం మత్తులో ఉన్నారని, డాక్టర్‌ను తిడుతూ అల్లరిచేసారని ఆసుపత్రి సిబ్బంది తెలిపారు. కోల్‌కత్తా వైద్యురాలిపై హత్యాచారం ఘటననేపథ్యంలో డాక్టర్లకు రక్షణ కరువైందని దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తుండగా ఈఘటన చోటుచేసుకోవడంపై వైద్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముంబయిలోని సియోన్ ఆసుపత్రికి ఆదివారం తెల్లవారు జామున ఒక వ్యక్తిముఖంపై గాయాలతో రక్త మోడుతూ వచ్చాడు. ఆతనితోపాటు ఐదారుగురు వ్యక్తులు తోడుగా వచ్చారు. వారంతా మద్యం మత్తులో ఉన్నారు. వైద్యురాలి కేకలతో సెక్యూరిటీ సిబ్బంది అక్కడికి చేరుకునేలోగా నిందితులు అందరూ పారిపోయారు.

## కమలా హారీస్ నవ్వు భయంకరంగా ఉంటుంది

### రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్

**వాషింగ్టన్, ఆగస్టు 18:** కమలా హారీస్‌పై ట్రంప్ తీవ్రస్థాయిలో వ్యక్తిగత విమర్శలు చేశారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. ఆయన పెన్సిల్వేనియా లోని విల్కేస్ -బారేలో జరిగిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. కమలా న్నైనా చెత్తగా చెబుతారని ట్రంప్ విమర్శించారు. ఆమె మాటల్లోనే అబద్దాలు దొరికిపోతాయని పేర్కొన్నారు. అమెరికాలో ఉద్యోగాలను పెంచడానికి విదేశాలపై టారిఫ్‌లు విధిస్తామన్నారు. కమలా హారిస్ మార్క్సిస్ట్‌పాలసీలను అనుసరిస్తారని ఆమె తండ్రి కూడా మార్క్సిస్ట్ ఎకనామిక్ ప్రొఫెసర్‌రన్నారు. అమెరికా కవలను జో




హారీస్‌పై తీవ్ర స్థాయిలో వ్యక్తిగత విమర్శలు చేశారు. దీంతో పాటు అమెరికాలోని ప్రధాన పత్రికలను కూడా తప్పు పట్టారు. కమలా మారిస్ నవ్వడంపై నిషేధం ఉందని వ్యాఖ్యానించారు. దీంతో ఆమె నోరుమూసుకుని తిరుగుతోందని ఆమె నవ్వాలని తాను కోరుకుంటున్నానని వెటకారంగా పేర్కొన్నారు. టైమ్ మ్యాగజైన్ వద్ద కమలా హారీస్ ఫొటోలే లేవని ఎద్దేవా చేశారు. వారి కళాకారులు మాత్రమే డ్రాయింగ్ వేస్తారన్నారు. కమలా ఏ విషయా బైడెన్-హారీస్ చంపేశారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాను బైడెన్‌కు వ్యతిరేకంగా బరిలోకి దిగానని హఠాత్తుగా ఏమైందో కానీ ఇప్పుడు హారీస్‌పై పోటీ చేస్తున్నారన్నారు. అమెరికాలోని ఏబీసీ సంస్థ ఎన్‌బీసీ,సీబీసీ , సీఎన్ఎన్ కంటే దారుణమైందని ట్రంప్ అభిప్రాయపడ్డారు. ఇక సీఎన్ఎస్ ఊళ్లో రెండో ప్రపంచ యుద్ధం వచ్చినా.. అంతా బాగుగానే ఉందని చెబుతుందన్నారు. ఆ సంస్థ విలేకరిపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేశారు.




# భారత సంతతికి చెందిన ముగ్గురు కుటుంబీకులు మృతి

## అమెరికాలో కారుప్రమాదం

**టెక్సాస్, ఆగస్టు 18:** కారుప్రమాదంలో భారతీయ సంతతికి చెందిన ముగ్గురు ఒకే కుటుంబానికి చెందిన వారు మృతిచెందారు. వారికుటుంబంలోని 14 ఏళ్ల కుమారుడు మాత్రం మృత్యువు నుంచి బయటపడగలిగాడు. 45 ఏళ్ల అరవింద్ మణి ఆతని భార్యప్రదీపా అరవింద్‌లు 17 ఏళ్ల కుమార్తె ఆండ్రిల్ అరవింద్ వీరంతా ఒకే కారులో ప్రయాణిస్తున్నారు. హటాత్తుగా ఉదయం 5.45గంటలకు లాంపాస్ కౌంటీ వద్ద జరిగిన ప్రమాదంతో వీరు ముగ్గురుచనిపోగా కుమారుడు అడ్రియన్ మాత్రం మిగిలాడు. ప్రమాద సమయంలో ఆడ్రియన్ కారులో లేకపోవడమే ఆతడిని రక్షించింది. గోఫండ్‌మీ పేజిని సెటప్‌చేసి ఆ బాలుడిని ఆదుకోవాలన్న విజ్ఞప్తుల మేరకు ఆతడికి సహాయార్థం వెనువెంటనే ఏడు లక్షల డార్లు అందాయి. కుటుంబసభ్యులను పోగొట్టుకున్న ఆండ్రిల్ అరవింద్‌ను ఆదుకోవాలని గోఫండ్‌మీ పేజ్ ఏర్పాటు చేసారు. అందుకు తగినట్లుగానే ఆ బాలుడి సహాయార్థం విరాళాలు కూడా అందాయి. నార్త్ టెక్సాస్‌లో ఉన్న కుమార్తె కళాశాలకు అరవింద్ భార్య ప్రదీప కుమార్తెలు కలిసి వెళుతున్నారు. డల్లాస్ యూనివర్సిటీకి వెళ్లి అక్కడ కంప్యూటర్ సైన్స్ చదివేందుకు కుమార్తెను చేర్పించేందుకు తీసుకెళుతున్నారు. ఈలోపే కారు ప్రమాదం జరిగి మొత్తం అక్కడే ముగ్గురూ చనిపోయారు. కారు అత్యంత వేగంగా అంటే 160 కిలోమీటర్ల వేగంతో వెళుతున్నందున ప్రమాదం జరిగిందని చెపుతున్నారు. తనముందు నుంచే ఆకారు దూసుకువెళ్లిందని ఆప్రాంతానికి చెందిన వాహనదారుడు ఒకరు చెప్పారు. ఒక కాంక్రీటు గోడవైపు దూసుకుని పోవడంతోనే ఈ ప్రమాదం జరిగిందని చెపుతున్నారు.

# తృణమూల్ ఎంపీ క్షమాపణలు



**కొల్‌కత్తా, ఆగస్టు 18:** కోల్‌కతాలో వైద్యురాలిపై హత్యాచార ఘటన గురించి సోషల్‌మీడియా పోస్టు చేస్తూ మృతురాలి పేరు బహిర్గతం చేసినందుకు టీంఎంసీ పార్టీ ఎంపి రచన బెనర్జీ క్షమాపణ చెప్పారు. కోల్‌కతాలోని ఆర్జీ మెడికల్ కళాశాలలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన పై ఆమె ఇటీవల సోషల్ మీడియా షేర్ చేశారు. ఇందులో మృతురాలి పేరును ఆమె బహిర్గతం చేశారు. దీంతో హత్యాచారానికి గురైన అమ్మాయి పేరును ప్రస్తావించినందుకు నెటిజన్లు ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కలకత్తా హైకోర్టు న్యాయవాది సచిన్ బసు ఆమెపై కోర్టులో ఫిర్యాదు దాఖలు చేశారు. ఎంపీ షేర్ చేసిన వీడియోలో బాధితురాలి పేరును పలుమార్లు ప్రస్తావించారని, దీనివల్ల ఆమె కుటుంబం పడుతున్న బాధ మరింత తీవ్రమవుతుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆమె తన తప్పును అంగీకరించి బహిరంగ క్షమాపణలు చెప్పారు. సోషల్ మీడియా నుంచి ఆ వీడియోను డిలీట్ చేసినట్లు పేర్కొన్నారు. 'ఇది కచ్చితంగా నా తప్పే. అలా చేసి ఉండకూడదు. వీడియో తీస్తున్నప్పుడు భావోద్వేగానికి గురయ్యాను. అలా మాట్లాడుతుండగా అనుకోకుండా ఆమె పేరు వచ్చింది. ఇందుకు క్షమాపణలు కోరుతున్నాను అని పేర్కొన్నారు. మరోవైపు ఇదే నేరానికి సంబంధించి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారే ఆరోపణలపై బీజేపీ నేత లాకెట్ ఛటర్జీ, మరో ఇద్దరు ప్రముఖ వైద్యులకు కోర్టుసమన్లు జారీ చేసింది. ఆదివారం లాల్‌బజార్‌లోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో విచారణకు హాజరు కావాలని ఆదేశించింది.

## ఆసుపత్రులకు బాంబు బెదరింపులు

**జైపూర్, ఆగస్టు 18:** రాష్ట్ర రాజధాని జైపూర్ లోని రెండుప్రముఖ ఆసుపత్రులకు బాంబు బెదిరింపుకాల్స్ వచ్చాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఆయా ఆసుపత్రులకు చేరుకున్నారు. బాంబు స్క్వాడ్ తనిఖీలు నిర్వహిస్తోంది. రోగులను ఆసుపత్రినుంచి బయటకు తరలించి



వైద్యసేవలు అందిస్తున్నారు. జైపూర్ లోని సికె బిర్లా, మోనిలెక్ ఆసుపత్రుల్లో బాంబులు ఉన్నాయనే సమాచా రం అందుకోగానే పోలీసు బృందం సంఘటనా స్థలానికిచేరుకుంది. ఆ ఆసుపత్రుల్లో పెద్ద సంఖ్యలో రోగులు, వారి బంధువులున్నారు. దీనితో పోలీసులు రోగులను బయటకు తరలిం చారు. వైద్యులు బయటనే రోగులకు చికిత్సలు అందుతున్నాయి. ఇందుకు సంబంధించి వీడియోలు వైరల్ అయ్యాయి. దేశంలోని వివిధ రాష్ట్రాల్లోని ఆసుపత్రులకు ఇటీవలి కాలంలో బాంబు బెదిరింపు కాల్స్ వస్తున్నాయి. తనిఖీల అనంతరం అవి ఫేక్ అని తేలుతోంది. అయితే ఇలాంటివదంతులవల్ల సామాన్యులు, ఆసుపత్రు ల్లోనిరోగులు తీవ్రఇక్కట్ల పాలవుతున్నారు.



## యుపిలో ఘోర రోడ్డు ప్రమాదం.. 10 మంది మృతి

**లక్నో, ఆగస్టు 18;** ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో 10 మంది మృతి చెందారు. బులంద్‌షహర్ జిల్లాలలో వ్యానును బస్సు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఘటనాస్థలిలోనే పది మంది మృతిచెందగా మరో 27 మందికి గాయాలయ్యాయి. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. అధికారులు పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.

# దేశంలో గంటకు నలుగురిపై అత్యాచారం



## మెజారిటీ ఘటనల్లో అయినా వారే నిందితులు

### పని ప్రాంతాలలో మహిళలకు లోపించిన భద్రత

### మహిళలపై లైంగిక దాడులకు సంబంధించి ఎన్‌సిఆర్‌బి సంచలన నివేదిక

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** కోల్‌కతాలో పిజి వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ఈ ఘటనకు కారకుడైన నిందితుడిని పోలీసులు అరెస్టు చేసినా దేశంలోని అన్ని ప్రాంతాల వైద్యులు తమ ఆందోళనను ఇంకా కొనసాగిస్తూనే వున్నారు. కోల్‌కతాలో పిజి వైద్యురాలిపై జరిగిన దా రుణ ఘటన నేపథ్యంలో దేశ వ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు, హింసలు, వేధింపులకు సంబంధించి జాతీయ నేర గణాంకాల బ్యూరో (ఎన్‌సిఆర్ బి) విడుదల చేసిన ఓ నివేదికలో అనేక సంచలన విషయాలు వెలుగు చూశాయి. ఎన్‌సిఆర్‌బి వెల్లడించిన నివేదిక ప్రకారం దేశంలో ప్రతీ గంటకు నలుగురు మహిళలపై అత్యాచారాలు జరుగుతుండగా ఇందులో అయిన వారు, బాధితులకు బాగా తెలిసిన వారే నిందితులుగా వుంటున్నారు. దీంతోపాటు పనిచేసే ప్రాంతాలలో మహిళలకు భద్రత కరువవుతోంది. దేశంలో 2017 నుంచి 2022 వరకు సగటున ప్రతీరోజు 86 అత్యాచార ఘటనలు జరిగినట్లు ఎన్‌సిఆర్‌బి తన నివేదికలో పేర్కొంది. ఈ లెక్కన ప్రతీ గంటకు నలుగురు మహిళలు అత్యాచారానికి గురవుతున్నారు. ఇక అత్యాచార కేసుల్లో ప్రతీ నాలుగు కేసుల్లో మూడు ఘటనలకు బాధితుల బంధువులు, తెలిసినవారు, స్నేహితులే నిందితులుగా వుంటున్నారు. 2017 నుంచి 2022 మధ్యన ఐదేళ్ల కాలంలో దేశ వ్యాప్తంగా లక్షా 89 అత్యాచార ఘటనలు జరిగినట్లు ఎన్‌సిఆర్‌బి వెల్లడించింది. వీటిలో లక్షా 91 మంది బాధితులు వున్నారు. మొత్తం కేసుల్లో లక్షా 79 ఘటనల్లో నిందితులు బాధితులకు తెలిసిన వారు లేదా స్నేహితు లు, బంధువులుగా వున్నారని పోలీసు గణాంకాలు చెబుతున్నాయి. మరో 9670 కేసుల్లో బాధితులకు తెలియని వారు నిందితులుగా వున్నారు. అత్యాచార ఘటనల్లో 60 శాతం కేసుల్లో బాధితుల వయస్సు 18 ఏళ్ల నుంచి 30 ఏళ్ల మధ్య వుందని ఎన్‌సిఆర్‌బి నివేదిక చెబుతోంది. లక్షా 80 వేల కేసుల్లో లక్షా 13 వేల మంది ఈ వయస్సు వారేనని ఎన్‌సిఆర్‌బి పేర్కొంది. మిగతా కేసుల్లో బాధితుల వయస్సు 30 ఏళ్లకంటే ఎక్కువగా వుందని ఎన్‌సిఆర్‌బి తెలిపింది. నిత్యం జరిగే 86 అత్యాచార ఘటనల్లో 52 మంది బాధితులు 18 ఏళ్ల నుంచి 30 ఏళ్ల లోపు వారే కావడం గమనార్హం.

**పని ప్రదేశాలలో మహిళలకు అంతంత మాత్రం భద్రత:** ఇక దేశవ్యాప్తంగా పని ప్రదేశాలలో మహిళలకు భద్రత అంతంత మాత్రంగానే వుందని ఎన్‌సిఆర్‌బి తన నివేదికలో పేర్కొంది. విదేశాలతో పోలిస్తే భారత్‌లో పని ప్ర దేశాలలో భద్రత కొంత మెరుగ్గానే వున్నా వేధింపుల కేసులు మాత్రం కొంత ఎక్కువగానే వున్నట్లు ఎన్‌సిఆర్‌బి చెబుతోంది. ప్రతీ రోజు ఒక మహిళ ఈ తరహా సమస్యను ఎదుర్కొంటున్నట్లు ఎన్‌సిఆర్‌బి వెల్లడించింది. 2014 నుంచి 2022 మధ్య పనిచేసే ప్రాంతాలలో మహిళలపై జరిగే వేధింపులకు సంబంధించి మొత్తం మీద 4231 కేసులు నమోదు కాగా వీటిపై విచారణ చేబట్టిన పోలీసులు నిందితులను అరెస్టు చేసినా వేధింపులు మాత్రం ఆగడం లేదు. ఇక పనిచేసే ప్రాంతాలలో యజమానులు లేదా సహచర ఉద్యోగుల చేత లైంగిక దాడులకు గురైన మహిళల సంఖ్య కూడా ఎక్కువగానే వుంది. 2014 నుంచి 2016 వరకు ఎన్‌సిఆర్‌బి సేకరించిన వివరాల ప్రకారం పని చేసే ప్రాంతాలలో యజమానులు లేదా సహచర ఉద్యోగులు 1795మంది మహిళలపై అత్యాచారాలకు పాల్పడ్డారు.

## ప్రభుత్వ కెమికల్ ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లమో ట్రైనీ జాబ్‌కు నియామక ప్రక్రియ

మధురవాడ, ఆగస్టు 18, ప్రభాతవర్త

ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, శిక్షణ మంత్రిత్వ శాఖలోని సాంకేతిక విద్యాశాఖ ఆదేశాల మేరకు విశాఖ నందు గల ప్రభుత్వ కెమికల్ ఇంజనీరింగ్ కళశాల నందు ప్రముఖ గ్లోబల్ సంస్థ అయిన ఆటోలివ్ ఈనెల 20వ తేదీ ఉదయం 9.30గంటలకు డిప్లమో ట్రైనీ జాబ్‌కు నియామక ప్రక్రియ -2024ను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలియపరిచారు. ఉద్యోగార్ధులు 2022, 2023, 2024సంవత్సరంలో మెకానికల్ ఎలక్ట్రికల్ ఆటోమొబైల్ ఇన్స్ట్రుమెంటేషన్ లేదా ఎలక్ట్రానిక్స్ విభాగాలలో డిప్లమో ఇన్ ఇంజినీరింద్ పట్టా పొందిన వారై ఉండాలతని ఈ ప్రక్రయిలో ఎన్నికైన ఉద్యోగార్ధులు సంవత్సరానిక ఇ 2.36లక్షల ప్యాకేజ్‌తో చెన్నైలో ఉన్ని కాంచీపురంలో ఉద్యోగం చేయడానికి సిద్ధంగా ఉండాలని ఆటోలివ్ సంస్థ ప్రకటించింది ఈ నియామక ప్రక్రియకు ఇంతకుముందు రిజిస్ట్రేషన్ ప్రాసెస్ కంప్లీట్ చేయని వాళ్ళు కూడా పాల్గొనవచ్చని ఆటో లివ్ సంస్థ ప్రకటించింది ఈ సదవకాశాన్ని అర్హతగల అభ్యర్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ విజ్ఞప్తి చేశారు.

## బ్రీత్‌ఫ్రీ మాన్‌సూన్ యాత్రలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న సిప్లా

### కన్సల్టెంట్ పల్మోనాలజిస్ట్ డా.సుధీర్ తాలే

విశాఖపట్నం, ఆగస్టు 18, ప్రభాతవార్త

మండుతున్న వేడి నుంచి వర్షాకాలం చాలా ఉపశమనాన్ని కలిగిస్తుంది అయితే ఇది శ్వాసకోశ ఆరోగ్యానికి ముఖ్యమైన సవాళ్లను కూడా కలిగిస్తుంది. పెరిగిన ఆర్ద్రత తేమ ఊపరితిత్తుల పరిస్థితులను మరింత తీవ్రతరం చేస్తాయి. సంవత్సరంలో ఈ సమయంలో ముందస్తు జాగ్రత్త చర్యలు చాలా కీలకం దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రోయాక్టివ్ పేషెంట్ కేర్‌కు నిరంత నిబద్ధతకు అనుగుణంగా సిప్లా సమగ్ర పేషెంట్ సపోర్ట్ ఇనిషియేటివ్ బ్రీత్‌ఫ్రీ తన మాన్‌సూన్ యాత్రను ప్రారంబించింది. డా.సుధీర్ తాలే కన్సల్టెంట్ పల్మోనాలజిస్ట్ ఈ విషయంపై మాట్లాడుతూ ఋతుపనాలు అధిక తేమ బూజు చల్లని గాలి వైరల్ ఇన్ఫెక్షన్ల ఎక్కువ ప్రమాదంతో సహా అనేక ట్రిగ్గర్‌లను తెస్తుంది. ఈకారకాలు ఆ వ్యక్తి యొక్క శ్వాసకోశ ఆరోగ్యంపై ప్రభావం చూపినప్పటికీ అవి గణీయమైన సవాళ్లను కలిగిస్తాయి బూజు ధూళి పురుగుల వంటి తేమతో కూడిన వాతావరణంలో వృద్ధి చెందే అలెర్జీ కారకాలుముందుగా ఉననశ్వాసకోశ పరిస్థితులతో బాధపడుతున్న వ్యక్తులకు అలెర్జీ ప్రతిచర్యలకుదారితీయవచ్చు ఉబ్బసం సిఒపిడి లక్షణాలను తీవ్రతరం చేయవచ్చు అని థండర్ స్టార్మ్ స్టార్మ్ ఆస్తమా అని పిలుస్తారు. బ్రీత్‌ఫ్రీ మాన్‌సూన్ యాత్రవంటి కార్యక్రమాలు స్క్రీనింగ్‌తో పాటు వ్యాధి నిర్వహణపై కౌన్సెలింగ్ సరైన పరికర పద్ధతులు చికిత్సను పాటించడాన్ని నొక్కి చెప్పడంలో కీలకం.

## మల్టీప్లేస్ హైపర్ బారిక్ ఆక్సిజన్ దెరఫీ సెంటర్ ఆక్సిక్యూర్ ప్రారంభం



విశాఖపట్నం, ఆగస్టు 18, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటి మల్టీప్లేస్ హైపర్ బారిక్ ఆక్సిజన్ ధెరఫీ (హెచ్‌బీఓటీ) సెంటర్ ఆక్సిక్యూర్ ఆదివారం ప్రారంబంమైంది. హెచ్ ఓ టి ధెరపీ ట్రామాటిక్ బ్రెయిన్ గాయం డయాబెటిక్, న్యూరోపతి, రేడియేషన్ ప్రేరిత గాయలను నయం చేయడానికి ఈకేంద్రం సరసమైన ధరలో సేవలను అందిస్తుందని ఆక్సిక్యూర్ వ్యవస్థాపకుడు డా.శ్యామ్ పేరి పేర్కొన్నారు. ఇదీ జీవన శైలికి సంబందించిన సమస్యలను పరిష్కరించడంలోను, వయస్సుతో వచ్చే సమస్యలను నివారిచడంలో ఎంతో ఉపయోగకరమైనది హెచ్‌బీఓటీ సేవలు విశాఖ వాసులకు అందుబాటులో లేక ఇప్పటి వరకు ప్రజలు ముంబై బెంగళూరు వంటి నగరాలకు వెళ్లాల్సి వస్తోంది. ఎన్ఆర్ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డీన్ డా. పీ వీ సుధాకర్ మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్ డా. మురళీకృష్ణ నేషనల్ రీసెర్చి డెవలప్మెంట్ కార్పొరేషన్కు చెందిన డాక్టర్ బీకె సాహూ, ఏఐయెనుయూ ఎండీ డాక్టర్ రవీంధ్రవర్మ ఈ కేంద్రాన్ని ప్రారంభించారు.

## జెసిఐ అచీవర్స్ ఆధ్వర్యంలో అవార్డు ఓరియేంటేషన్ సెమినార్

విశాఖపట్నం, ఆగస్టు 18, ప్రభాతవార్త



విశాఖ నగరంలో రాక్‌డేల్ హోటల్లో జెసిఐ విశాఖ ఆచీవర్స్ ఆద్వర్యంలో అవార్డు ఓరియేంటేషన్ సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖ జోన్ ప్రెసిడెంట్ సురేష్ గొంప ముఖ్య అతిథిగా హాజరై ప్రారంబించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా జెసిఐ విశాఖ చాప్టర్ పరిదిలో పనిచేస్తున్న పలు సంఘాల ప్రతినిధుల సేవలను ఏ విధంగా గుర్తించాలి?అవార్డులను ఎలా ఎంపిక చేయాలనే విషయాన్ని సభ్యులకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతోనే ఏర్పాటు చేశామన్నారు. మేనేజ్మెంట్ జెడ్ డి రూప సిరిపూరి మాట్లాడుతూ జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ప్రస్తుతం ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతుందని అయితే ఆయా పనులను ప్రజలకు వివరించడంతో పాటు అవార్డులు అందుకునే స్థాయికి ఏ విధంగా తీసుకువెళ్లాలి అనే అంశంపై జెసిఐ అచీవర్స్ ప్రెసిడెంట్ దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో శిక్షణ అందించడం చాలా మంచి విషయమన్నారు. ఈసందర్భంగా జెసిఐ వైస్ ప్రెసిడెంట్ అనురాధ్‌సిస్టలా, జోనల్ చైర్‌ఖపర్సన్ సింధూర తాడి,ప్రాజెక్ట్ డైరెక్టర్ సోమశేఖర్ రంజిత్‌షా డా.షీటల్ మదన్, ఉమా, శ్రీదేవి, విజయకిరణ్, పర్వీన్ చంద్రశేఖర్ ప్రాజెక్టు చైర్మన్ ప్రేరణ మదాన్ తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ ఎండి, సీఈఓగా సలీ ఎస్ నాయర్

విశాఖపట్నం, ఆగస్టు 18, ప్రభాతవార్త

ప్రసిద్ధ పాత ప్రైవేట్ రంగ బ్యాంకులలో ఒకటైన తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ (టిఎంబి) తమ నూతన మేనేజింగ్ డైరెక్టర్ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా సలీఎస్ నాయర్‌ను నియమించినట్లు వెల్లడించింది. ఆయన బ్యాంకులో చేరిన నాటి నుంచి 3సంవత్సరాల పాటు ఆయన ఈ విధులను నిర్వర్తించనున్నారు. తన నియామకంపై సలీ మాట్లాడుతూ తమిళనాడ్ మర్కంటైల్ బ్యాంక్‌కి అత్యంత కీలకమైన సమయంలో ఈ బాధ్యతలను నిర్వర్తిస్తుండటం ఒక గౌరవంగా భావిస్తున్నాను. బ్యాంక్ వ్యూహాత్మక ప్రాధాన్యతనలను ముందుకు నడిపించడానికి బోర్డు మేనేజ్మెంట్ బృందం ఉద్యోగులందరితో కలిసి పనిచేయడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. అని అన్నారు. సలీ తనతో పాటు టిఎంబికి నిరూపితమైన ట్రాక్ రికార్డును తీసుకువచ్చారు. ఈ నియామకానికి ముందు ఆయన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలో డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్&చీఫ్ క్రెడిట్ ఆఫీసర్‌గా పనిచేశారు. ఆస్సెట్ ఎల్లాక్సిన్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్ అయిన సలీ, అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ప్రొబేషనరీ ఆఫీసర్‌గా చేరి తన బ్యాంకింగ్ వృత్తిని ప్రారంభించారు.

## అవయవదానం - ప్రాణదానం పై అవగాహన

### డా.కుప్పిలి సురేష్‌బాబు



మధురవాడ, ఆగస్టు 18, ప్రభాతవార్త

మరణం తర్వాత కూడా మనం జీవించే అవకాశం కేవలం అవయ వదానం ద్వారానే మాత్రమే సాధ్యపడుతుంది. దానాల్లోకెల్లా గొప్పదానం ఏదైనా ఉందంటే అది అవయవదానం మాత్రమే. తోటి వారి ప్రాణాల్ని నిలబెట్టడం ఒక గొప్ప కార్యక్రమం ఒక మహాదానం అందుకున్న వైద్యుని సాక్షాత్తూ భగవంతునితో పోలుస్తారు. అయితే కేవలం వైద్యుడే కాక సామాన్యులు సైతం మానవత్వంతో ఆలోచించి మరణం అంచున ఉన్నవారికి కూడా మరో జీవితాన్ని అవయవ దానం ద్వారా ప్రసాదించవచ్చును. ఆధునిక వైద్యం అభివృద్ధి వలన అవయవాలను మార్పి ప్రాణాలు నిలబెట్టగల సామర్థ్యం మన వైద్యులకు ఉంది కానీ దీని మీద ఎన్నో అపోహలు, అనుమానాలు మూఢనమ్మకాలు మతపరమైన విశ్వాసాలు, వలన మనిషి చనిపోయాక తన శరీరంలో అవయవాలు మట్టిలో కలిసి పోవడం లేదా దహనం చేసి బూడిదవడం జరుగుతుంది. చాలా మందిలో అవయవదానం ద్వారా అంగాన్ని స్వీకరిస్తే అది సహజ సూత్రానికి ప్రకృతికి విరుద్ధం అని దానితో లాభం కంటే నష్టమే ఎక్కువ అని అభిప్రాయం ఉంది. అన్ని హాస్పిటల్లో కూడా కొన్ని చట్టపరమైన నిబంధనలు పాటించాలి. బ్రతికి ఉండగానే రక్తసంబంధీకులకు ఇవ్వవలసి వస్తే మాత్రం ప్రభుత్వ అనుమతి తప్పనిసరి మరణానం తరం తన అవయవాలను దానంచేయను సమ్మతించే వారు అందుకు తగిన హామీ పత్రం హాస్పిటల్ లేదా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే జీవన్‌దాన్ సంస్థల్లో పేరు నమోదు చేసుకోవాలి. హామీ ఇచ్చిన వ్యక్తి మరణానంతరం కుటుంబ సభ్యులకు తెలియజేయాలి. ప్రమాదవశాత్తు బ్రెయిన్ డెత్ అయిన వ్యుడు మెదడులు ఎలక్ట్రికల్ యాక్టివిటీ రక్తప్రసరణ పూర్తిగా నిలిచి పోవును శరీరంలో ఇతర అవయవాలు దెబ్బ తినకుండా వెంటిలేటర్ వంటి పరికరాల సహాయంతో పనిచేయించవచ్చును కనుక ఆయా అవయవాలను ఎక్కువగా ఉపయోగపడతాయి. శరీరం అవయవాలు పనిచేస్తాయి కనుక తగినంత సమయం కూడా లభించి ఆ అవయవాలను కాపాడుకోవడానికి అవకాశం ఉంటుంది. జరిగిపోయిన ఆ వ్యక్తి సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటే ఆ ఒక్కరి అవయవదానం వలన దాదాపు ఎనిమిది మందికి జీవితం ప్రసాదిస్తుంది. ఒక వ్యక్తి ఇంకొకరికి ప్రాణం పోసే అవకాశం రావడం అంటే మామూలు విషయం కాదు కాబట్టి సరైన సమయంలో ఉన్నతంగా ఆలోచించి అవయవ దానం చేసి చనిపోయిన వారికి కూడా జీవిత మిచ్చి బతికించే వచ్చును. ప్రపంచ దేశాల్లో భారత దేశము ఈ అవయవదానంలో అతి దిగువన ఉంది ఈ అవయవ దానం చేసేవారు. కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి అవి ఏమనగా సరైన పోషకాహారం విశ్రాంతి వ్యాయామం ధూమపానం మద్యపానం చేయకూడదు వైద్యుల సూచనలు తప్పనిసరిగా పాటించాలి పై విధంగా ప్రజల్లో అవగాహన కొరకు సమాజసేవలో భాగంగా డిఏంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా కన్వీనర్ సామాజిక ప్రజా వైద్యులు డాక్టర్ కుప్పిలి సురేష్‌బాబు వివరంగా ఈ అవయవదానంపై వివరించారు.

## సెబీ వద్ద డిఆర్‌హెచ్‌పి దాఖలు చేసిన కల్పతరు లిమిటెడ్

విశాఖపట్నం, ఆగస్టు 18, ప్రభాతవార్త

కల్పతరు లిమిటెడ్ తమ డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్‌ని మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా వద్ద దాఖలు చేసింది. కల్పతరు లిమిటెడ్ మహారాష్ట్రలోని ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ లో ఒక ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ కంపెనీ పబ్లిక్ ఆఫర్‌లో భాగంగా రూ. 15,900మిలియన్ల వరకు తాజా ఇష్యూ ఉంటుంది. ఇష్యూద్వారా వచ్చే నికర ఆదాయాన్ని కంపెనీ, తమ అనుబంధ సంస్థలు పొందే కొన్ని రుణాలను పూర్తిగా లేదా పాక్షికంగా తిరిగి చెల్లింపు ముందస్తు చెల్లింపు కోసం సాధారణ కార్పొరేట్ ప్రయోజనాలకు కోసం ఉపయోగించాలని కంపెనీ ప్రతిపాదిస్తుంది ఐసిఐసిఐ సెక్యూరిటీస్ లిమిటెడ్‌జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, నోమురా ఫైనాన్షియల్ అడ్వైజరీ అండ్ సెక్యూరిటీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా ఉన్నాయి.


## రానున్న రోజుల్లో ఏజన్సీవాసులకు చేరువకానున్న రైలు ప్రయాణం

### బిజెపి - అల్లూరి జిల్లా విలీన మండలాలు కలుపుతూ 174 కిలోమీటర్ల కొత్త రైల్వేలైను - ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



కూనవరం, ఆగస్టు 18, ప్రభాతవార్త:

ఏజన్సీ ప్రాంతంలో రానున్న రోజుల్లో రైలు ప్రయాణం చేరువ కానుంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం కొత్త రైల్వే లైన్ల నిర్మాణంలో భాగంగా 8 రైల్వే ప్రాజెక్టులను ఆమోదించిన సంగతి తెల్సిందే. వీటిలో భాగంగా మల్కన్‌గిరి (ఒరిస్సా)-పాండురంగాపురం వయా భద్రాచలం మీదుగా కొత్త రైల్వేలైన్ ఆమోదించడం జరిగింది. విలీన మండలాలను కలుపుతూ 174 కిలోమీటర్ల రైల్వేలైన్ మంజూరు కావడం జరిగింది. అల్లూరి జిల్లా విలీన మండలాలైన చింతూరు, కూనవరం, ఎట పాక, మండలాల గుండా తెలంగాణాలోని భద్రాచలంను కలుపుతూ పాండురంగాపురం వరకు ఈ కొత్త రైల్వే లైన్ నిర్మాణం జరుగనున్నదని బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం రోజున మండలంలోని పెదార్కూర్ గ్రామాల్లో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి నోముల రామారావుల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతానికి రైల్వే లైన్ కావడం ద్వారా ఈ ప్రాంత ప్రజలు ఆర్థికాభివృద్ధిని సాధిస్తారన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు, నిరుద్యోగులకు మేలు, ఉపాధి సౌకర్యాలు కల్గుతాయని వారు అన్నారు. అలాగే బొగ్గు, ఇనప ఖనిజం, స్టీలు, సిమెంటు, రవాణా చేసేందుకు ఉపయోగపడుతుంది. 2030-31 నాటికి రైల్వేలైన్ పనులు పూర్తి కాగలవని కేంద్ర రైల్వేశాఖ అంటుందని బిజెపి నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నోముల సత్యనారాయణ, బిచ్చడి నారాయణ, పూనెం సురేష్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైల్వే శాఖా మంత్రి వైష్ణవ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.




## ఉద్యానవన శాఖ ద్వారా సాగునీటి పైపులు కోసం గిరిజనులు దరకాస్తులు చేసుకోండి

### ఏఓ రమేష్‌నాయుడు

రాజవొమ్మంగి, అగష్టు 18, ప్రభాతవార్త

ఉద్యానవన శాఖ ద్వారా సబ్సిడీపై వ్యవసాయ సాగులో సాగునీటి కోసం అవసరమైన పైపులు, స్ప్రింక్లర్లుకు గిరిజన కొండరెడ్డి తెగకు చెందిన రైతులు తమ అర్జీలను సచివాలయాల వ్యవసాయశాఖ సహాయకులు ఇవ్వాలని మండల వ్యవసాయాధికారి పెరవలి రమేష్‌నాయుడు తెలిపారు. రైతు పాస్ పొటోలు, ఒన్‌బి అడంగులు, పట్టా, బ్యాంకు ఖాతా, కులధ్రువీకరణ పత్రాల జిరాక్సు కాపీలతో దరకాస్తులను నింపి అందించాలన్నారు. ఆన్‌లైన్ ఎస్టీ కులధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా ఉండాలన్నారు.

## జెడ్డంగిలో ఉపాధిహామీ సామాజిక తనిఖీ గ్రామసభ



రాజవొమ్మంగి, అగష్టు 18, ప్రభాతవార్త

ఆదివారం జెడ్డంగి గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అద్యక్షతన ఉపాధిహామీ సామాజిక తనిఖీ గ్రామసభను నిర్వహించారు. పంచాయతీలో 579 జాబ్‌కార్డులు ఉండగా, వారిలో 481 మంది పనులకు వస్తున్నారన్నారు. 47 పనులకు 34, 896 పనిదినాలను పని జరిగిందనిడిఆర్పీ శ్రీను తెలిపారు. ఉపాధిహామీ పనులతో ఉపయోగకర మని ఎస్సార్పీ కె.వి.రమణ అన్నారు. చింత, మామిడి వనాలను కూడా పెంచాలన్నారు.ఉపాధిహామీ పనులను సొంతపనులుగా చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, జెఇ శ్రీనివాసరావు. టి.ఏ దుర్గాశ్రీను, ఫీల్డ్‌అసిస్టెంట్ కోపూరి మల్లేశ్వరరావు, తెడ్ల రాంబాబు, పంచాయతీ కార్యదర్శి పావని, సచివాలయ ఉద్యోగులుఆనంద్‌కుమార్, కె.లోవప్రసన్న, రమణ, నాగమణి, ప్రవీణ్‌కుమార్, వియస్‌ఏ గెమ్మెల మహేష్, ఉపాధిహామీ వేతనదారులు పాల్గొన్నారు.

## కలకత్తా మెడికల్ విద్యార్ధిని చంపిన వారిని కఠినంగా శిక్షించాలంటూ ర్యాలీ : మానవహారం

రాజవొమ్మంగి, అగష్టు 18, ప్రభాతవార్త



కలకత్తా మెడికల్ కళాశాలలో చదువుతున్న ట్రైనీ విద్యార్ధి వైద్యసేవల్లో ఉండగా, చంపిన ఘటనకు కారకులయిన వారిని కఠినంగా శిక్షించాలని, న్యాయం చేయాలంటూ రాజవొమ్మంగిలో పిహెచ్‌సి వైద్యులు డా.సుష్మ, డా.సరోజ్ ముఖర్జీలు ఆద్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పిహెచ్‌సి నుండి మెయిన్‌రోడ్డు మీదుగా గాంధీబొమ్మసెంటర్ నుండి అల్లూరి జంక్షన్‌కు ర్యాలీ చేరి అక్కడ మానవహారాన్ని చేసారు. నోసేఫ్టీ, నో డ్యూటీ, వైద్య సిబ్బందికి ప్రభుత్వరక్షణ కలిగించాలని, బాధ్యురాలను న్యాయం చేయాలని నినాదాలు చేసారు. ఈకార్యక్రమంలో డా.సుష్మ, డా.సరోజ్ ముఖర్జీ, హెచ్‌విలు, ఎఎన్ఎమ్‌లే, యం.యల్.హెచ్‌పిలు, స్టాప్‌నర్స్‌లు, 104,సిబ్బంది, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## పాఠశాల సంక్షేమానికి కృషి చేస్తాం : ఏ.మల్లేశ్వరరావు, పి.అనూష



రాజవొమ్మంగి, అగష్టు 18, ప్రభాతవార్త

జెడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల సంక్షేమంతో బాటు అభివృద్ధికి కృషి చేస్తామని నూతన విద్యాకమిటీ చైర్మన్ అడపా మల్లేశ్వరరావు, వైస్‌చైర్మన్ పిప్పల అనూష అన్నారు. విద్యాకమిటీ ఎన్నికలు ప్రశాంతంగా ఏకగ్రీవంగా జరిగాయని ప్రధానోపాధ్యాయులు రాజు అన్నారు.బడిబయట పిల్లలు లేకుండా అందరూ ప్రభుత్వ పాఠశాలలో చదివేలా చూస్తామని ప్రతిజ్ఞను కమిటీ సభ్యులు అందరూ చేసారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, చెరుకుంపాలెం సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, పెద్దలు గణజాల తాతారావు, వాశంశెట్టి గంగాధర్, శింగిరెడ్డి రవి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, గురుజు ప్రతాప్, సిఆర్పీ చవలసతీష్, విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### కమిటీల చైర్మన్లు వీరే

రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలురు ఆశ్రమోన్నత పాఠశాల చైర్మన్‌గా కొడెం అప్పన్నబాబు, వైస్‌చైర్మన్‌లోతా సన్యాసిరావు, బాలికోన్నతఆశ్రమపాఠశాల చైర్మన్‌గా జె.కుమారి, వైస్ చైర్మన్‌గా ఏ. సత్యవేణి, అమీనాబాద్ బాలికోన్నత ఆశ్రమపాఠశాల చైర్మన్ కొప్పు కుమారి, వైస్ చైర్మన్‌గాజర్తా లోవ లక్ష్మి, వాతంగి ఆశ్రమ పాఠశాల చైర్మన్‌గా పీరు వెంకటదుర్గ, వైస్‌చైర్మన్‌గా అన్నిక నూకరత్నంలను ఎన్నుకున్నారు. లోదొడ్డి ఆశ్రమ పాఠశాల చైర్మన్‌గా సాధనాలలోవకుమారి, వైస్‌చైర్మన్‌గా పొత్తూరి దుర్గ, బోర్నగూడెం ఆశ్రమోన్నత పాఠశాల చైర్మన్‌గా వీరకోట సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్‌గాపి. సత్యనారాయణ రెడ్డి,సింగంపల్లి బాలికోన్నత ఆశ్రమపాఠశాల చైర్మన్‌గా కె.రామలక్ష్మి,వైస్‌చైర్మన్‌గా పి.సత్యవతి ఎన్నికయ్యారు.

## సెబీ వద్ద డి ఆర్ హెచ్ పి ధాఖలు చేసిన స్మార్ట్‌వర్క్స్ కోవర్కింగ్ స్పేసెస్

ఆరిలోవ, ఆగస్టు 18, ప్రభాతవార్త

స్మార్ట్‌వర్క్స్ కోవర్కింగ్ స్పేసెస్ తమ డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్‌ని మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా సెబీ వద్ద దాఖలు చేసింది. ఆఫీస్ ఎక్స్పీరియన్స్, మేనేజ్డ్ క్యాంపస్ ఫ్లాట్ ఫారం, స్మార్ట్‌వర్క్స్ మార్చి 31, 2024 నాటికి మొత్తం స్టాక్ పరంగా, బెంచ్‌మార్క్ చేయబడిన సంస్థలలో అతిపెద్ద క్యాంపస్ ఆపరేటర్ గా కంపెనీ నిలిచిందని సిబిఆర్‌ఈ నివేదిక. ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ ద్వారా నిధులను సేకరించాలని సంస్థ యోచిస్తోంది. ఈక్విటీ పేర్ల తాజా ఇష్యూతో కలిపి రూ.5,500 మిలియన్, ఆఫర్ ఫర్ సేల్‌లో భాగంగా 6,759,480 వరకు ఈక్విటీ షేర్‌లను అందుబాటులో ఉంచారు. ఈ ఇష్యూ ద్వారా వచ్చిన మొత్తాలను కంపెనీ అంచనా వేసిన రుణాల మొత్తం రూ. 1400 మిలియన్లను మొత్తం లేదా పాక్షికంగా తిరిగి చెల్లింపు/ ముందస్తు కోసం నికర ఆదాయాలను నిధుల కోసం ఉపయోగించాలని కంపెనీ ప్రతిపాదించింది. దీనిలో పాటుగా కొత్త సెంటర్‌లలో ఫిట్-అవుట్‌ల కోసం, కొత్త సెంటర్‌ల సెక్యూరిటీ డిపాజిట్ల కోసం రూ.2,823 మిలియన్ల బ్యాలెన్స్ మొత్తం సాధారణ కార్పొరేట్ ప్రయోజనాలకు వినియోగించనుంది.

## ఐపిఒ కోసం డి ఆర్ హెచ్ పి దాఖలు చేసిన ఈ కామ్ ఎక్స్‌ప్రెస్

ఆరిలోవ, ఆగస్టు 18, ప్రభాతవార్త

2024 ఆర్థిక సంవత్సరం నాటికి భారతదేశం యొక్క ఏకైక ప్యూర్-ప్లే బి2సి ఇ-కామర్స్ లాజిస్టిక్స్ సొల్యూషన్స్ ప్రదాత, ఈ కామ్ ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ ఈ కామ్ ఎక్స్‌ప్రెస్, భారతదేశ వ్యాప్తంగా 27వేలు పిన్ కోడ్‌లను కవర్ చేస్తుంది. ఇది మార్చి 31 2024 నాటికి 317 (సార్టింగ్ హబ్‌లు, ప్రాసెసింగ్ సెంటర్‌లు, రిటర్న్ సెంటర్‌లు, ఫుల్ ఫిల్మెంట్ కేంద్రాలు), 3,421 డెలివరీ సెంటర్‌లు నెట్‌వర్క్ కలిగి ఉంది. ఈ కామ్ ఎక్స్‌ప్రెస్ ఈక్విట్ షేర్ల పరిమాణం మొత్తం రూ. 26వేల మిలియన్ వరకు ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్‌ల ద్వారా నిధులను సేకరించడానికి మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ)కి దాని డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ దాఖాలు చేసింది. ఆ ఆఫర్‌లో రూ.12, 845 మిలియన్ల వరకు ఈ ఇంవటీ షేర్‌ల తాజా ఇష్యూ రూ.13,155 మిలియన్ల వరకు షేర్‌హోల్డర్‌ల వాటా విక్రయాలు ఉంటాయి. రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ ద్వారా జారీ చేసే ఈ ఈక్విటీ షేర్లను బిఎస్‌ఈసి నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, కోటక్ మహీంద్రా క్యాపిటల్ కంపెనీ, యుబిఎస్ సెక్యూరిటీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా ఉన్నాయి.

## లాలం కాంస్య విగ్రహ ఆవిష్కరణ

7వ పేజీ తరువాయి..

అదృష్టమని పేర్కొన్నారు. భాస్కరరావు భౌతికంగా లేకపోయినా అభిమానుల గుండెల్లో ఎప్పటికీ చిరంజీవేనన్నారు. భాస్కరరావు చేసిన సేవలను ఎంపీ సీఎం రమేష్ కొనియాడారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, జెడ్పీ మాజీ చైర్మన్ లాలం భవానీ కోరాడ రాజబాబు తదితరులు పాల్గొన్నారు.





## హైకోర్టు న్యాయమూర్తి జిల్లా కలెక్టర్, సీపీ మర్యాద పూర్వక భేటీ

విశాఖపట్నం ఆగస్టు 18, ప్రభాతవార్త

జిల్లా పర్యటన నిమిత్తం ఆదివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి రవినాథ్ తిల్హారి నగరానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తితో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, పోలీసుకమిషనర్ శంఖబ్రత్ భాగ్చీ మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. స్థానిక గ్రీన్ పార్కు హోటల్లో ఆయన్ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయ స్వాగతం పలికారు. ముందు విశాఖపట్నం జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ హైకోర్టు న్యామూర్తిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఆత్మీయ స్వాగతం పలికారు. అంతక ముందు విశాఖపట్నం జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ హైకోర్టు న్యాయమూర్తిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈసందర్భంగా వారంతా హైకోర్టు న్యాయమూర్తితో కాసేపు ఆత్మీయంగా మాట్లాడారు.

## దోషుల్ని కఠినంగా శిక్షించాలి

### వైద్యులకు రక్షణ కల్పించాలి - డాక్టర్ హత్యను ఖండిస్తూ బీచ్ రోడ్డులో భారీ ర్యాలీ

విశాఖపట్నం, ఆగస్టు 18, ప్రభాతవార్త

ఇటీవల పశ్చిమ బెంగాలోని కోల్‌కత్తాలో దారుణంగా అత్యాచారం అనంతరం హత్యకు గురైన జూనియర్ డాక్టర్ సంఘటనను ఖండిస్తూ బీచ్ రోడ్డలో వైద్యులు నినదించారు. ఆదివారం ఉదయం బీచ్ రోడ్డులోని వైఎంసీఏ నుంచి కాళీమాత ఆలయం వరకు వైద్యులు భారీగా ర్యాలీ చేశారు. ఆంధ్ర మెడికల్ కాలేజ్ జూనియర్ డాక్టర్ల పిలుపు మేరకు నగరంలోని అన్ని ఆసుపత్రుల వైద్యులు మెడికల్ సిబ్బంది నల్లని మాస్కులు ధరించి భారీగా ర్యాలీకి తరలివచ్చారు. నిందితులను కఠినంగా శిక్షించాలని హత్యకు గురైన జూనియర్ డాక్టర్ కేసులో న్యాయం చేయాలని వారంతా ప్లకార్డులు, బ్యానర్లను పట్టుకొని ర్యాలీలో పాల్గొన్న ఆల్ ఇండియా ఓబీసీ జనరల్ సెక్రటరీ డాక్టర్ శివ శంకర్ దాదాయ్, జ్యోతి బాబు ఫూలే ఆలిండియా ఓబీసీ అసోసియేషన్ ప్రెసిడెంట్ పోతల ప్రసాద్ నాయుడు సంయుక్తంగా మిడియాతో మాట్లాడుతూ జూనియర్ డాక్టర్ హత్య కేసులో పలు విషయాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకొని వైద్యులకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే సంఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భారీ ర్యాలీలో ఆంధ్రమెడికల్ కళాశాల వైద్య విద్యార్థిని విద్యార్థులతో పాటు, ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## స్టీల్‌ప్లాంట్‌కు కస్తాయినా ఊపిరి నిలిచింది

విశాఖపట్నం, ఆగస్టు 18, ప్రభాతవార్త

విశాఖ స్టీల్ ప్లాంట్ కు కాస్తయినా ఊపిరి నిలిచింది రేండేళ్లగా పెండింగ్‌లో ఉన్న విజయనగరం జిల్లా గర్భాం మాంగనీస్ ఖనిజం గనులు లీజును పొడిగిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. లీజు విషయాన్ని ఉక్కు అధికారుల సంఘం (సీ)పలుమార్లు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లింది. లీజు పొడిగిస్తామని నేతలు హామీ ఇచ్చినా కార్యరూపం దాల్చేందుకు సమయం పట్టింది అధికారులు కార్మికులు ఉద్యోగుల వరస విజ్ఞప్తుల లేఖలు కారణంగా తాజాగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై సీ అభినందించి.వర్కింగ్ క్యాపిటల్ లేక, కోకింగ్ కోల్ కొనుగోలు చేయలేక, ఉత్పత్తి పూర్తిస్థాయిలో నిర్వహించలేకపోతున్న విషయాన్ని కూడా ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్లడంతోనే ఇది సాధ్యమైందని సీ అధికారులు ఓ ప్రకనటలో తెలిపారు.

### పోరాట కమిటీ అభినందనలు:

గర్భాం పరిధిలోని సరిపల్లి ఇసుక, మాంగనీస్ మైన్స్ లీజుల్ని రెన్యూవల్ చేసినందుకు విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలు కూటమి ప్రభుత్వాన్ని ఓ ప్రకటనలో అబినందించింది. తాము చేసిన పోరాటాల వల్లే ఇది సాధ్యమైందని కమిటీ సభ్యులు వరసాల శ్రీనివాసరావు అభిప్రాయపడ్డారు. ఈ లీజులు పొడిగింపుతో ప్లాంట్‌కు పునరుత్తేజం కలిగినట్టేనని ప్లాంట్ ఇప్పటికే ప్రమాదకరమైన పరిస్థితుల్లో ఉందని, నెల రోజుల క్రితం కేంద్ర మంత్రి ఇచ్చిన హామీలు సైతం అమలు కాలేదని సీఎం కేంద్రంతో చర్చించిన తర్వాతనైనా ఫలితాలోస్తాయనే ఆశ ఉంటుందని వరసాల ఒక ప్రకటనలో తెలిపారు.

## పిల్లలకు ఔషధాలు విక్రయిస్తే కఠిన చర్యలకు ఆదేశాలు



### ఎపిఎస్‌సిపిసిఆర్‌సి కమిషన్

జగదాంబ, ఆగస్టు 18, ప్రభాతవార్త

పిల్లలకు మత్తు ఔషధాలు విక్రయించే ఎంతటి వారినైనా ఉపేక్షించకుండాకఠిన చర్యలు చేపట్టేలా రాష్ట్ర ప్రభుత్వానికి విశాఖజిల్లా డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అధికారులకు వివిధ సిఫారసు చేసేందుకు నిర్విరామ డేగ కళ్ళతో పర్యవేక్షణ జరుపుతున్నట్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు, సభ్యులు గొండుసీతారాం పేర్కొన్నారు. సూర్యాబాగ్ జివిఎంసి జోన్ 4 కార్యాలయ సెమినార్ హాల్లో శనివారం (ఎపిఎస్సీపిసిఆర్), విశాఖ జిల్లా డ్రగ్ అడ్మినిస్ట్రేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో బాలలకు మత్తు ఔషధాల నియంత్రణలో జిల్లా మందుల దుకానాల యజమానులతో అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.విజ యకుమార్ అధ్యక్షతవహించారు. ఈకార్యక్రమంలో ఎపిఎస్‌సిపిసిఆర్ చైర్మన్ కేసలి అప్పారావు,సభ్యుడు గొండుసీతారాం మాట్లాడుతూ పెద్దలు తోడు లేకుండా, అలాగే వైద్యుల సిఫార్సు చీటీలు లేకుండా వచ్చే పిల్లలకు కోరెక్స్‌వంటి దగ్గుమందులు, ఆల్ప్రాజోలం0.25,0.5 ఎంజి బెంజోడియా జెపినిస్, దయా జెపం, నైట్రా జెపం, ఆల్ప్రెక్స్ తదితర ఔషధాలేకాకుండా మత్తు ఇంజక్షన్లు అమ్మకం చట్టవిరుద్ధం అన్నారు. ఇటువంటి అమ్మకాలు జరుపుతున్న షాపుల యజమానులపై చట్టప్రకార చర్యలతోపాటు క్రిమినల్ చర్యలు చేపట్టేందుకు తమ కమిషన్ సిద్దంగా ఉందన్నారు.రాష్ట్రంలోను, కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల సూచనలతో బాలలకు మత్తుపదార్థాలు,ఔషధాలను దూరం చేసి ఉజ్వల భవిష్యత్‌కు నాంది పలికే ఏకైక లక్ష్యంతో ఎపిఎస్సీపిసిఆర్ రాష్ట్ర వ్యాప్తంగా అని జిల్లాల్లో ఇటుంటి అవగాహన సదస్సు లు, సమావేశాలు, కళాజాతాలు నిర్వహించేలా సమాయత్తమవుతున్నట్టు కేసలి అప్పారావు, సీతారాంలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జయదేవి, జిల్లా బాలల సంరక్షణ అధికారి లక్ష్మీ, జిల్లా చైల్డ్ వెల్ఫేర్‌కమిటీ సభ్యురాలు మంద రజని, డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ఇన్‌స్పెక్టర్లు ఎం.శ్రీని వాసరావు (సేల్స్), వి.అభిప్రియారావు, కూనకళ్యాణి, విశాఖ నగరానికి చెందిన సుమారు రెండు వందల మంది డ్రగ్గిస్ట్, కెమిస్టులు పాల్గొన్నారు.

## నేడు రక్షాబంధన్

విశాఖపట్నం ఆగస్టు 18, ప్రభాతవార్త

తోడపుట్టిన సోదరికి జీవితాంతం కష్ట సుఖాల్లో తోడుంటానని సోదరుడు ఇచ్చే అభయమే రక్షాబంధన్. తరాలుమారినా, యుగాలు గడిచినా వన్నె తరగనిది రక్షాబంధన్, అలాంటి పర్వదినమైన రాఖీ పౌర్ణమిని తెలుగురాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా ఎంతో వైభవంగా జరుపుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే రాఖీ పౌర్ణమి శోభ కనిపిస్తోంది. ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా ఐదు రూపాయల నుంచి మూడు వేల వరకు అందంగా తీర్చిదిద్దిన రాఖీలు వినియోగదారుల్ని ఆకట్టుకుంటున్నాయి. అక్కాతమ్ముళ్ల అన్నాచెల్లెళ్ల ప్రేమ అనురాగం, ఆప్యాయతకు ప్రతీకగా జరుపుకునే పండుగ రక్షాబంధన్ తోడపుట్టిన వారు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశిస్తూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కాంక్షిస్తూ తోబుట్టువైన సోదరి సోదరుని చేతి మనికట్టుకు కట్టే రాఖీ ఎంతో విలువైనది.రాఖీ కట్టే సోదరిని సంతోషపెట్టేలా తోచిన మేరకు కానుకలు ఇస్తుంటారు.

## ఆధ్యాత్మికతపై విశేషసేవలందిస్తున్న రాజశేఖర్‌కు ఘన సత్కారం

జగదాంబ, ఆగస్టు 18, ప్రభాతవార్త



గాంధీనగర్ మామిడి తోటలో గల శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో నాట్యపరిమళ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమి వ్యవస్థాపకురాలు కెపి లిపికారెడ్డి, వై.బాలగణేష్‌ల ఆధ్వర్యంలో అస్టోత్తర శత సంగీత నృత్యార్చన కార్యక్రమంలో భాగంగా 35వ ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మహానగర విశాఖలో 35 సంవత్సరాలకు పైగా ఆధ్యాత్మికంగా విశేషమైన సేవలు అందించడమే కాకుండా మా సంస్థ చేపట్టే కార్యక్రమాల్లో పాల్గొని సభికులకు సాంప్రదాయ కళల యొక్క ప్రాముఖ్యతను దేవాలయాల వైభవాన్ని తన మృదు మధుర వచనాలతో అందరికి తెలియచేస్తున్నందుకు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్‌ని అతిధుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో ముఖ్యఅతిధి టి.సందీప్, గౌరవ తిధి స్టీల్‌ప్లాంట్ డిప్యూటీ జనరల మేనేజర్ బివి సూర్యం, కె.సత్యనారాయణరెడ్డి, ఆలయ ప్రధానార్చకులు వెంకటరమణాచార్యులు, ఆలయ కమిటి సభ్యులు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## విశాఖనగరం కళలకు నిలయం

### ఎమ్మెల్యే వంశీకృష్ణశ్రీనివాస్

జగదాంబ, ఆగస్టు 18, ప్రభాతవార్త

విజయమాధవి సేవా సాంస్కృతిక అకాడమి, నేషనల్ లెవెల్ డాన్స్, మ్యూజిక్ ఫెస్టివల్-9ను ఈనెల 18వ తేదీ ఆదివారం సాయంత్రం మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో స్నేహాంజలి ఆర్ట్స్ అసోసియేషన్ ఘనంగా నిర్వహించింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విశాఖ సౌత్‌నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణశ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ విశాఖ కళలకు నిలయమని, నగరంలో అనేక మంది కళాకారులుండడం కూడా నగరానికి శోభను తెస్తుందన్నారు. మరో అతిథి డాక్టర్ పసుమర్తి వెంకటరమణారావు, గౌరవ అతిధిగా బద్రి కూర్మరావు పాల్గొంటారని తెలిపారు. వీరితోపాటు సినీ నటి రాగిని, సుమన్‌శ్రీలు ప్రత్యేక అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

వార్త


సోమవారం, 19 ఆగస్టు, 2024





## ఘనంగా శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి తిరువీధి మహోత్సవం





# దోషుల్ని కఠినంగా శిక్షించాలి




వైద్యులకు రక్షణ కల్పించాలి
-డాక్టర్ హత్యను ఖండిస్తూ బీచ్ రోడ్డులో భారీ ర్యాలీ

6లో

# విశాఖలో రెండు ఏటిఎంలను కొల్లగొట్టిన చోరులు





పెందుర్తి, తగరపువలస ప్రాంతాల్లో ఘటనలు
-కారులో వచ్చి రూ.36లక్షల నగదు దోచుకెళ్లిన దుండగులు
-ఘటనా స్థలాలను పరిశీలించిన సీపీ శంఖబ్రత

9లో

# లాలం కాంస్య విగ్రహ ఆవిష్కరణ

## పాల్గొన్న గంటా, సీఎం రమేష్



రాంబిల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు స్వర్గీయ లాలం భాస్కరరావు కాంస్య విగ్రహాన్ని ఆయన స్వగ్రామం లాలం కోడూరు గ్రామంలో భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ఆదివారం ఆవిష్కరించారు. భాస్కరరావుతో తనకున్న అనుబంధాన్ని గంటా శ్రీనివాసరావు ఈసందర్భంగా గుర్తు చేసుకున్నారు. స్నేహానికి భాస్కరరావు మారు పేరని, ఆయనతో స్నేహం మిగతా 6లో

# విశాఖ అందాలు వర్ణనాతీతం

సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జె.కె.మహేశ్వరి -కుటుంబ సభ్యులతో కలిసి కైలాసగిరి, తెలుగు మ్యూజియం



9లో

# స్టీల్‌ప్లాంట్‌కు కాస్తయినా ఊపిరి నిలిచింది

గర్బాం లీజును పొడిగిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు

6లో



# పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ చిత్తూరు జెసిగా బదిలి





8లో

పాడేరు సబ్ కలెక్టర్ ప్రకార్ జైన్ నియామకం
-పీఓ ఇన్‌చార్జి బాధ్యతలు జైన్‌కే అప్పగింత

# డిఎస్పీలకు స్థాన చలనం

పోలీస్ హెడ్ క్వార్టర్స్‌కు నార్త్ ఏసీపీ సునీల్
శ్రీకాకుళం ఎస్.డి.పి.ఓ.కు విశాఖ మహిళా పీఎస్ ఏసిపి వివేకానంద





8లో

# తాగునీటికి తప్పని ఇక్కట్లు



సమస్యల వలయంలో గిరిజన గ్రామాలు

9లో

# నేడు రక్షాబంధన్



అన్నాచెల్లెల అనుబంధం
జన్మజన్మల సంబంధం
-తెలుగు రాష్ట్రాల్లో రాఖీపౌర్ణమి శోభ
-దుకాణాల వద్ద మహిళామణుల సందడి

6లో

# జివిఎంసిలో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

## జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్



విశాఖపట్నం, ఆగస్టు, 18, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయాలలో నేడు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" నిర్వహించనున్నట్లు జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు.నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజనీరింగ్ మొదలగు విభాగాలకు సంబంధించిన సమస్యలపై నగర ప్రజలు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని తెలిపారు. నగర ప్రజలకు ఒక ప్రకటన ద్వారా వారు తెలిపారు.

## పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్

# చిత్తూరు జెసిగా బదిలీ

### పాడేరు సబ్ కలెక్టర్ ప్రకార్ జైన్ నియామకం: పీఓ ఇంచార్జి భాధ్యతలు జైన్ కే అప్పగింత:

పాడేరు, ఆగస్టు, 18, ప్రభాతవార్త



పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిగా విధులు నిర్వహిస్తున్న వి.అభిషేక్ ను చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసారు.పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిగా ఇంకా ఎవరిని నియమించలేదు.ఐతే పాడేరు సబ్ కలెక్టర్ గా విధులు నిర్వహించిన ధాత్రిరెడ్డి నీ ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ గా నియమించడంతో గత నెలలో ఖాళీ అయిన పాడేరు సబ్ కలెక్టర్ పోస్ట్ లో తెనాలి సబ్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఐ ఎ ఎస్ 2021 బ్యాచ్ చెందిన ప్రకార్ జైన్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.అంతే కాకుండా పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అదనపు ఇంచార్జి భాధ్యతలను పాడేరు సబ్ కలెక్టర్ గా నియమితులైన ప్రకార్ జైన్ అప్పగిస్తూ ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు. పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి గా విధులు నిర్వహిస్తున్న వి.అభిషేక్ 2019 ఐఎఎస్ బ్యాచ్ కు చెందిన అధికారి.వి.అభిషేక్ ను పాడేరు సబ్ కలెక్టర్ గా ప్రభుత్వం నియమించగా సబ్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తూ ఏజెన్సీలో హైవే రోడ్డు నిర్మాణానికి కావలసిన భూములు సేకరణ చేపట్టి భూములు కోల్పోయిన బాధిత గిరిజనులకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందించటంలో తన వంతుగా కృషి చేసారు. అలాగే దీర్ఘకాలికంగా నులకొని ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు నేరుగా గిరిజన గ్రామాల్లో సబ్ కలక్టర్ అభిషేక్ వెళ్లి గ్రామ సభలు నిర్వహించి ఇరువర్గాలను ఒప్పించి అక్కడ భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తూ వచ్చారు.పాడేరు సబ్ కలెక్టర్ గా ఏడాదిన్నర కు పైగా విధులు నిర్వహిస్తున్న అభిషేక్ ను పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అభిషేక్ నియమించగా తనదైన శైలిలో పాలన కొనసాగుతున్న పీ ఓ అభిషేక్ ను చిత్తూరు జాయింట్ కలెక్టర్ గా ప్రభుత్వం నియమించింది.పాడేరు సబ్ కలెక్టర్ గా ఐటీడీఎ ప్రాజెక్టు అధికారిగా మూడున్నర ఏళు ్లగా పీఓ అభిషేక్ మన్యానికి సేవలందిస్తూ వచ్చారు.

## పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు అపూర్వ కలయిక



ఆనందపురం, ఆగస్టు, 18, ప్రభాతవార్త

ఆనందపురం హైస్కూల్లో 2012- 13 విద్యా సంవత్సరంలో చదివిన విద్యార్థులు ఆదివారం అదే పాఠశాలలో కలుసుకొని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అప్పటి ప్రధానోపాధ్యాయులు రుత్తల సన్యాసిరావు , ప్రస్తుత ప్రధాన ఉపాధ్యాయులు కె రామకృష్ణ పట్నాయక్ , ఉపాధ్యాయులు అప్పటి పూర్వ విద్యార్థులు పాల్గొని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ అభివృద్ధితోపాటు సమాజ సేవలో భాగస్వాములు కావాలన్నారు. తల్లిదండ్రులను గురువులను గౌరవంతో పాటు సమాజ సేవ పట్ల తమ బాధ్యత తెలుసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు రాణి, చతపతి ,రాంప్రసాద్, జాన్ రబ్బీ పూర్వ విద్యార్థులు జయరాం, మధు ,ముడసల శ్రీను ,రాజు ,రాజేష్, ప్రసాద్, ఈశ్వరరావు, తదితరుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.

## మట్టి గణపతిపై ప్రజల్లో అవగాహన ర్యాలీ

అనకాపల్లి, ఆగస్టు, 18, ప్రభాతవార్త



మట్టి గణపతి కి జై అనే ప్రచార కార్యక్రమం ఆదివారం అనకాపల్లి ప్రధాన రహదారులలో వినాయక ఉత్సవ సామూహిక నిమజ్జనోత్సవ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు చైర్మన్ ఆడారి కుమారస్వామి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కమిటీ సభ్యులు, మహిళలతో మట్టి గణపతిని పూజించండి గణపతి కృపకు పాత్రులు కండి.. పర్యావరణాన్ని పరిరక్షించండి ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను విడనాడండి అంటూ నినాదాలు చేశారు. చిన్న నాలుగు రోడ్ల జంక్షన్ నుంచి ప్రధాన రహదారుల గుండా ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ సెప్టెంబర్ 7వ తేదీన జరిగే వినాయక చవితికి మీ ఇంటిలో, మీ వీధులలో మట్టితో చేసినటువంటి గణపతులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించండి అని అన్నారు. సెప్టెంబర్ 5వ తేదీ వరకు రకరకాల ప్రాంతాల్లో ఈ మట్టి గణపతి ప్రచార కార్యక్రమాలు చేపడతామన తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు కడిమిశెట్టి రాజు, పి సోమశేఖర్ పట్నాయక్, దాడి బుజ్జి, పెంటకోట వరప్రసాద్ ,కర్రి భరత్, తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం నుంచి యథావిధిగా వినతుల స్వీకరణ

### జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి, ఆగస్టు, 18, ప్రభాతవార్త

ఈ నెల 19వ తేదీ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్.) ద్వారా వినతుల స్వీకరణ కార్యక్రమం యథావిధిగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ హాలులో అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉండి ప్రజల నుంచి సమస్యలకు సంబంధించిన వినతులు తీసుకుంటారని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆదివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆమె సూచించారు.

## వెల్త్ మాట్రిక్స్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎంపీ సీఎం రమేష్



అనకాపల్లి, ఆగస్టు, 18, ప్రభాతవార్త

స్థానిక రింగ్ రోడ్డు లో ఆదివారం వెల్త్ మాట్రిక్స్ నూతన కార్యాలయాన్ని ఎంపీ సి.యం రమేష్ ప్రారంభించారు. నూతనంగా ఏర్పాటు చేసిన వెల్త్ మాట్రిక్స్ పోర్ట్ఫోలియో మేనేజ్మెంట్ కంపెనీ ప్రతినిధులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దాడి రత్నాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరికి సంస్థ యాజమాన్యం ఘనంగా స్వాగతం పలికారు. ఈ నూతన వ్యాపారం ఎంతో అభివృద్ధి చెంది మరిన్ని కార్యాలయాలను ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు.

## ఉక్కు దీక్షలకు కార్పొరేటర్ వంశీ రెడ్డి సంఘీభావం




గాజువాక, ఆగస్టు, 18, ప్రభాతవార్త

ఉక్కు దీక్షలకు 74వ వార్డ్ కార్పొరేటర్ వంశీ రెడ్డి సంఘీభావం తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం పోరాట కమిటీ ఆధ్వర్యంలో చేస్తున్న ఉక్కు దీక్షలు ఆదివారం తో 1284 రోజులు చేరుకున్నాయి. ఉక్కు శ్రామిక ( టీఎన్టీయూసీ ) సంఘ ప్రధాన కార్యదర్శి బొడ్డు పైడిరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జీవీఎంసీ 74వ కార్పొరేటర్ తిప్పల వంశి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయకుండా ప్రభుత్వ రంగంలోనే కొనసాగిస్తామని కేంద్రం స్పష్టమైన హామీని ప్రకటన చేయాలన్నారు. సుమారు 32 మంది ప్రాణత్యాగాలతో ఏర్పడిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని చూడడం అన్యాయమన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను నమ్ముకుని 16 వేల కుటుంబాలు ఆధారపడ్డాయని,విశాఖ స్టీల్ ప్లాంట్ ను సెయిల్ లో విలీనం చేస్తేనే న్యాయం జరుగుతుందని తక్షణమే విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డి. ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, ఎన్ రామారావు, ఇంటెక్ యూనియన్ అధ్యక్షులు నీరుకొండ రామచంద్రరావు, వరసాల శ్రీనివాసరావు, కే పరంధామయ్య, 66 వ వార్డ్ కార్పొరేటర్ మహమ్మద్ ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు

# బీజేపీ నేత కెఎన్ఆర్ వినతి

గాజువాక, ఆగస్టు, 18, ప్రభాతవార్త



ఆటోనగర్ ఎమ్.ఎస్.ఎం.ఈ రాష్ట్ర కార్యాలయ నూతన భవనం వెంటనే ప్రారంభించాలని ,డైరెక్టరును నియమించాలని కోరుతూ విజయనగరంలో రాష్ట్ర ఎంఎస్ఎంఇ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనువాస్ కి బిజెపి ఎంపి జీవీఎల్ నరసింహారావు సమక్షంలో గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగ కేఎన్ఆర్ మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ఇరవై కోట్లు నిధులు కేటాయించి,మధ్య,చిన్న,సూక్ష్మ తరహా పరిశ్రమల శాఖ రాష్ట్ర కార్యాలయాన్ని నిర్మించి రెండు సంవత్సరాలు పూర్తయిందని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన ప్రాంభించ లేదని అన్నారు. కూటమి ప్రభుత్వం ఆద్వర్యంలో వెంటనే ప్రారంభించి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. దీనిపై మంత్రి శ్రీనివాస్ సానుకూలంగా స్పందించారని త్వరలో సియం చంద్రబాబు, కేంద్రమంత్రి, విశాఖ ఎంపి శ్రీభరత్ , గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావుతో మాట్లాడి సమస్య పరిస్కారిస్తానని హామీ ఇచ్చారని అన్నారు. కార్యక్రమంలో కొత్తగాజువాక మండల అధ్యక్షులు గూటూరు శంకరరావు , ఉక్కునగరం మండల అధ్యక్షులు పి.నాగేశ్వరావు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా ఎన్నికైన బొత్స సత్యనారాయణకు అభినందనల వెల్లువ



గాజువాక, ఆగస్టు, 18, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైయస్ఆర్ సిపి ఉత్తరాంధ్ర సీనియర్ నాయకులు మాజీ మంత్రివర్యులు బొత్స సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయిన సందర్భంగా ఆదివారం జిల్లా వైఎస్ఆర్సిపి కార్యదర్శి ప్రగడ వేణుబాబు ఆధ్వర్యంలో వారి స్వగృహంలో,మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, బోండా గోవిందరాజులు, దాసరి అప్పుడు, ప్రగడ రాము, బుల్లెట్ రమణ, మార్పు ధనంజి, సబ్బవరపు ఈశ్వరరావు, ఎస్ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## శాపంగా మారిన సెల్ ఫోన్ టవర్ గోతులు మృత్యువాత పడుతున్న మూగజీవులు

### గుత్తేదారుల నిర్వాకంతో నష్టపోతున్న రైతులు - చర్యలు చేపట్టాలంటూ డిమాండ్

గూడెం కొత్తవీధి, ఆగస్టు,18, ప్రభాతవార్త



మండలంలో సెల్ టవర్ నిర్మాణాల కోసం చేపట్టిన గోతులు మూగజీవుల పాలిట శాపంగా మారాయి. గుత్తేదారుల నిర్వాకంతో గోతులు పూడ్చకపోవడంతో ఈ దుస్థితి నెలకొందని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఆదివారం రాత్రి ఊబ పొలం గ్రామానికి చెందిన కొర్ర బొజ్జన్న అనే రైతు దుక్కిటెద్దులు సెల్ టవర్ గోతులలో ఇరుక్కుని మృత్యువాత పడ్డాయి. వ్యవసాయం మీద ఆధారపడి జీవనం సాగించే తమకు దుక్కిటెద్దులే జీవనాధారమని వాటిని కోల్పోవడంతో వీధిన పడ్డామని లబోదిబోమంటు బోరున విలపించారు.గుత్తేదారుల నిర్లక్ష్యం రైతుల పాలిట శాపంగా మారాయని గుత్తేదారులపై అధికారులు చర్యలు చేపట్టి తమకు నష్టపరిహారం ఇప్పించాలని కన్నీటి పర్యంతమయ్యారు. విషయం తెలిసిన వెంటనే ఘటన స్థలానికి రింతాడ ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్ చేరుకొని రైతుకు ధైర్యాన్ని కల్పించాడు. దుక్కిటెద్దుల మృతితో జీవనాధారం కోల్పోయిన రైతుకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

# డీఎస్పీలకు స్థాన చలనం

### పోలీస్ హెడ్ క్వార్టర్స్ కు నార్త్ ఏసిపీ సునీల్ - శ్రీకాకుళం ఏస్.డి.పి.ఓ కు విశాఖ మహిళా పిఎస్ ఏసిపి వివేకానంద



విశాఖ క్రైమ్, ఆగస్టు, 18, ప్రభాతవార్త

ఏపీ రాష్ట్రవ్యాప్తంగా 10మంది డీఎస్పీల ను బదిలీ చేస్తూ ప్రభుత్వంఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల అనేకఆరోవణలెదుర్కొన్న విశాఖనార్త్ ఏసీపీ బి. సునీల్ నుపోలీస్ హెడ్ క్వార్టర్స్ రిపోర్ట్ చేయ్యాలని ఆదేశించింది.విశాఖమహిళా పోలీస్ స్టేషన్ఏసీపీగా పని చేస్తున్న సీహెచ్వివేకానందను శ్రీకాకుళండీఎస్పీగా బదిలీ చేశారు.ఆయన స్థానంలో సీఐడీలోడీఎస్పీగా పని చేస్తున్న సీహెచ్వెంటారావును నియమించారు.శ్రీకాకుళం స్పెషల్ బ్రాంచి డీఎస్పీఎ. త్రినాథరావును విశాఖలోని డీఎస్సార్పీకి, విశాఖడీఎస్పాఆర్పీలో ఉన్న బి.మోహన్రావును కాకినాడలోనిఏపీఎస్పీ థర్డ్ బెటాలియన్ కు, ఇంటెలిజెన్స్ డీఎస్పీఎం.శ్రావణిని అనకాపల్లి డీఎస్పీగా, అనకాపల్లి డీఎస్పీగా ఉన్న ఎస్.అప్పలరాజును పోలీస్ హెడ్క్వార్టర్స్ కు బదిలీ చేశారు.ఏలూరు డీటీసీ డీఎస్పీగా ఉన్నకింజరాపు ప్రభాకర్ ఇప్పటికేవిశాఖ స్పెషల్ బ్రాంచ్ఇన్చార్జి ఏసీపీగావిధులు నిర్వహిస్తుండగాఆయనకు అధికారికబదిలీ ఆర్డర్ ను పంపించింది. అదే విధంగా అనకాపల్లి టీసీకి వెళ్లిన ఎం.శ్రీనివాసరావుకుకూడా అధికారిక ఉత్తర్వులు పంపించారు. హార్బర్ ఏసీపీబి.మోజెస్ పాల్ల కూడా పోలీస్ హెడ్ క్వార్టర్స్ కు పంపించింది. బదిలీ చేసిన 10మందిలో ముగ్గురు డీఎస్పీ లను పోలీస్హెడ్ క్వార్టర్స్ కు పంపించడం విశేషం.

## రాఖీ పౌర్ణమికి దార్ల రవి అద్భుత రూపం




నక్కపల్లి, ఆగస్టు, 18, ప్రభాతవార్త

సూక్ష్మ కళాకారుడు మండలంలోని చిన్న దొడ్డిగల్లుకు చెందిన దార్ల రవి రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆ ప్రతిరూపాన్ని చెక్కపై తయారుచేసి అందర్నీ ఆశ్చర్యాన్ని గురి చేశారు. ఆ ప్రతి బంధకమైన రాఖి పూర్తి రూపాలను ఆ చెక్కలో తయారు చేసేందుకు గంటన్నర పాటు సమయం పట్టిందని రవి తెలిపారు.

## 20 నుంచి ఎఫ్ఎండి ప్రోగ్రాం నిర్వహించాలి

### పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి రాజశ్రీ




దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 18, ప్రభాతవార్త

మండలంలోని 18 పంచాయతీల్లో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి పశువులకు ఎఫ్ఎండి వ్యాక్సిన్ వేయాలని పశుసంవర్ధక శాఖ వైద్య అధికారి రాజశ్రీ అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ పంచాయతీల్లో కూడా ఎఫ్ఎండి వ్యాక్సినేషన్ తప్పకుండా జరగాలని సిబ్బందిని ఆదేశించారు.

## ఎమ్మెల్సీ బొత్సను కలిసిన భాగ్యలక్ష్మి

కొయ్యూరు, ఆగస్టు, 18, ప్రభాతవార్త



వైసిపి తరపున బరిలోకి దిగి, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఏకగ్రీవంగా ఘన విజయం సాధించుకున్న మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ను పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, కొయ్యురు ఎంపీపీ బడుగు రమేష్ బాబు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా తొలుత ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ను అభినందించారు. అటుపై ఏజెన్సీ లో ఉన్న దీర్ఘకాల సమస్యలపై పోరాటం చేయాలని కోరారు. ఏజెన్సీలో దీర్ఘకాలికంగా పేరుకుపోయిన పలు సమస్యలను ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ దృష్టికి తీసుకువచ్చారు.

## వారి కృషి అభినందనీయం ... పసిబిడ్డకు ప్రాణం...!



కొయ్యూరు, ఆగస్టు, 18, ప్రభాతవార్త

వైద్యాధికారి, వైద్య సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకొని చేసిన ప్రత్యేక రాను నిలిచిన అరుదైన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని యు చీడిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తీగల మెట్ట గ్రామానికి చెందిన గర్భిణీ స్త్రీ జానకి ఈ నెల 15 రాత్రి 8 గంటల సమయంలో పురిటి నొప్పులతో బాధపడుతుండగా, ఆశా వర్కర్ తాలూక సోమన్న దగ్గర ఉండి పలక జీడి తీసుకో రాగా, అక్కడి నుండి 108 పై వైరామవరం సిహెచ్ సి కి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో ప్రసవం అయ్యింది. అయితే "పుట్టిన మగ బిడ్డ"కు కడుపు భాగంలో ఇంకా అభివృద్ధి చెందాక పేగులు బయటే ఉండటంతో యు చీడిపాలెం వైద్యాధికారి డాక్టర్ జై ప్రకాష్ నేతృత్వంలో రాత్రి 11 గంటలకు వైరామవరం నుండి కాకినాడ జనరల్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ వైద్యులు వెంటనే సర్జరీ చేసి సకాలంలో తీసుకో రావడంతో బిడ్డ ప్రాణాలు కాపాడగలిగినట్టు తెలిపారు. దీనితో ఆశా వర్కర్ సోమన్న, ఏఎన్ఎం రాజీలను పలువురు అభినందిస్తున్నారు.

## బీచ్ తీరాన గుర్తు తెలియని వ్యక్తి మృతి

భీమునిపట్నం ఆగస్టు, 18, ప్రభాతవార్త



భీమునిపట్నం మండలం నగరపాలెం పంచాయితీ కి చెందిన వి ఆర్ ఓ ఎ.అఖిల్ %ం/శీ% నాగేశ్వరరావు కి కొమ్మాదికి చెందిన దాసరి రఘురాం %ం/శీ% సత్యనారాయణ అనే వ్యక్తి వి ఆర్ ఓ అఖిల్ కి ఫోన్ చేసి ఆదివారం ఉదయం 6:30 %ఋఎ% టైం లో వాకింగ్ కు వెళ్తుండగా బీచ్ రోడ్ సాల్ట్ వాటర్ రెస్టారెంట్ దగ్గర సముద్రం లో నుంచి గుర్తుతెలియని ఒక మృతదేహాన్ని ఒడ్డుకు కొట్టుకు వచ్చి పడి ఉండటం చూసి వి ఆర్ ఓ అఖిల్ కి ఫోన్ చేసి చూసిన విషయాన్ని తెలియజేయడం జరిగింది అఖిల్ వెంటనే స్పందించి భీమునిపట్నం పోలీస్ సిబ్బందికి తెలియజేసారు. ఆ మృతి చెందిన వ్యక్తి నల్లని డ్రాయరు, నలుపు ఎరుపు కలిపి ఉన్న కట్ బనిను ధరించి ఉన్నారు. అతని వయసు సుమారు 30 నుంచి 40 మధ్యలో ఉండవచ్చని అంచనాగా చెప్పారు. వెంటనే పోలీస్ సిబ్బంది ఆ మృతదేహాన్ని భీమిలి గవర్నమెంట్ హాస్పిటల్ మార్చ్రికి తరలించారు. వి.ఆర్.ఓ అఖిల్ ఇచ్చిన దర్యాప్తును భీమిలి ఎస్.ఐ.పైడిరాజు కేసు దర్యాప్తు చేశారు.

## స్కూల్ కమిటీ చైర్మన్‌ను సత్కరించిన "కొప్పిశెట్టి"



నక్కపల్లి, ఆగస్టు, 18, ప్రభాతవార్త

మండలం లోని స్కూల్ కమిటీ చైర్మన్ గా ఎన్నికై సభ్యులను మండలం టీడీపీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఘనంగా సత్కరించారు. సత్కరించిన వారిలో నక్కపల్లి బాలికల హైస్కూల్ చైర్మన్ ఎన్నికైన పెద్దిరెడ్డి రమేష్ తో పాటు దోసలపాడు చైర్మన్ బుద్దాల శ్రీనివాసరావు, అగ్రహారం చైర్మన్ గోనగల శ్రీను, ముకుందరాజుపేట చైర్మన్ వైభోయిన హరి కృష్ణ , గుల్లిపాడు చైర్మన్ గొల్లపల్లి రాజు, చీడిక చైర్మన్ చీడిపల్లి అప్పారావు, చీడిక కొత్తూరు చైర్మన్ వెదుళ్ళ ప్రసాద్ , డొంకాడ చైర్మన్ ప్రగధ వెంకట శ్రీను ,రమణయ్యపేట చైర్మన్ చిన్ని లక్ష్మి ,అమలాపురం చైర్మన్ వంక గోపి ,మూలపర చైర్మన్ ముడుగుల గోవిందు, పాటిమీద చైర్మన్ పెంటకోట రజిని తోపాటు డిఎల్ పురం ఉన్నత పాఠశాలకు చైర్మన్గా ఎన్నికైన దూళి హరిబాబు లను సన్మానించిన వారిలో ఉన్నారు. వెంకటేష్ తో పాటు పాయకరావుపేట నియోజకవర్గం చెందిన లీగల్ సెల్ టిడిపి విభాగ కన్వీనర్ కర్రీ ఆంజనేయులు, టిడిపి నాయకులు వైబోయిన వెంకటరమణ, దార్ల కృష్ణ, ప్రగడ జగదీష్ ,అల్లాడ తాతారావు, సన్యాసిరావు, అద్దూరి లోవరాజు, భూషణం తదితరులు ఉన్నారు.

## మత్తు జోలికి వెళ్లొద్దు.. జీవితం చిత్తు చేసుకోవద్దు

### వారపు సంతలో యువత కు సిఐ, ఎస్ఐల అవగాహన.

కొయ్యూరు, ఆగస్టు, 18, ప్రభాతవార్త



ఏజెన్సీ లో గిరిజన యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసై నిండు జీవితాలను నాశనం చేసుకోవద్దని సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. వెంకటరమణ, మంప ఎస్ ఐ లోకేష్ కుమార్ లు అన్నారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్ద్ ర్ మరియు పాడేరు ఎడిషనల్ ఎస్పీ ధీరజ్ ఆదేశాల మేరకు కొయ్యూరు మండలం భూదారాళ్ల మరియు కొయ్యూరు వారపు సంత లో పలు గ్రామాల ప్రజలు, యువత తో సమావేశం నిర్వహించారు. అనంతరం వారితో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఐ వెంకటరమణ, ఎస్ ఐ లోకేష్ కుమార్ లు వారితో మాట్లాడుతూ... ఏజెన్సీ లో ఇప్పటికి చట్ట వ్యతిరేకమైన గంజాయి పంట పట్ల మార్పు రాలేదని అన్నారు. గత మూడేళ్ళ గా ఈ మండలం లోనే దాదాపు ముప్పై మందికి పైగా గిరి యువత, అక్రమ గంజాయి రవాణా తో అరెస్టు అయి జైలు జీవితం అనుభవిస్తూ దురదుష్టకరమైన సంఘటనలు చూస్తూన్న నేటికీ అదే పనిగా పంట పండించడం, రవాణా లో పాల్గొంటాం మనకపోవటం పై సి ఐ ఈ సమావేశం లో వారిపై ఉపదేశించారు. యువత ప్రధానంగా మత్తు పదార్థాలు దూరంగా ఉండాలని, గ్రామాల్లో పంట నివారణ కు ముందుకు రావాలని వారికీ అవగాహనా కల్పించారు. భవిష్యత్ ను నాశనం చేసే ఈ రవాణా, పంట వేసే అలవాటును ఇప్పటికైన మాను కోవాలని సి ఐ వెంకటరమణ, మంప ఎస్ ఐ లోకేష్ కుమార్ లు వారికీ పిలుపు నిచ్చారు.గంజాయి పంటకు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గ చూపి ఆర్థికంగా అభివృద్ధి చేందాలని తెలిపారు. స్థానిక పోలీసులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు ఆకస్మిక మృతి



కొయ్యూరు, ఆగస్టు, 18, ప్రభాతవార్త

కొయ్యూరు మండలం శరభన్నపాలెం గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ బాలురపాఠశాలలో ఎస్జిటిగా విధులు నిర్వహిస్తున్న కంకిపాటి సత్యనారాయణ (56) ఆదివారం మధ్యాహ్నం ఆకస్మికంగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకు కుమారుడు, కుమార్తె ఉన్నారు మృతుడు కంకిపాటి సత్యనారాయణ స్వగ్రామం మండలంలోని శరభన్నపాలెం. ఈయన మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# నూతిలో దూకి వివాహిత ఆత్మహత్య




విశాఖ క్రైమ్, ఆగస్టు, 18, ప్రభాతవార్త

కంచరపాలెం పరిధిలోని గోకుల్ నగర్ లో ఓ వివాహిత ఆత్మహత్య చేసుకుంది. స్థానికంగా నివాసముంటున్న పాత్రపల్లి రాజేశ్వరి (50) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. ఇదిలా ఉండగా ఆదివారం తెల్లవారుజామున గోకుల్ నగర్ శివారులోని నూతిలో దూకి రాజేశ్వరి ఆత్మహత్య చేసుకుంది. ఇంట్లో ఉండాల్సిన ఆమె కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆమె కోసం వెతకడం ప్రారంభించారు. అయితే ఓ మహిళా మృతదేహం నూతిలో తేలి ఉండడాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ కర్ణములో కుటుంబ సభ్యులు స్థానిక పోలీసులను ఆశ్రయించి రాజేశ్వరి కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు నూతిలో దూకి ఆత్మహత్య చేసుకున్న మహిళా విషయాన్ని వారికి తెలియజేశారు. కుటుంబ సభ్యులు మృతదేహాన్ని రాజేశ్వరిగా గుర్తించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురికి పోలీసులు తరలించారు. ఈమెకు వివాహమై భర్తకు దూరంగా కన్నవారి ఇంట్లో ఉంటున్నట్టు పోలీసులు తెలిపారు. వీరికి పిల్లలు లేరని పోలీసులు చెప్పారు. మృతురాలి సోదరుడు శేఖర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. సిఐ ఎస్ భాస్కరరావు నేతృత్వంలో అదనపు ఎస్ఐ ఆదిరాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## నక్కపల్లి సిఐగా" కుమారస్వామి"



నక్కపల్లి, ఆగస్టు, 18, ప్రభాతవార్త

నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కుమార్ స్వామి నియమితులయ్యారు ఇక్కడ సిఐగా పనిచేస్తున్న అంబటి విజయ్ కుమార్ శ్రీకాకుళం జిల్లా టెక్కలికి బదిలీ అయ్యారు. కుమారస్వామి గతంలో ఈ ప్రాంతంలో ఎస్. రాయవరం ఎస్సైగా పనిచేసిన అనుభవాలు ఉన్నాయి జిల్లా పోలీస్ కేంద్రంలో పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వస్తున్నారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన అంబటి విజయకుమార్ విధి నిర్వహణలో ఉత్తమ అధికారిగా ఈ ప్రాంత ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్నారు.

# కిటకిటలాడిన పర్యటక ప్రాంతాలు



దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 18, ప్రభాతవార్త

ప్రముఖ పర్యాటక కేంద్రం చాపరాయి జలపాతం వద్ద ఆదివారం,సోమవారాల్లో సెలవు దినాలు కావడంతో రెండు రోజులు సెలవు దినాలు కావడంతో మైదాన ప్రాంతలు నుంచి చాపరాయి జలపాతాలు తిలకించేందుకు పెద్ద సంఖ్యల్లో తరలివచ్చారు. జలపాతం తిలకించిన పర్యటకులు జలపాతం లో స్నానాలు చేస్తూ ఎంతో ఉల్లాసంగా గడుపుతూ సెల్ఫీలు, ఫోటోలు తీసుకుంటూ కుటుంబ సమేతంగా ఎంతో ఉల్లాసంగా గడుపుతున్నారు. చిన్నారులు ఆటపాటలతో గడుపుతున్నారు. చాపరాయిలో వచ్చిన పర్యాటకులు బ్యాంబు చికెన్,కవ్వ పుల్లలు మంచి గిరాకి, వచ్చిన పర్యటకులు వీటిని తినకుండా ఎవరు వెళ్లే పరిస్థితి లేదని చిరు వ్యాపారాలు అంటున్నారు. ఏదేమైనా శని, ఆదివారాల్లో సందడి నెలా ఉంటుంది దీంతో చాపరాయి లు సందడి వాతావరణం నెలకొంది.

## 200 మందికి ఉచిత నేత్ర వైద్య శిబిరంలో పరీక్షలు

అరకులోయ, ఆగస్టు, 18, ప్రభాతవార్త



అరకులోయ సిబిఎం చర్చి వద్ద ఆదివారం జరిగిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో 200 మందికి కంటి వైద్యులు పరీక్షలు నిర్వహించారు . ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి బాబురావు , గౌరవ అధ్యక్షులు బి ఆనంద్ రావు నేత్రత్వంలో జరిగిన ఈ శిబిరంలో విశాఖకు చెందిన శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్ వైద్యాధికారుల పాల్గొని ఉచితంగా 200 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ఉచిత నేత్ర వైద్య శిబిరం సాయంత్రం వరకు కొనసాగింది. శంకర్ ఫౌండేషన్ మేనేజర్ ఎం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శిబిరంలో పరీక్షలు నిర్వహించారు.

# అంతర్ జిల్లా పాత నేరస్తుడు అరెస్ట్

### రూ.7.5లక్షల విలువైన బంగారం స్వాధీనం

### మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన క్రైమ్ డీసీపీ వెంకటరత్నం

విశాఖ క్రైమ్, ఆగస్టు, 18, ప్రభాతవార్త




రాత్రి వేళల్లో ఇళ్ల చోరీలకు పాల్పడిన అంతర్ జిల్లా పాత నేరస్తుడిని పోలీసులు అరెస్టు చేశారు..ఆదివారం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో క్రైమ్ డిసిపి వెంకటరత్నం వివరాలను తెలియజేశారు..గొల్లిపాటిరఘురాం అనే వ్యక్తి కంచరపాలెం పోలీసులకు ఇచ్చినఫిర్యాదు మేరకు సీపీ డాక్టర్ శంఖబ్రత బగ్చీ ఆదేశాలతోక్రైం డీసీపీ వెంకటరత్నం, జోన్-1 క్రైం ఏసీపీ ఎ.వెంకటరావు, జోన్-2 ఏసీపీ సీహెచ్ శ్యామలరావు,వెస్ట్ క్రైం సీఐ ఎన్. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సీసీఎస్ సిబ్బంది రంగంలోకి దిగారు. పి.చంద్రశేఖర్ (ఏఎస్ఐ990), జీవీస్సే రెడ్డితన సిబ్బందితో కలిసి సంఘటన స్థలంలోని వేలిముద్రలఆధారంగా దొంగల్ని గుర్తించే పనిలో పడ్డారు. ఈ నేపథ్యంలో షీలానగర్ అడ్డిరోడ్లో ఉంటున్న బాలబోయిన రమేష్, రఘు అనే వ్యక్తితో కలిసి నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. గతంలో రమేష్కుటుంబం,ఒంగోలు, విజయవాడ, విశాఖ తదితర ప్రాంతాల్లో చిన్ననాటి నుంచే జైలు జీవితం అనుభవించి నేరాలకు పాల్పడుతున్నాడని ప్రాథమికంగా తేలింది. కృష్ణా జిల్లాకు చెందిన రమేష్, రఘురాం ఇద్దరూ ఈ కేసులోనిందితులేనని ఆదివారం ఏర్పాటు చేసిన మీడియాసమావేశంలో %ఇఱ% వెంకటరత్నం వెల్లడించారు. రమేష్పోలీసు చేసి బంగారాన్ని తెస్తుంటే రఘురాం వాటినిమార్కెట్లో అమ్ముతుంటాడని తెలిపారు. వచ్చిన సొమ్ముతో జలా అనుభవిస్తూ ఆడుతున్నారన్నారు. ఈ సందర్భంగా నిందితుల నుంచిబంగారు ఆభరణాలతో పాటు ఓ ద్విచక్ర వాహనాన్నిస్వాధీనం చేసుకున్నామన్నారు. విశాఖలోనూ రమేష్పట్టులు విడిల్నాడని, 77గ్రాముల బంగారం స్వాధీనంచేసుకున్నామన్నారు. దొంగతనాల పట్ల నగర ప్రజలుఅప్రమత్తంగా ఉండాలని కోరారు.

# తాగునీటికి తప్పని ఇక్కట్లు..

## సమస్యల వలయంలో గిరిజన గ్రామాలు

గూడెం కొత్తవీధి, ఆగస్టు,18, ప్రభాతవార్త



మండలంలో మారుమూల గ్రామాలలో కనీస మౌలిక సదుపాయాలు లేక గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దారకొండ పంచాయితీ చిన్న గంగవరం గ్రామంలో మంచినీటి కష్టాలు వెంటాడుతున్నాయి. ఉపయోగంలోకి ఒక కోళాయి ఉండడంతో గ్రామస్తులు చాలీచాలని నీటితో ఇబ్బంది పడుతున్నారు. వర్షాకాలంలో నీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామంటే ఎండాకాలంలో త్రాగునీటి సమస్య మరింత తీవ్రతరమయ్యే అవకాశాలు ఉంటాయని అధికారులు తమ గ్రామంలో త్రాగునీటి సమస్యపై దృష్టి సారించి గ్రామంలో నీటి సౌకర్యం కల్పించాలని కోరారు.కనీస మౌలిక సదుపాయాలు నోచుకోలేక అనేక గ్రామాల ప్రజలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని అధికారులు మారుమూల గ్రామాలపై దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు.

# యువతే టిడిపికి పట్టుకొమ్మలు...!

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు ...



భీమునిపట్నం ఆగస్టు, 18, ప్రభాతవార్త

తెలుగుదేశం ఆవిర్భావం నుండి నేటివరకు పార్టీ అభివృద్ధికి విశేషకృషి చేస్తూ కల్మషం లేని రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ గా యువత ప్రధాన భూమిక పోషిస్తుందని భీమిలి జోన్ 3 వ వార్డు అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. తెలుగు యువత ఉపాధ్యక్షులు సత్తరవు శివ జన్మదినం సందర్భంగా భీమిలి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి గంటా నూకరాజు ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి అలుపెరగని సేవలు అందించడంలో యువత పాత్ర ఎనలేనిదని అన్నారు. తెలుగుదేశం పార్టీకి పట్టుకొమ్మలు యువత అని చెప్పారు. ప్రజలకోసం తెలుగుదేశం ఎన్నో ఉద్యమాలు చేసిందని, ప్రజా పోరాటాలు చేసిందని పార్టీ చేసే ప్రతీ కార్యక్రమంలో యువత, మహిళలు ఎంతో ప్రోత్సాహం ఇచ్చారని అన్నారు. వారి స్ఫూర్తే నేడు రాష్ట్రంలో కూటమి విజయడంకా మోగించిందని చెప్పారు. భవిష్యత్తులో యువతకు పార్టీలో అధిక ప్రాధాన్యం ఉంటుందని ఇది అధినేత చంద్రబాబు నాయుడు ఆశయమని అన్నారు. అదేవిదంగా ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న సత్తరవు శివ ఇలాంటి ఆనందకరమైన జన్మదినాలు కుటుంబ సమేతంగా మరెన్నో జరుపుకోవాలని మనస్పూర్తిగా అభినందిస్తున్నానని గంటా నూకరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, వాడమొదలు సత్యారావు, కొక్కిరి అప్పన్న, సంకురుభుక్త జోగారావు, జలగడుగుల మురళి, అప్పికొండ నూకరాజు, గండిబోయిన పోలిరాజు, కుప్పిల గురుమూర్తి, వియ్యపు పోతురాజు, కందుల సుందర్ రావు, పైడిపల్లి నర్సింగరావు, మహేష్, మట్టా కొండ, మూగి రాజు, రేగాని శంకర్, రాజు, మాదాబత్తుల సత్యన్నారాయణ, జనార్ధన్, దౌలపల్లి హరీష్, వాడమొదలు తవుడయ్య తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో రెండు ఏటిఎంలను కొల్లగొట్టిన చోరులు


### పెందుర్తి,తగరపువలస ప్రాంతాల్లో ఘటనలు

### కారులో వచ్చి రూ.36 లక్షల నగదు దోచుకెళ్ళిన దుండగులు

### ఘటనా స్థలాలను పరిశీలించిన సీపీ శంఖబ్రత

విశాఖ క్రైమ్, ఆగస్టు, 18, ప్రభాతవార్త





జన సంచారం తక్కువగా ఉన్న ఏటీఎంలే లక్ష్యంగా చేసుకుని... వాటిని ధ్వంసం చేసి చోరీలకు పాల్పడుతున్న కేసులు విశాఖలో పెరుగుతున్నాయి. ముందుగా రెక్కీ నిర్వహించి.. పోలీసులు గస్తీ సమయాలు కూడా పరిశీలించి.. చోరీలకు పాల్పడుతున్నారు..తాజాగా విశాఖలో పెందుర్తి,తగరపువలస ప్రాంతాల్లో రెండు ఏటిఎం లను దొంగలు కొల్లగొట్టారు..కారులో వచ్చి రెండు ఏటీఎంలు ధ్వంసం చేసి రూ.36 లక్షలను దుండగులు కాజేశారు.. శనివారంరాత్రి గుర్తు తెలియని దుండగులు ఎస్బిఐ ఎటిఎంను కొల్లగొట్టి 14 లక్షల 40 వేల నగదును అపహరించినట్లు పోలీసులు తెలిపారు. గ్యాస్ కట్టర్ తో ఏటీఎం యంత్రాన్ని ధ్వంసం చేసి నగదును గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ వైర్లను కత్తిరించి చోరీకి పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో ఏటీఎంలో పొగలు అలుముకున్నాయి. స్థానిక భీమునిపట్నం క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన స్థలాన్ని క్రైమ్ డిసిపి వెంకటరత్నం, ఏసిపి ఏ.వెంకటరావు పరిశీలించారు. అలాగే క్లూస్ టీమ్ ను రంగంలోకి దించారు..సీసీటీవీ ఫుటేజ్ లను పరిశీలించారు.. ఇదిలా ఉండగా రెండు ఏటీఎం లలో చోరీ జరిగిన ప్రదేశాలను పోలీస్ కమిషనర్ శంఖబ్రత క్షుణ్ణంగా పరిశీలించారు. చోరీ కేసును త్వరితగతిన చేధించాలని అధికారులకు ఆదేశించారు.గత రెండు రోజుల్లోనే రెండు చోరీలు జరగడంతో ఈ ప్రాంతంలో అలజడి నెలకొంది. జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న బ్యాంక్ ఎటిఎం లోనే ఇటువంటి చోరీలకు పాల్పడుతుంటే సామాన్యుల ఇళ్లల్లో పరిస్థితి ఏమిటి స్థానికులు చర్చించుకుంటున్నారు. ఏటీఎం కు సెక్యూరిటీ గార్డు లేకపోవడం మరో విశేషం. ఇప్పటికైనా పోలీసు అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు గట్టి నిఘా ఏర్పాటు చేయాలని స్థానికులు ప్రజలు కోరుతున్నారు.

# ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలపై ఎక్కువగా దృష్టి సారించండి

### గాజువాక వంటిల్లు జంక్షన్ , న్యూ గాజువాక జంక్షన్‌లను సందర్శించిన సీపీ శంఖబ్రత

విశాఖ క్రైమ్, ఆగస్టు, 18, ప్రభాతవార్త





విశాఖ నగరంలోని గాజువాక (ఎల్&ఓ, క్రైమ్ అండ్ ట్రాఫిక్ )పోలీస్ స్టేషన్ లతో పాటుగా గాజువాక వంటిల్లు జంక్షన్ , న్యూ గాజువాక జంక్షన్ లను పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి సందర్శించారు..ముందుగాపోలీస్ స్టేషన్ మొత్తం నిశితంగా పరిశీలించారు. స్టేషన్ ఆనుకొని ఉన్న ఖాళీ ప్రాంతాలను వ్యర్థాలతో నింపకుండా, ఆయా ఖాళీ ప్రాంతాలను శుభ్రము చేయించి, మొక్కలు నాటాలని ఆదేశించారు. స్టేషన్ తో పాటుగా, మరుగుదొడ్లను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలను ఆదేశించారు. స్టేషన్ లో ఎల్లవేళలా తగు సిబ్బంది అందుబాటులో ఉండాలనీ ఆదేశించారు. పెండింగ్ కేసులు తక్షణం పరిష్కరించాలని తెలిపారు. అన్ని రిజిస్టర్లు ఎల్లవేళలా అప్డేట్ గా ఉండాలని ఆదేశించారు. సిబ్బందితో మాట్లాడుతూ వారికి సమస్యలు ఏమైనా ఉంటే తెలపాలని అడిగారు. సిబ్బంది తెలిపిన కొన్ని సమస్యలను తక్షణ పరిష్కారం కొరకు చర్యలు తీసుకున్నారు. అలాగే సిబ్బందికి కుటుంబ , ఉద్యోగ పరంగా, ఇతర ఏ సమస్యలు ఉన్నా తాము ఇచ్చిన 7995095799 నెంబరుకు తెలియపరచమని తెలిపారు. అనంతరం స్టేషనుకు ఫిర్యాదులకు వచ్చే ఫిర్యాదుదారులతో స్పందిస్తున్న తీరు తెలుసుకొని ,ఫిర్యాదుదారులకు మర్యాద ఇస్తూ వారి సమస్యలను కూర్చోబెట్టి వినాలను సూచించారు.ఫిర్యాదులను వ పారదర్శకముగా విచారణ చేసి త్వరితగతిన పరిష్కారించాలని తెలిపారు .క్రైమ్ పోలీస్ స్టేషన్ అవరణలోగల సీజ్ చేయబడిన , వినియోగం లో లేని వాహనాలను పాడవకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు, స్టేషన్ లో పలు విభాగాలలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బందితో వారి విధి విధానాలు నిర్వహిస్తున్న తీరు పరిశీలించి పలు సూచనలు చేశారు.

**ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలపై ఎక్కువగా దృష్టి సారించండి :**

ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సందర్శించిన సిపి స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ ఉన్న ప్రాంతాలపై ఎక్కువ దృష్టి సారించాలనీ సూచించారు.బ్లూ కోట్స్, ట్రాకోట్స్ పని తీరు పరిశీలించారు. ట్రాఫిక్ అవగాహనా కార్యక్రమాలను నిత్యం చేపట్టాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖానికి తీసుకోవలసిన చర్యలపై చర్చించి, తగు ఆదేశాలు జారీచేశారు. అదేవిధంగా ఆదివారం సిపి వాట్సాప్ నెంబర్ కి వచ్చిన కంప్లైంట్ ఆధారంగా గాజువాక వంటిల్లు జంక్షన్ , న్యూ గాజువాక జంక్షన్ స్వయంగా తిరిగి అక్కడ ఉన్న వాస్తవ పరిస్థితులకు తెలుసుకొన్నారు. రోడ్డుకి ఇరువైపులు ఉన్న మార్జిన్ దాటకుండా ఎటువంటి వాహనాలు గానీ, వీధి దుకాణాలు, తోపుడు బండ్లు గాని ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా చూసు కునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. అలాగే భారీ లోడ్ వాహనాలు , దుకాణాలకి అన్లోడ్ చేసుకోవడానికి వారికి ప్రత్యేక కేటాయించబడి టైంలో ట్రాఫిక్ లేని సమయంలో రాత్రి 10 గంటల తర్వాత తెల్లవారుజామున ఏడు గంటలలోపు ముగించుకోవాలన్నారు. ట్రాఫిక్ ఉన్న సమయాల్లో ఎట్టి పరిస్థితుల్లోనే వాహనాలు రానివ్వ కుంట చూసే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు.పారిశ్రామిక, ఆటోనగర్ ప్రాంతము ఎక్కువగా ఉన్న స్టేషన్ పరిధిలో యెటువంటి దొంగతనాలు, అసాంఘిక చర్యలూ జరగకుండా క్రైమ్ పోలీసులు పోలీసింగ్ చేయాలనీ, క్రైమ్ ప్రివెన్షన్, డిటెక్షన్, ప్రొసీక్యూషన్ కు ఎంతో ఉపయోగపడే సీసీటీవీ కెమెరాలు మరిన్ని వినియోగించు విధముగా చర్యలు తీసుకోవాలని తెలిపారు, రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ యొక్క ప్రతి కదలిక ఎల్లవేళలా పరిశీలించాలనీ, గంజాయి రవాణా దారులను అరెస్టు చేయాలనీ, స్టేషన్ల పరిధిలో ఒక్క గంజాయి పెడ్లర్ కూడా ఉండరాదని స్పష్టమైన అదేశాలు జారీ చేశారు, విధులలో ఎటువంటి అధికార దుర్వినియోగానికి పాల్పడినా కఠిన చర్యలు తీసుకోబడతాయనీ కావునా ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని ఈ సందర్భముగా తెలియ జేశారు .

# నేటి నుండి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

## జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

పాడేరు, ఆగస్టు, 18, ప్రభాతవార్త

ఈనెల 19వ తేదీ సోమవారం నుండి ఐదు రోజులపాటు పాడేరు డివిజన్ పరిధిలో 35 సంవత్సరాలు దాటిన వారికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రొమ్ము, గర్భాశయ, నోటి క్యాన్సర్లకు సంబంధించి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు నిర్వహిస్తున్న ఈ స్క్రీనింగ్ పరీక్షలకు వారితోపాటు 35 సంవత్సరాలు దాటిన ప్రజలు కూడా పరీక్షలు చేయించుకోవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈనెల 19వ తేదీన అరకు ఏరియా ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహిస్తారని, 20, 21 తేదీలలో పాడేరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారని, 23వ తేదీన చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహిస్తారని కలెక్టర్ తెలిపారు. 22వ తేదీన చింతపల్లి మండలం కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక క్యాంపు నిర్వహించి ప్రజలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారని కలెక్టర్ వివరించారు. ఈ అవకాశాన్ని ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తిని రక్షించిన పోలీసులు

విశాఖ క్రైమ్, ఆగస్టు, 18, ప్రభాతవార్త




ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తిని విశాఖ నగర పోలీసులు రక్షించారు..వన్ టౌన్ ఏరియా, కందులవారి వీధికి చెందిన నేపాకి వరలక్ష్మి ను తన భర్త ఉదయ్ కుమార్ త్రాగేసి వచ్చి, ఇబ్బందిపెడుతున్నట్లు ఈ నెల 18న పోలీసులకు ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్ వచ్చింది..తర్వాత ఆమె భర్త పోలీస్ స్టేషన్ కు వచ్చి ఆమెను తనతో పాటు ఇంటికి రమ్మని కోరాడు..దానికి ఆమె రానని చెప్పడంతో ఉదయ్ కుమార్ మనస్తాపం చెందాడు..తర్వాత ఇంటికి వెళ్లి తన చెల్లి కోరో భవానీ కి ఫోన్ ద్వారా తను ఇంట్లో సమస్యలు వలన ఉరివేసుకుని చనిపోతున్నట్లు చెప్పాడు..వెంటనే ఆమె వన్ టౌన్ పోలీసులకు సమాచారం ఇచ్చారు..దీంతో ఈ విషయాన్ని సెక్షన్ ఇంచార్జ్ హెచ్సి-2657 , బ్లూకోల్ట్స్ పీసీ 3339 జీ. రామకృష్ణ రెడ్డికి తెలియజేశారు.పీసీ 3339 వెంటనే కందుల వారి వీధి వెళ్లగా, నేపాకి ఉదయ్ కుమార్ గదిలో తలుపు వేసుకొని, లోపల ఫ్యాన్ కి ఉరివేసుకోవడానికి ప్రయత్నం చేస్తుండగా కానిస్టేబుల్ తలుపుని బలంగా నెట్టి, లోపలికి వెళ్లి, ఉదయ్ కుమార్ ను కాపాడి, సదరు ఉదయ్ కుమార్ ని వన్ టౌన్ పీఎస్ కి తీసుకొని వెళ్ళి, కౌన్సిలింగ్ నిర్వహించారు. తన కుటుంబ సభ్యులకి అప్పగించారు.సదరు విషయాన్ని నగర పోలీస్ కమిషనర్ తెలుసుకొని సిబ్బందికి అభినందించారు.

# కసింకోటలో శ్రీకృష్ణుని విగ్రహ ప్రతిష్ట

కసింకోట ఆగస్టు, 18, ప్రభాతవార్త



శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలలో భాగంగా ఆదివారం మండల కేంద్రమైన కసింకోటలోని శ్రీ యశోద కృష్ణ యాదవ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణుని ఆలయంలో కృష్ణుని విగ్రహ ప్రతిష్ట జరిపారు. శ్రీకృష్ణుని విగ్రహం కసింకోట పురవీధులలో భారీ ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి ప్రతిష్టించారు. అనంతరం శ్రీకృష్ణ భగవానునికి నేలతాల వైద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 26న శ్రీకృష్ణుని జన్మాష్టమి సందర్భంగా ముందుగా కసింకోటలో కృష్ణుని విగ్రహం ప్రతిష్ట చేశారు. ఈ ఆదివారం నుండి ఈనెల 26 వరకు ప్రతిరోజు కృష్ణ ఆలయంలో ప్రత్యేక పూజలు జరుపుతారు. 26న జన్మాష్టమి రోజున భారీ ఎత్తున అన్న సమారాధన నిర్వహిస్తారని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ్ సంఘ ప్రతినిధులు పంచదార సూరిబాబు. వైఏ రాజు, ముల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు

# నెల రోజుల్లో 16 మిస్సింగ్ కేసులను చేదించిన పీఎం పాలెం పోలీసులు

### పోలీసులను ప్రశంసించిన బాధిత కుటుంబాలు .

విశాఖ క్రైమ్, ఆగస్టు, 18, ప్రభాతవార్త



పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని పెండింగ్ లో ఉన్న 16 మిస్సింగ్ కేసులను అక్కడి పోలీసులు కేవలం నెల రోజుల్లో ఛేదించి ప్రతిభ చాటారు. దీంతో బాధిత కుటుంబాలు పోలీసులను ప్రశంసిస్తున్నారు. రిపోర్ట్ అయిన మిస్సింగ్ కేసుల ఆధారాలు సేకరించి ఈ ఆగస్టు నెలలో 16 కేసులలోని వారిని ట్రేస్ చేశారు. ఈ మిస్సింగ్ కేసుల్లోని చిటికెలా గోవిందా(39) తప్పిపోయినట్లు అతని భార్య చిటికెలా కనకమహాలక్ష్మి పిర్యాదు చేసింది. ఆ పిర్యాదు పైన పీఎం పాలెం వై రామకృష్ణ తక్షణం స్పందించి మిస్సింగ్ కేసు నమోదు చేసి హెడ్ కాన్స్టెబుల్ శ్రీనుకి దర్యాప్తు నిమిత్తం అప్పగించారు. హెడ్ కానిస్టేబుల్ శ్రీను అతనిని ట్రేస్ చేశారు. సదరు మిస్సింగ్ వ్యక్తి గోవిందాపై ఎంవీపీ పోలీస్ స్టేషన్ లో ఒక కంపెనీని మోసగించి సుమారు 4 కోట్లు వరకు మోసం చేసినట్లు పిర్యాదు ఉండడంతో, గోవిందా ను తదుపరి విచారణ నిమిత్తం ఎంవీపీ పోలీస్ స్టేషన్ కి అప్పగించారు. అలాగే 2015, 2016 సంవత్సరాలలో నుండి మిస్సింగ్ అయిన కేసులను అన్ డిటెక్టబుల్ గా క్లోజ్ చేయగా, ప్రస్తుత సిపి ఉత్తర్వుల్లు మేరకు అ కేసులను కూడా రీ ఓపెన్ చేసి 2016లో మిస్ అయిన ఇద్దరిని, 2017లో మిస్ అయిన మరో ముగ్గురి ఆచూకీ తెలుసుకొని వారి బంధువులకి అప్పగించి పోలీసులు శభాష్ అనిపించుకున్నారు.

# విశాఖ అందాలు వర్ణనాతీతం

విశాఖపట్నం, ఆగస్టు 18, ప్రభాతవార్త

విశాఖపట్నం అందాలు వర్ణనాతీతం అని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ జె.కె.మహేశ్వరి అభిప్రాయపడ్డారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఉదయం కైలాసగిరి ,తెలుగుమ్యూజియం ను సదర్శించిన ఆయన అక్కడ అందాలను చూసి మంత్రముగ్ధులయ్యారు. సెల్ఫీ పాయింట్ వద్ద నిల్చొన్ని సెల్ఫీ తీసుకున్న ఆయన కైలాసగిరి కొండపైన నుంచి విశాఖ అందాలను తనివితీరా చూశారు. కుటుంబ సభ్యులందరితో కలిసి అద్దాల ట్రైన్లో ప్రయాణించి ఆనందపరవశం పొందారు. నాలుగు రోజుల విశాఖ పర్యటనలో ఎన్నో మధుర స్మృతులను పొందానని గుర్తు చేసుకున్నారు. ప్రకృతి సోయగాలకు సహజసిద్ధమైన అందాలకు విశాఖపట్నం చిరునామగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆదివారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి ఆయన కైలాసగిరి, ఇతర ప్రాంతాల్లో పర్యటించారు. తెలుగు మ్యూజియ ంను సందర్శించి అక్కడి విశిష్టతలను స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వివిధ ప్రదేశాల్లో కుటుంబ సభ్యులతో కలిసి బృందచిత్రాలు దిగారు. కైలాసగిరి, తెలుగు మ్యూజియం, ఇతర ప్రాంతాల విశేషాలను, విశేషాలను వి.ఎం.ఆర్.డి.ఎ జాయింట్ కమిషనర్ రవీంద్ర, లైజన్ అధికారిగా వ్యవహరించిన మార్కెటింగ్ శాఖ ఏడీ యాసిన్, స్థానిక తహసిల్దార్ పాల్ కిరణ్ ఇతర అధికారులు సుప్రీం కోర్టు న్యాయమూర్తికి వివరించారు.



# మెగాస్టార్ బయోపిక్ నిర్మిస్తా


### సినీ నిర్మాత కంచర్ల అచ్యుతరావు

జగదాంబ, ఆగస్టు 18, ప్రభాతవార్త

పద్మవిభూషణ్ డా.చిరంజీవి జీవిత చరిత్ర ఆధారంగా మెగా స్టార్ బయోపిక్ నిర్మిస్తానని సినీ నిర్మాత, ఉపకార్ చారిటబుల్‌ట్రస్ట్ చైర్మన్ డా.కంచర్ల అచ్యుతరావు ప్రకటించారు. శనివారం రాత్రి డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో డా.చిరంజీవి కళాపరిషత్ నిర్వహించిన చిరంజీవి జన్మదిన వేడుకల్లో కంచర్ల అచ్యుతరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నేటి తరం నటులకు చిరంజీవి ఆదర్శప్రాయుడన్నారు. 32వ వార్డు కార్పొరేటర్, జనసేన నాయకుడు కందుల నాగరాజు మాట్లాడుతూ ఉపకార్‌ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవాకార్యక్రమాలు చేస్తున్న కంచర్లను అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాటలు, నృత్యాలు, జానపద కళారూపాలు ప్రేక్షకుల్ని ఉర్రూతలూగించాయి. అనంతరం కంచర్లను అతిథులు, కళాసంస్థల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆత్రేయ స్మారక సంస్థ అధ్యక్షుడు గంటిమురళీ, కొణతాలరాజు, చెన్నాతిరుమల రావు, ఉపకార్ కన్వీనర్ సుదీర్, కె.లోకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య యువజన సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

జగదాంబ, ఆగస్టు 18, ప్రభాతవార్త



విశాఖ వన్‌టౌన్ ప్రాంతంలో గల ఆర్యవైశ్య యువజన సంఘం-2024-25 సంవత్సరానికి గాను ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం ఆదివారం వాసవీభవన్‌లో ఘనంగా జరిగింది. సంఘం ప్రస్తుత అధ్యక్షులు నల్లూరి నూకరాజు అధ్యక్షతన జరిగినకార్యక్రమ ంలో 2024-25 సంవత్సరానికి గాను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన దుర్గాసోమేశ్వరరావు, కార్యదర్శిగా కె.రామారావు (రాంబాబు), కోశాధికారిగా పివిఎస్ఎన్ వి సంబమూర్తి, మహిళా విభాగంఅధ్యక్ష/రాలిగా కంకటాల శ్రీలక్ష్మి, ఉపాధ్యక్షులుగా పాలూరి ప్రసాద్, కట్టమూరి ప్రసన్న, జాయింట్ సెక్రటరీలుగా జి.శ్రీనివాస్, పిఎస్ఆర్ కిషోర్, కట్టమూరి సూర్యనారాయణ, ఉద్యోగ వ్యాపార విభాగాలకు సంబంధించి 40 మంది కార్యవర్గ సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసారు.

# బల్క్‌గా ఇసుక ఇప్పించేలా చర్యలు తీసుకోవాలి

### -సిఎం చంద్రబాబుకు బిఎఐ వినతి

జగదాంబ, ఆగస్టు 18, ప్రభాతవార్త

ప్రభుత్వ పనులు ఎక్కువగా చేసే తమకు వీలైనంత త్వరగా ఎక్కువగా ఇసుక అందేలా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చర్యలు తీసుకోవాలని బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బిఎఐ) విశాఖపట్నం చైర్మన్ సిహెచ్ నవనీత్, గౌరవకార్యదర్శి ఎంఎస్‌మూర్తి విన్నవించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కావస్తున్నందుకు అభినందనలు తెలిపారు.ప్రభుత్వం ఇసుక ఉచిత పాలసీ ప్రవేశపెట్టిన సందర్భంగా గుత్తేదారులుగా అనేక రకాలుగా ఇబ్బందులు సదుతున్నామన్నారు. ప్రస్తుత పాలసీప్రకారం ఒక వ్యక్తి ఆధార్‌కార్డుకు పది టన్నులురోజుకు ఇస్తున్నారని, ఇసుక ఒక లోడు మాత్రమే ఇస్తున్నారన్నారు. బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం సభ్యులుగా గుత్తేదారులుగా ఉన్న తాము అనేక ప్రభుత్వ శాఖలైన సెంట్రల్, స్టేట్ గవర్నమెంటల్, ఎంఇఎస్,డిజిఎన్‌పి, విపిఎ, హెచ్‌పిసిఎల్, ఎన్ఎస్‌టిఎల్,ఐఓసి, ఆర్ అండ్ బి, జివిఎంసి, సిపిడబ్ల్యుడి, విఎంఆర్డీఎ సంస్థల్లో ప్రభుత్వ పనులు చేస్తున్నామన్నారు. తమకు బల్క్ ఇసుక ఇప్పించగలిగితే ప్రభుత్వ పనులు టైమ్‌ప్రకారం పూర్తిచేయగలుగుతామన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా మైన్స్ అధికారులకు వినతిపత్రం అందచేసామన్నారు.పాత పద్దతి ప్రకారం గుత్తేదారులకు ఒక ఇసుక రీచ్ ఏర్పాటు చేసి తమకు న్యాయంచేయాలని విజ్ఞప్తిచేసారు.

## గంజాయి కేసులో నిందితుడు అరెస్టు



గజపతినగరం, ఆగస్టు 18 ప్రభాతవార్త :

ఒడిషా నుంచి గోవాకు గంజాయిని తరలిస్తు పట్టుబడిన నిందితుడ్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్‌పి పి.శ్రీనివాస రావు చెప్పారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఒడిషా రాష్ట్రం గరియాబంద జిల్లా నిస్తిగుడ గ్రామానికి చెందిన దేవేంద్ర కుమార్ మంజీ గోవాలో బ్రతుకు తెరువు కోసం వెళ్లాడు. అక్కడ నవరంగ్‌పూర్‌కు చెందిన మహాదేవ్ బర్మలీతో పరిచయం ఏర్పడింది. కొంత కాలం పనిచేసిన దేవేంద్రకుమార్ ఇంటికి చేరుకున్నాడు. ఆర్థిక ఇబ్బందులు కలగడంతో గోవాలో ఉన్న మహాదేవ్ బర్మలీకిఫోన్ చేసి తనకు పని కల్పించాలని తాను గోవా వస్తానని చెప్పాడు.అందుకు మహాదేవ్ బర్మలి తాను పని కల్పిస్తానని వచ్చేటపుడు తన ఫ్రెండ్ ఒక ప్యాకెట్ అందజేస్తాడని అది తీసుకురావాలని అందుకు పది వేల రూపాయిలు అక్కౌంట్‌లో వేస్తాననిచెప్పాడు. దీంతో నిందితుడు రైల్లే వస్తూ శనివారం గజపతినగరం రైల్వేస్టేషన్‌లో దిగి విజయనగరం వెళ్లేందుకు రైల్వే స్టేషన్ దాటుతుండగా ఎస్ఐ సిబ్బంది సహాయంతోతనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో బ్యాగ్‌లో 4 కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. దీంతో నిందితుడ్ని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. గంజాయి అమ్మకం చేసినా, కొనుగోలు చేసినా ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందజేసిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ప్రజలు పోలీసులకు సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో సిఐ రమణ, ఎస్ఐ యు.మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదానంలో 'సాధన' యువకుల ముందడుగు

### - 63వ సారి రక్తదానం చేసిన దుర్గాప్రసాద్



నెల్లిమర్ల, ఆగస్టు 18 ప్రభాతవార్త :

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, జరజాపుపేటకు చెందిన సాధన యువజన సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం విజయనగరంలో జరిగిన స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో జరజాపుపేటకు చెందిన యువకుడు సాధన యువజన సంఘం అధ్యక్షుడు పోలుబోతు దుర్గాప్రసాద్ పాల్గొని 63 వ సారి రక్తదానం చేశారు. అలాగే యువజన సంఘం ప్రధాన కార్యదర్శి పసుమర్తి వెంకటరమణ, సభ్యుడు రొంగలి దుర్గాప్రసాద్ 14వ సారి రక్తదానంచేశారు. మద్దిల రాంబాబు 35వ సారి రక్తదానం చేశారు. అలాగే ఇదే శిబిరానికి జరజాపుపేటకు చెందిన మరో పది మంది యువకులు హాజరై రక్తదానం చేశారు. రక్తదానం చేయడంలో జరజాపుపేట యువకులు చూపిస్తున్న చొరవ పట్ల దుర్గాప్రసాద్‌ను, సంఘం ప్రతినిధులను గ్రామ పెద్దలు అభినందించారు.

## ఎమ్మెల్సీగా ఎన్నికైన బొత్సకు శుభాకాంక్షలు వెల్లువ



గరివిడి, ఆగస్టు 18 ప్రభాతవార్త :

ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఎమ్మెల్సీగా ఎన్నికైన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు పలువురు వైకాపా నాయకులు శుభాకాంక్షలు తెలిపి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పుష్ప గుచ్చం అందించి శుభాభినందనలు తెలిపారు. జీపటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు, ఎంపిపి ప్రతినిధి మీసాల విశ్వేశ్వరరావు మాజీ ఎంపిపి కొణిశి కృష్ణంనాయుడు, రెస్కో మాజీ డైరెక్టర వలిరెడ్డి లక్ష్మణ్, వెదుళ్ళవలస సర్పంచ్ గుడివాడ తమ్మి నాయుడు కొండపాలెం ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్ తదితరులు ఎమ్మెల్సీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా బండి సుగుణ వర్ధంతి.. పలువురు నివాళులు



లక్కవరపుకోట, ఆగస్టు 18 ప్రభాతవార్త :

మండలంలోని శ్రీరాంపురంలో గల స్టీల్ ఎక్స్‌జేంజ్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ఎం.డి.బండి రమేష్, బండి సురేష్‌ల తల్లి అయిన బండి సుగుణ మొదటి వర్ధంతి వేడుకలు కంపెనీ ఆవరణలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజులు పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కంపెనీ ఉద్యోగులకు చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నివాళులు అర్పించిన వారిలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు నాయకులు ఉన్నారు.

## వైద్యురాలు మృతిపై ఎస్ఎఫ్ఐ నిరసన ర్యాలీ




గజపతినగరం, ఆగస్టు 18 ప్రభాతవార్త :

కోల్‌కటా జూనియర్ డాక్టర్ దారుణ హత్యకు నిరసనగా ఎస్ఎఫఐ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం విద్యార్థులు స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద నిరసన ర్యాలీ చేపట్టారు. దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని ఆందోళన వ్యకం చేశారు. ఈ ఘటనకు బాద్యులను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అనంతరం విద్యార్థులు పలు నినాదాలు చేశారు.

## సహ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలి



లక్కవరపుకోట, ఆగస్టు 18 ప్రభాతవార్త :

దేశంలో ప్రభుత్వ శాఖలో ఎవరి అధికారం ఏమిటి ఎవరి బాద్యత ఏంటో అసలు ప్రజలు పట్ల వారి సమస్యల పట్ల ఏ విధంగా వ్యవహరించాలి వంటి అనేక విషయాలు ప్రజలకు పూర్తిగా తెఇయానే సదుద్దేశ్యంతో 2005లో సహ సమాచార హక్కు కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చాక అనేక వషయాలు ఈ చట్టం ద్వారా ప్రజలు తెలుసుకోగలిగారని అయితే కొందరు అధికారులు ఈ చట్టాన్ని పట్టించుకోకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవహరించడం ద్వారా చట్టాన్ని వెక్కిరిస్తున్నట్లు వ్యవహరించడం తప్పుడు ఇవ్వడం వంటివి చేస్తున్నారని ఈ చట్టాన్ని సక్రమంగా అమలు చేసేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సహ చట్టం కమిటీ అభ్యర్థి ఉత్తరాంధ్ర జన జాగృతి సంస్థ కన్వీనర్ సీరాపు శ్రీనివాసరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఎల్.కోట విచ్చన ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజలకు ఒక బ్రహ్మాస్త్రం వంటిదని ఏ స్థాయి అధికారి అయినా ప్రజలు అడిగిన సమాచారం ఇవ్వాలని ఈ చట్టం చెబుతుందని ఇవ్వకపోతే జరిమానా సస్పెన్షన్ వంటి చర్యలు తీసుకోవచ్చన్నారు. ప్రతీ 15 రోజులకు ఆయా శాఖల కమిషనర్‌లు టెలి కాన్ఫరెన్స్ ద్వారా తెలుసుకునే ప్రయత్నం చేయాలని ఈ చట్టాన్ని అమలు చేయని వారికి కఠిన శిక్షలు వేయాలని ఆయన కోరారు.

## జెట్ స్పీడ్‌తో అన్న క్యాంటీన్ భవన నిర్మాణం



సాలూరు, ఆగస్టు 18 ప్రభాతవార్త :

టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రజలకు ఇచ్చిన సూపర్ 6 వాగ్దానాలను సీఎం చంద్రబాబు జెట్ స్పీడలో అమలు చేస్తున్నారు. అందులో భాగంగా రాష్ట్రంలో పేదల ఆకలి తీర్చడానికి అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయడం ప్రజలు హర్షం తెలియజేస్తున్నారు. అందులో భాగంగా మంత్రి సంధ్యారాణి ఆదేశాలతో పట్టణ ఎమ్మారో కార్యాలయం ఆవరణలో అన్న క్యాంటీన్ నూతన భవన నిర్మానానికి శంకుస్థాపన చేశారు. ఇప్పుడు ఆ భవన నిర్మాణం టిడిపి పట్టణ అధ్యక్షుడు నిమ్మాది తిరుపతిరావు (చిట్టి) ఆధ్వర్యంలో జెట్ స్పీడలో జరుగుతుండటంతో ప్రజలలో కూటమి ప్రభుత్వంపై నమ్మకం కులుగుతుంది. నియోజకవర్గ ప్రజలు పనుల మీద పట్టణానికఇ వచ్చిన వారికి ఐదు రూపాయలకే భోజనం అందించి వారి ఆకలి తీర్చడం చాలా మంచి పథకమని టీడీపీ కూటమి ప్రభుత్వానికి అలాగే మంత్రి సంధ్యారాణికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## వెంకటేశ్వరుని దర్శించుకున్న కలెక్టర్



గరుగుబిల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త :

పార్వతీపరం మన్యం కలెక్టర్ శ్రీ శ్యామ్ ప్రసాద్ తోటపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి విచ్చేశారు. ఆయనకు ఆలయ కార్య నిర్వహణాధికారి వి.వి. సూర్యనారాయణ ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు అప్పలచార్యులు కలెక్టర్‌కు పూజా కార్యక్రమం నిర్వహించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం ముందు టిటిడిఎస్‌టి సభ్యుడు ధనుంజయ రెడ్డి, పారినాయుడు, పకీరు నాయుడు, దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.కోట పిహెచ్‌సిలో నర్సులే డాక్టర్లు

### - అసంతృప్తి వ్యక్తం చేస్తున్న రోగులు



లక్కవరపుకోట, ఆగస్టు 18 ప్రభాతవార్త :

మండలంలో పిహెచ్‌సి సేవలు అందించే నిమిత్తం ఏర్పాటు చసిన ఎల్‌కోట మండలకేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వివిధ అనారోగ్య సమస్యలతో వచ్చిపోయే రోగులకు డాక్టర్ల కంటే అక్కడ డ్యూటీలో ఉండే స్టాప్‌నర్స్‌లే ఎక్కువగా మందులు ఇచ్చి ఇంజక్షన్స్ చేసి పంపిస్తున్నారని ఒక వేళ డాక్టర్ ఉన్నా పెద్దగా పట్టించుకోవడం లేదని విమర్శలు రోగులు నుంచి వినిపిస్తున్నాయి. ఇక్కడ రోగులకు సేవలు అందించేందుకు నియమించిన ఇద్దరు డాక్టర్లు ఎప్పుడు ఉంటారో ఎప్పుడ ఉండరో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. ఒక వేళ ఉన్న వీరిలో ఒక డాక్టర్ బాగానే రోగుల్ని పరిక్షించి మందులు ఇస్తే వేరే డాక్టర్ అస్సలు రోగులకు పట్టించుకునే ప్రయత్నం చేయరని రోగులు అంటున్నారు. నిబంధనలు గాలికి ఎప్పుడో వదిలేశారు. అలాగే కొందరు సిబ్బంది రోగులపట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్నారని రోగులు అంటున్నారు. ఈ ఆసుపత్రి పని తీరుపై ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆదివాసులపై కగారా ఆపరేషన్ ఆపివేయాలి

### పౌర హక్కుల సంఘ నాయకుల డిమాండ్




కాశీబుగ్గ, ఆగస్టు 18 (ప్రభాత వార్త) :

శ్రీకాకుళం జిల్లా పలాస మండలం నీలావతి గ్రామంలో ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక నాయకత్వంలో బహిరంగ సభ జరిగింది ముందుగా సుమారు 200 మందితో పురవీధుల్లో ర్యాలీ జరిగింది ర్యాలీలో కగారా ఆపరేషన్ ఆపివేయాలి ఆదివాసులపై జరుగుతున్న గమనకాండము నిలిపివేయాలి ఆదివాసీల సంస్కృతం కాపాడుదాం అని ప్రజా సంఘాలు నినాదాలు ఇచ్చి ఊరేగింపు చేశారు ఊరేగింపు తదనంతరం నీలావతిలో సభ ప్రారంభమైంది సభకు అధ్యక్షులుగా పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు పత్రి దానేస్ అధ్యక్షత వహించారు ఆయన మాట్లాడుతూ దేశంలో ఆది వాసులపై జరుగుతున్న మారను హెూమానికి వ్యతిరేకంగా విధ్వంసానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉన్న పౌర ప్రజాస్వామ్యవాదులు అందరూ కలిసి ఈ ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఏర్పాటు చేయటం జరిగింది హైదరాబాదులో రెండు రోజులు సభలో ముగిసిన తర్వాత మళ్లీ శ్రీకాకుళంలో ఈ సభ ఏర్పాటు చేయడం జరిగిందని మాట్లాడారు. ప్రధాన వక్తలైన ఆదివాసి పోరాటాల సంఘీభావ వేదిక రాష్ట్ర కన్వీనర్ అలాగే పౌర హక్కుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకా చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశంలో ఆదివాసి సమూహాలను జాతిని అంతమందించడం కోసం నేడు పాలకుల ప్రయత్నం చేస్తున్నారని దీన్నిత్రిపుకొట్టాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక సూత్రాలను పాలకులు ఉల్లంఘిస్తున్నారని కాలు రాస్తున్నారని విమర్శ చేశారు. అలాగే రాజ్యాంగం కల్పించిన ఆదివాసుల హక్కులను 56 షెడ్యూల్ ఆచరణలో అమలు చేయట్లేదని తప్పుపట్టారు అలాగే దేశంలో అనేక రూపాలలో అన్ని రంగాలపై విధ్వంసం కొనసాగుతుందని జీవించు హక్కు ప్రమాదంలో పడిందని మాట్లాడారు. మనుషులమైన మనం ప్రతి ఒక్కరం ఆదివాసీలపై జరుగుతున్న దాడులను ప్రశ్నించాలని పాలకులకు ప్రభుత్వాలకు నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ ఆదివాసి పోరాటాల సంఘీభావ వేదిక దేశములో బుద్ధి జీవులు మేధావులు అన్ని వర్గాల ప్రజలతో ఏర్పడిన సంఘమని తెలియజేశారు. అలాగే పిడిఎస్యు రాష్ట్ర నాయకులు వినోద్ మాట్లాడుతూ ఆదివాసి పోరాటాలను ఎత్తిపట్టాలని వాళ్ళ పక్షాన నిలబడాలని పిలుపునిచ్చారు దేశభక్తి ప్రధాన తంత్ర ఉద్యమం నాయకులు వీరస్వామి లక్ష్మణ్ భీమారావు అలాగే ప్రజా కళా మండలి రాష్ట్ర బాధ్యులు నీలకంఠం ప్రజా కళామందిర్ బృందం ఆదివాసీల ప్రజలపై జరుగుతున్న మారణకాండము పాటల రూపంలో వివరించారు. తర్వాత పి ఓ డబ్ల్యు జిల్లా బాధ్యులు ఈశ్వరమ్మ అమరుల బంధుమిత్రుల సంఘం జోగు కోదండరావు అలాగే సభలో పౌర హక్కుల సంఘ సభ్యులుపూర్ణచందర్రావు, కృష్ణ, జోగారావు, పోలరావు, వైకుంఠం లక్ష్మణరావు, రామారావు దానయ్య, పిండు వెంకటరావు తదితరులు దేశభక్తి ప్రతాపంతుల ఉద్యమం నుండి లక్ష్మణరావు భీమారావు గంగయ్య దుర్యోధన పులారు దుర్యోధన తదితరులు పాల్గొన్నారు. ప్రజా కళా మండలి నీలకంఠ చిరంజీవి శ్రీకాంత్ తదితరులు మహిళా సంఘం నుండి అరుణ నాగమణి, అమరుల బంధుమిత్రుల సంఘం నుండి కోదండరాం, త్రిలోచనా, ధనలక్ష్మి పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న గొండు శంకర్

### - రోడ్డు ప్రమాద బాధితున్ని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలింపు



శ్రీకాకుళం, ఆగస్టు 18 (ప్రభాత వార్త) :

ఏడాదిన్నర కాలం పాటు పేదలకు, నిరాశ్రయులకు అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసి అన్నమందించి గొండు శంకర్ తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఆదివారం మధ్యాహ్నం ఎమ్మెల్యే శంకర్ అంపోలు నుంచి శ్రీకాకుళం రోడ్డు వైపు కారులో వస్తున్నారు. మార్గమధ్యంలో రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహన దాడికి ప్రమాదం జరిగింది. అటుగా చూసిన శంకర్ వెంటనే కారు దిగి క్షతగాత్రున్ని పరామర్శించారు. అంబులెన్స్ కు సమాచారం అందజేసి మెరుగైన వైద్య చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. సాటి మనిషి ప్రమాదంలో ఉంటే తన స్థాయిని మరిచి వారికి సాయం చేయడానికి ముందుకు వచ్చిన శంకరన్నను పలువురు అభినందించారు. ఇటువంటి ఘటనలతో శంకరన్నకు ప్రజల్లో మరింత ఆదరాభిమానాలు, గౌరవం పెరుగుతోందని స్థానిక ప్రజలు చర్చించుకున్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం

## మోటారు వాహణ చట్టం ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

### ఎస్పీ ఆదేశాలతో పట్టణంలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టిన పోలీసులు



విజయనగరం : ఆగస్టు 18 ప్రభాతవార్త ప్రతినిధి :

పట్టణంలో మోటారు వాహణ చట్టం ఉల్లంఘించిన వాహనదారులపై ట్రాఫిక్ పోలీసులు ఆదివారం ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ట్రాఫిక్ సిఐ సూరినాయుడు ఆధ్వర్యంలో ఎస్ఐలు శంబాన రవి, లోవరాజు, ఎ.మహేశ్వరరాజు, త్రినాథరావులు బృందాలుగా ఏర్పడి పట్టణంలోని గంట స్తంభం, ఆర్టీసీ కాంప్లెక్స్, మూడులాంగర్లు, దాసన్నపేట, కోట జంక్షన్, ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్, కొత్తపేట నీళ్ల ట్యాంకు ప్రంతాల్లో ట్రాఫిక్ పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా మైనరు డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, సౌండ్ పొల్యూషన్‌కు కారకులైన వాహనదారులపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. వీటితో పాటు ఇర్రెగ్యులర్‌నంబరు ప్లేట్స్, నో నవంబరు ప్లేట్‌స వాహణాలను కూడా ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝులిపించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహన తయారీలోని సైలన్స్‌లో మార్పులు చేసి, శబ్ద కాలుష్యానికి కాల్పడడం తీవ్రమైన నేరమని వాహనదారులను హెచ్చరించారు. మైనర్లకు, వారి తల్లిదండ్రులకు, వారికి వాహనాలు ఇచ్చిన వాహన యజమానులకు ట్రాఫిక్‌పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వాహనదారుల పట్ల ఇకపై కఠినంగా వ్యవహరిస్తామని, తదుపరి చర్యలు నిమిత్తం ఆర్టీఏ కార్యాలయానికి లేదా కోర్టుకు తరలించి, నిబంధనలకు అనుగుణంగా తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ స్పెషల్‌డ్రైవల్‌లో భాగంగా 104 మోటారు సైకిళ్లను సీజ్ చేశామని, వీటిలో ట్రిపుల్ రైడింగ్ కేసులు 23, 41 మైనరు డ్రైవింగ్ కేసులు, 17 సౌండ్ పొల్యూషన్ కేసులు, ఇర్రెగ్యులర్‌నంబరు ప్లేట్స్ కలిగిన వాహనాలపై 11 కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వారిపై 3 కేసులు, ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 23 ఇ.చలానాలను ట్రాఫిక్ పోలీసులు విధించినట్లుగా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

## అక్కా చెల్లెమ్మలకు రక్షాబంధన్ శుభాకాంక్షలు

### - జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



విజయనగరం : ఆగస్టు 18 ప్రభాతవార్త :

రాఖీ పండుగ సందర్భంగా, జిల్లాలోని అక్కా చెల్లెమ్మలకు జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపారు. అన్నా చెల్లెళ్ళు, అక్కా తమ్ముళ్ళ అనుబంధానికి గుర్తుగా, వారి బంధం బలంగా ఉండాలని జరుపుకొనే ఈ పండుగ సోదర ప్రేమను మరింత పటిష్ఠం చేస్తుందని అన్నారు. నాకు నువ్వు రక్ష, నీకు నేను రక్ష అన్న సంకేతాన్ని చాటి చెప్పేలా రాఖీ పండుగ ప్రతీ ఏడాది శ్రావణ పౌర్ణమి నాడు ఘనంగా జరుపుకుంటారనీ, సోమవారం జిల్లా అంతటా ఈ పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఈ జగత్తును ఆ జగన్మాత ఎలా రక్షిస్తుందో, సోదరీమణుల ప్రేమ కూడా సమాజానికి అలాగే రక్షణ ఇస్తుందని పేర్కొన్నారు. సోదర సోదరీమణులు ఒకరికి ఒకరు అండగా ఉంటామని భరోసా ఇచ్చే పండుగ, మానవ సంబంధాలకు, అనుబంధాలకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## రెండేళ్ళలో ఆఫ్షోర్, ఏడాదిలో రైల్వే వంతెన పూర్తి : మంత్రి అచ్చెన్న



కాశీబుగ్గ, ఆగస్టు 18 (ప్రభాత వార్త) :

రెండేళ్ళలో ఆఫ్షోర్ రిజర్వాయర్, ఏడాదిలో కాశీబుగ్గ రైల్వే వంతెన పూర్తి చేస్తామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చెప్పారు. పలాస తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ ఆద్వర్యంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషతో కలిసి వంశధార, ఇరిగేషన్, రోడ్డు భవనాల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009లో 129 కోట్లు అంచెనాలతో ప్రారంభమైన ప్రోజెక్టు నేటికి పూర్తికాలేదన్నారు. శివాజి హయంలో 450 కోట్లు మంజూరు చేసుకొని 70 శాతం పనులు పూర్తి కాగా గత ప్రభుత్వ హయాంలో కేవలం ఏడు శాతం పనులు చేపట్టి ఒక్క రూపాయి నిధులు కూడా విడుదల చేయలేదన్నారు. నేడు మరో 300 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే ప్రోజెక్టు పూర్తవుతుందన్నారు. పనులు రేపటి నుంచే ప్రారంభించే విదంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఆఫ్ షోర్ రిజర్వాయర్ నిర్వాసితుల సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ప్రస్తుతం ఆఫ్ షోర్ పనులు కొనసాగించేందుకు బడ్జెట్లో 28 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. ఆర్‌అండ్‌ఆర్ సమస్యల కోసం అవసరమైతే రెండు కోట్లు అధనంగా ఖర్చు అయినా వెనుకడుగు వేయమన్నారు. ఆరు గ్రామాల నిర్వాసితులు గ్రామాలు, ఆర్‌ఆర్ కోలనీ ప్రాంతాలు, ఆఫ్ షోర్ రిజర్వాయర్ పనులపై ప్రత్యేక అధికారులను నియమించి పనులు శరవేగంగా జరిగే విదంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. వంశదార అధునీకరణ పనులను కూడా చేపట్టి శివారు ప్రాంతాలకు సాగునీరు అందిస్తామన్నారు. రైల్వే వంతెన పనులు పూర్తి చేసేందుకు 15 కోట్ల రూపాయలు అవసరం కాగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నుంచి నిధులు మంజూరు చేయించి ఏడాదిలోగా పూర్తి చేస్తామన్నారు. మందుగా రైల్వే వంతెన నిర్వాసిత సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను అదేశించారు. అనంతరం చీపురుపల్లి, రేగులపాడు నిర్వాసితులు మాట్లాడుతూ తమకు ఆర్‌ఆర్ కోలనీ కేటాయించినప్పటికీ ఇంత వరకు స్థలం చూపించలేదని, కొంత మందికి నష్టపరిహారం అందలేదని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. సమావేశంలో జెసి ఫర్మన్ అహమ్మద్ ఖాన్, ఆర్డీఓ భరత్నాయక్, వంశదార చీఫ్ ఇంజినీరు సుగణాకర్, ఎస్ఐ రాంబాబు, డిఎస్పి పి. వి. తిరుమలరావు, ఇఇ శేఖర్, అర్‌అండ్ ఎస్ఇ జాన్ సుధాకర్, ఇఇ పి.సత్యన్నారాయణ, డిఇ ఎస్.రామినాయుడు, ఎఇ విక్రమ్, పలాస, వజ్రపుకొత్తూరు, నందిగాం, మెళియాపుట్టి మండలాల తాహిసిల్దార్లు, ఎంపిడిఓలు వివిద శాఖల అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

**మంత్రి దృష్టికి పలాస సమస్యలు :**

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, జలజీవన్ మిషన్ నుంచి మున్సిపాలిటీకి తాగునీరు అందించే విదంగా చర్యలు చేపట్టాలని మంత్రి అచ్చెంనాయుడుతో పాటు జిల్లా కలెక్టర్ స్వప్నిక్ దినకర్ దృష్టికి పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష తీసుకువెళ్లారు. మున్సిపాలిటీ కెటిరోడ్ విస్తరణ పనులు పూర్తిస్థాయిలో జరగలేదని, చినుకుపడితే స్విమ్మింగ్పల్గా తయారు అవుతుందని శిరీష ఆవేదన వ్యక్తం చేశారు. విస్తరణ పనుల్లో బాగంగా వ్యాపారులకు ఇస్తామన్నా టిడిఆర్ కూడా ఇంత వరకు ఇవ్వలె దన్నారు. వజ్రపుకొత్తూరు మండలం పూడిలంక రోడ్డు టిడిపి ప్రభుత్వంలో మంజూరు అయినప్పటికీ నేటికి నాలుగోవంతు కూడా పనులు జరగలేదన్నారు. మందస మండలం నల్లబొడ్లూరు కొండను మాజీ మంత్రి అప్పలరాజు మాయం చేశారని, దీనిపై పూర్తి స్థాయిలో ధర్యాప్తు జరపాలని కోరారు.

## గోతులు మయం.. ఆసుపత్రి పాలవుతున్న బాధితులు



ఆముదాలవలస, ఆగస్టు 18 ప్రభాతవార్త : ఏబీ రోడ్డు నుంచి పార్వతీశం పేట జంక్షన్ వద్ద మలుపు దగ్గర గోతులమయం అవ్వడంతో వాహన దారులు పలు ప్రమాదాలకు గురవుతు న్నారు. ఈ మలుపు దగ్గర గత మూడు సంవత్సరాల నుంచి గుంతలు పడడంతో ఆరఅండ్‌బి అధికారులు పట్టించు కోకపోవడంతో గుంతలు మరికొంచెం పెద్దవయ్యావని బాధితులు గగ్గోలు పెడుతున్నారు. ఇటీవల ఆ పార్వతీశంపేట జంక్షన్‌లో ఆక్రమణలు జరగడంతో రోడ్డుకి ఇరువైపులా బడ్డీలు ఏర్పాటు చేయడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడి పలు ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ ఆర్‌అండ్‌బి అధికారులు ఆక్రమణలు తొలగించడం చేయకపోవడంతో ఆ పరిసర ప్రాంతాల్లో ఆక్రమణలు అధికంగా జరుగుతున్నాయి. ఈ ఆక్రమణలు గురించి పలు పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో ఆక్రమణదారులు రెచ్చిపోయి బడ్డీలను, షాపులను రోడ్డుకు ఇరువైపులా పెడుతున్నారు. ఇప్పటికే గుంతలు ఏర్పడి పలు వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నప్పటికీ సంబంధిత అధికారులు వీటిపై చర్యలు తీసుకోకపోవడంపై పలు విమర్శలకు తావిస్తోంది. ఈ రోడ్డుపై నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగుతుంటాయి. రద్దీ ప్రాంతం కావడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ దృష్టి సారించి ఇక్కడున్న ఆక్రమణలు తొలగించి, గుంతలు పూడ్చడానికి చర్యలు చేపట్టాలని సరుబుజ్జిలి, ఎల్.ఎన్.పేట, హిరమండలం, కొత్తూరు మండలాల ప్రజలు కోరుతున్నారు.

### టీటీడీ ఆహ్వానంతో తిరుమలలో భజన ప్రదర్శన చేసిన

## గూన భద్ర ఆర్ అండ్ ఆర్ బృందం



కొత్తూరు, ఆగస్టు 18 ప్రభాతవార్త : తిరుమల తిరుపతి దేవస్థానం ఆహ్వానం మేరకు కొత్తూరు మండలం గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి చెందిన శ్రీవన మహాలక్ష్మి భజన బృందం గురువు యర్లంకి వెంకటరావు ఆధ్వర్యంలో భజనలు చేస్తూ ఆదివారం కాలినడకన అలిపిరి మెట్ల మార్గంలో తిరుమలకు చేరుకునేఇ బృంద సభ్యులు భజన ప్రదర్శన చేసినట్లు గూనభద్ర ఆర్ అండ్ఆర్ కాలనీ సర్పంచ్ పెదకోట సాధుబాబు స్థానిక విలేకర్లకు తెలిపారు. తమ గ్రామానికి చెందిన భజన బృందానికి ఇంతటి గౌరవం దక్కినందుకు సర్పంచ్ సాధుబాబు హర్షం వ్యక్తం చేశారు. చుట్టుప్రక్కల గ్రామాల్లో ఆధ్యాత్మిక భావాలు పెంపొందించడంలో తమ భజన బృందం విశేష కృషిచేస్తుందన్నారు. బృందం గురువు యర్లంకి వెంకటరావుతో పాటు సభ్యులు పొడ్డిని బాలరాజు, యర్లంకి మన్మధరావు, పెదకోట మోహనరావు, భాస్కరరావులతో పాటు ప్రతి ఒక్కరికీ పేరు పేరున సర్పంచ్ పెదకోట సాదుబాబు, గ్రామస్తులు శ్రీవన మహాలక్ష్మి భజన బృందం సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## అమ్మవారికి మకర తోరణం వితరణ



కోటబొమ్మాళి, ఆగస్టు 18 ప్రభాతవార్త : మండలం పాకివలస గ్రామంలో కొలువైన శ్రీకనకదుర్గాదేవి అమ్మవారికి కోటబొమ్మాళి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన భవాని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ ప్రతినిధులు గుడ్ల గణేష్‌కుమార్, స్వాతి దంపతులు మకరతోరణం చేయించి అమ్మవారికి ఆదివారం ఆలయ ధర్మకర్త ఆధ్వర్యంలో వేశారు. దాతలు ముందుకు వచ్చి అమ్మవారి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ లేకుండా పొందిన కన్సెంట్ టు ఆపరేట్

గార, ఆగస్టు 18 ప్రభాతవార్త : వాతావరణ మార్పులతో పాటు గ్లోబల్ వార్మింగ్ వంటి సమస్యల మధ్య ప్రపంచంలో ఉన్న దేశాలు సంబంధిత ప్రభుత్వాలు మన మాతృభూమికి పొంచి ఉన్న విధ్వంసం నుంచి ఎలా ఎదుర్కోవాలి? రక్షించాలి? అనే దానిపై తీవ్రంగా ఆందోళన చెందుతున్నప్పుడు ఈ దక్షిణ భారతదేశంలో ఒక కంపెనీకి ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ (ఈసీ) లేకుండా ఆపరేట్ చేయడానికి సమ్మతి (సీటీఓ) మంజూరు చేయబడింది. పర్యావరణ మంత్రిత్వ శాఖ నుంచి తప్పనిసరి పర్యావరణ క్లియరెన్స్ లేకుండానే ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఎపిపిసీబీ) నుంచి కన్సెంట్ టు ఆపరేట్ (సీటీఓ)ని తారుమారు చేసి పొందినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

## కొర్నువారి రజస్వల మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్



పాతపట్నం, ఆగస్టు 18 ప్రభాతవార్త : పాతపట్నం నియోజకవర్గం హిర మండలం మండలం కళ్లట కాలనీ గ్రామానికి చెందిన కొర్ను లింగమూర్తి, మీన దంపతుల కుమార్తె జాహ్నవి రజస్వల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు.

### గి'రాఖీ'..

## కిటకిటలాడుతున్న కొనుగోలు దుకాణాలు



కోటబొమ్మాళి, ఆగస్టు 18 ప్రభాతవార్త : అన్నాచెల్లెళ్ల అనురాగానికి అక్కా తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ ఈ నెల 19న జరగనుంది. రాఖీల విక్రయ సెంటర్లు భారీగా వెలిశాయి. రాఖీలు అమ్మకాలు, కొనుగోళ్లతో టెక్కలి, కోటబొమ్మాళి, నందిగాం, సంతబొమ్మాళి మార్కెట్‌లో రాఖీల విక్రయ సెంటర్లు భారీగా వెలిశాయి. రాఖీల అమ్మకాలు, కొనుగోళ్లుతో మండల కేంద్రాల్లో సందడి నెలకొంది. వ్యాపారులు గుజరాత్, మహారాష్ట్ర, ఒడిషా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల నుంచి వివిధ రకాల రాఖీలను తీసుకు వచ్చి హోల్‌సేల్‌గా విక్రయిస్తున్నారు. చిరు వ్యాపారులు తోపుడు బండ్లు, కాలనీల్లోని కిరాణా, జనరల్ స్టోర్స్‌లో వీటిని అమ్ముతున్నారు. దీంతో రాఖీలకు గిరాకీ పెరిగింది. కోటబొమ్మాళిలోని రైతుబజారు దగ్గర, బ్లూవన్ సెంటర్ తదితర ప్రాంతాల్లో రాఖీల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. కొందరు తోపుడు బళ్లపై ఏర్పాటు చేసుకోగా మార్కెట్‌లో వ్యాపారాలు చేసేవారు సైతం రాఖీలను ప్రత్యేకంగా తెప్పించి విక్రయిస్తున్నారు. రాఖీలు రూ.10 నుంచి 300 వరకు ధర పలుకుతున్నాయి. కొందరు ఆడపడుచులు నాలుగు రోజులు వరుస సెలవులు రావడంతో ఇప్పటికే రాఖీలు కొనుగోలు చేసి పుట్టినిళ్లకు చేరుకున్నారు.

## కోల్‌కత్తా నిందితులను కఠినంగా శిక్షించాలి

పాతపట్నం, ఆగస్టు 18 ప్రభాతవార్త : కోల్‌కత్తాలోని ఆర్‌జీ కార్ హాస్పిటల్ అండ్ మెడికల్ కళాశాల ట్రైనీ డాక్టర్‌ను అత్యాచారం చేసి హత్యకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని పాతపట్నంలోని ప్రభుత్వ, ప్రైవేటు డాక్టర్లు డిమాండ్ చేశారు. సేవ్ వుమెన్ సేవ్ సొసైటీ అంటూ నినాదాలు చేస్తూ పాతపట్నంలో శాంతియుత ర్యాలీ, నిరసనలు తెలిపారు. వైద్యులు, వైద్య విద్యార్థులకు భద్రత కల్పించాలని డాక్టర్లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేటు డాక్టర్లుతో పాటు స్థానిక ప్రజలు మద్దతు పలికారు.

## వంగర ఎస్‌ఐగా షేక్ శంకర్ బాధ్యతలు స్వీకరణ



వంగర, ఆగస్టు 18, ప్రభాత వార్త : వంగరకు నూతన ఎస్‌ఐగా షేక్ శంకర్ బాధ్యతలు చేపట్టారు. ఆదివారం ఆయన ఇక్కడ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈయన సంతకవిటి ఎస్‌ఐగా పనిచేశారు. సంతకవిటి నుండి వంగర సబ్ ఇన్‌స్పెక్టర్ ఆదివారం ఉదయం బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకూ వంగర ఎస్‌ఐగా పని చేస్తున్న వీర జనార్దన్‌ను విజయనగరం క్రైమ్ బ్రాంచ్‌లో రిపోర్ట్ చేయమని ఆదేశాలు సంబంధిత అధికారులు జారీ చేశారు. ఈ ఆదేశాలు మేరకు ఆయన రిపోర్ట్ చేయనున్నారు.

## రైతులకు లాభాలు కురిపిస్తున్న మొక్కజొన్న



కోటబొమ్మాళి, ఆగస్టు 18 ప్రభాతవార్త : ఈ ఏడాది మండలంలో రైతులకు మొక్కజొన్న పంట సిరులు కురిపిస్తోంది. ఈ ఖరీఫ్ సీజన్‌కు గాను రైతులు తమ మెట్ట పంట భూముల్లో జూన్ మొదట వారంలో వర్షం కురిసిన తర్వాత ఈ మొక్కజొన్న విత్తనాలు నాటి అధిక లాభాలు ఆర్జిస్తున్నారు. ఈ పంట ఆరుతడి పంట కావడం, ఎరువులు, వ్యవసాయ మదుపులు తక్కువ కావడంతో రైతులు ఈ పంటపై మొగ్గు చూపారు. మండలంలో చీపుర్లపాడు, సౌడాం, చలమయ్యపేట, శ్రీజగన్నాథపురం, ఎత్తురాళ్లపాడు, గంగరాం, తిలారు, నిమ్మాడ, కోటబొమ్మాళి, కురుడు, దంత, కొత్తపల్లి, చౌదరి కొత్తూరు తదితర గ్రామాల్లో ఈ మొక్కజొన్న పంటను విస్తారంగా పండిస్తున్నారు. ఈ మొక్కజొన్నలో కూడా మూడు రకాలున్నాయి. ఒక రకం మొక్కజొన్న కాల్చుకుని తినడానికి, కోళ్లు పశువుల దాణాలకు ఉపయోగపడుతుండగా, మరో రకం మొక్కజొన్న స్వీట్‌కార్న్‌గా పిలవబడుతుంది. ఈ స్వీట్ కార్న్ కిలో 30 నుంచి 50 రూపాయల ధర పలుకుతుంది. ఈ స్వీట్ కార్న్‌ను ఎక్కువగా వివాహాలు, ఫంక్షన్‌లో కూరల్లో వినిగిస్తున్నారు. ఇంకొక రకం బేబీ కార్న్ ఉంది. దీనికి కూడా బిరియానీలో, కూరల్లో వినిగియోగిస్తున్నారు. ప్రస్తుత పంటలలో రైతులకు తక్కువ మదుపుతో తక్కువ లాభాలు తెచ్చి పెట్టేది మొక్కజొన్న కావడంతో ఈ పంటపై రైతులు ఎక్కువ శ్రద్ధ కనబరుస్తున్నారు. అంతే కాక ఈ పంటకు అధిక గిరాకీ ఉండటం కూడా రైతుల్లో ఆనందం పెల్లుబుకుతుంది.

## సుందరం మందిరంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



రాజాం, ఆగస్టు 18 ప్రభాతవార్త : రాజాం పట్టణంలోని శ్రీసత్యసాయి బాబా మందిరం (సుందరం) వద్ద జిల్లా అందత్వ నివారణ సంస్థ విజయనగరం వారి సౌజన్యంతో సత్యసాయి సేవా సమితి సుందరం వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో కంటికి సంబంధించిన కంటిపొర చికిత్స, కంటినీటి కాసులు చికిత్స, కంటి రెప్పల చికిత్స, ప్రత్యేకంగా చిన్న పిల్లలు కంటి చికిత్స కోసం ఈ శిబిరం ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు.

## మహతి సేవా సంస్థ అధ్యక్షునిగా జానకిరాంరెడ్డి



ఇచ్ఛాపురం, ఆగస్టు 18 ప్రభాతవార్త : మహతి సాంస్కృతిక కళా సేవా సంస్థ అధ్యక్షుడిగా రంగాల జానకిరాంరెడ్డిని ఎన్నుకున్నారు. ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి, సోంపేట, మరియు ఒరిస్సా ప్రాంతాలకు సంబంధించిన కళాకారులు ఈదుపురం బాబా ఆలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షులుగా గొనప లక్ష్మణమూర్తి, ఉపాధ్యక్షులు జీరు మోహనరావు, నర్తు గంగయ్య, ప్రధాన కార్యదర్శిగా తిప్పన ధనుంజయరెడ్డి, ప్రచార కార్యదర్శిగా చలపరాయి వినోద్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. మీడియా సలహాదారుగా మద్దిల కేశవరావు, కరగాన లక్ష్మీనారాయణలను ఎన్నుకున్నారు.

## శర్మయాజీ ఆధ్వర్యంలో ఘనంగా సుదర్శన హోమాలు



వీరఘట్టం, ఆగస్టు 18 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని శ్రీషిరిడీసాయిబాబా ఆలయంలో ఆదివారం సుదర్శన హోమం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన అభిషేకములు తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఈ కార్యక్రమాన్ని వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞకర్త ఎస్‌వివిఎల్‌ఎన్ శర్మయాజీ సంపూర్ణ పర్యవేక్షణలో రుత్వికులు సత్తె నరసింహచార్యులు సుదర్శన హోమం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి మొండేంఖల్ తదితర గ్రామాల నుంచి భక్తులు విచ్చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



## మశాఖపురంలో పొలంబడి

ఇచ్ఛాపురం, ఆగస్టు 18 ప్రభాతవార్త : మండలం మశాఖపురం గ్రామంలో పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయాధికారి భార్గవి ద్రవ జీవామృతం తయారు చేసే విధానంపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎం.సంజీవరావు, మద్దిల చిట్టిబాబు, కుమారి, రూప, తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతికి రక్షాబంధనం కంకణాన్ని కట్టిన

## ఓం శాంతి సంస్థ ప్రతినిధులు

పాతపట్నం, ఆగస్టు 18 ప్రభాతవార్త : రాఖీ పౌర్ణమి పురస్కరించుకుని ఆదివారం పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతికి ఓం శాంతి సంస్థ ప్రతినిధులు రాఖీ శుభాకాంక్షలు తెలియజేస్తూ దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుతూ రక్షాబంధనం కంకణాన్ని కట్టారు.

## హడావుడిగా తొలగించిన ఆక్రమణ స్థలంలో రోడ్డు వేయాలి

### ఆక్రమ స్థలాలు తొలగించారు.. రోడ్డు వెయ్యండి



కాశీబుగ్గ, ఆగస్టు 18 (ప్రభాత వార్త) : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ యూనియన్ బ్యాంక్ రోడ్డులో అక్రమంగా నిర్మించిన కట్టడాలను మున్సిపల్ కమిషనర్ నాగేంద్ర కుమార్ కోర్టు ఇచ్చిన అనుమతులతో తొలగించారు. ఇందులో భాగంగా కట్టడాలను తొలగించిన వెంటనే ఆ స్థలంలో రోడ్డు నిర్మించినట్లయితే మరి ఇతర వ్యక్తులు ఆక్రమణ చేసే అవకాశాలు ఉండవని స్థానిక ప్రజలు అంటున్నారు. దీనిపై వెంటనే మున్సిపల్ అధికారులు పాలకులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



## నేడు కేంద్రమంత్రి జిల్లా పర్యటన

శ్రీకాకుళం, ఆగస్టు 18 (ప్రభాత వార్త) : కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సోమవారం జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 11 గంటలకు ఆర్ట్స్ కళాశాల మైదానంలో 11వ జూనియర్ అంతర జిల్లాల సాఫ్ట్-బాల్ పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరవుతారు. మధ్యాహ్నం 12.15 గంటలకు కోటబొమ్మాళి మండలం తాటిపర్తి గ్రామంలో స్వర్గీయ మెండా భాస్కరరావు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం మూడు గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు 80 అడుగుల రోడ్డులోని ప్రజా సదన్ లో సందర్శకులకు అందుబాటులో ఉంటారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## పేకాట శిబిరంపై దాడి... ముగ్గురు అరెస్ట్..

ఆముదలవలస, ఆగస్టు 18 (ప్రభాత వార్త) : ఆముదలవలస మండలం దన్నాన పేట దగ్గర్లో ఎస్వీఎస్ డాబా ప్రక్కన పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను శ్రీకాకుళం టాస్కోఫోర్స్ సిబ్బంది ఆదివారం దాడి చేసి పట్టుకున్నారు. దావా సమీపంలో పేకాట ఆడుతున్న బి.ప్రసన్నకుమార్, ముత్తా విజయకుమార్, ఎస్ గోవిందరావు లను శ్రీకాకుళం టాస్క్ ఫోర్స్ సిబ్బంది పట్టుకొని ఆమదలవలస పోలీసులకు అప్పచెప్పారు. ఈ దాడిలో రూ.46, 100, రెండు బైకులు, నాలుగు మొబైల్ ఫోన్స్ సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. ఇంకా పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

# శ్రీకాకుళం వార్త



## అసంపూర్తిగా సచివాలయం.. మందుబాబులకు నిలయాలు..



ఆముదాలవలస, ఆగస్టు 18 ప్రభాతవార్త : మండలంలో గత వైకాపా ప్రభుత్వంలో అసంపూర్తిగా నిలిచి పోయిన గ్రామ సచివాలయాల్లో అసాంఘిక కార్యక్రమాలు జరుగు తున్నాయని ఆయా గ్రామస్తులు బహిరంగంగా చెప్పుకుంటున్నారు. వైకాపా ప్రభుత్వంలో బిల్లులు మంజూరు కాలేదని ఆయా కాంట్రాక్టర్లు మధ్యలోనే వదిలివేశారు. అలాంటి సచివాలయాల్లో కొందరు ఆయా గ్రామాలకు చెందిన మందుబాబులకు నిలయాలుగా మార్చు కుంటున్నారని విమర్శలు ఉన్నాయి. ఇందుకు ఉదాహరణగా సైలాడ సచివాలయంలో రెండో ఫ్లోర్‌లో మందుబాబులు వినియోగించిన సీసాలు సచివాలయంలో ఉన్నా యని గ్రామస్తులు తెలిపారు. సచివాలయంలో తలుపులు గాని, కిటికీలు గాని లేకపోవడంతో రాత్రి సమయంలో ఆయా గ్రామాలకు చెందిన వ్యక్తులు మందుబాబులు మద్యం సేవించి ఇతర అసాంఘిక కార్యక్రమాలకు వినియోగిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి సచివాలయాల పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆయా గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు వివరణ కోరగా స్పందించడం లేదు.

## నేటి నుంచి యధావిధిగా తిరగనున్న రైళ్లు

పాతపట్నం, ఆగస్టు 18 ప్రభాతవార్త : నౌపడ, గుణుపూర్ మార్గంలో నేటి నుంచి యధావిధిగా నాలుగు రైళ్లు తిరగనున్నాయి. 17వ తేదీన ఈ మార్గంలో పలు రైల్వే పనులు కారణంగా విశాఖ గుణుపూర్, రాజ్యరాణి ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఈ మార్గంలో రద్దయిన సంగతి తెల్సిందే. అయితే ప్రయాణీకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నేటి నుంచి యధావిధిగా నాలుగు రైళ్లు తిరుగుతాయని రైల్వే అధికారులు తెలిపారు.

### పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలో

## దేశం పార్టీలోనే ప్రధాన పోటీ..!

### కడుము హైస్కూల్ కమిటీ ఎన్నికల్లో తాజా, మాజీ ఎమ్మెల్యేలకు చెరో ఒకటి



కొత్తూరు, ఆగస్టు 18 ప్రభాతవార్త : పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలంలో వాయిదా పడిన కడుము హైస్కూల్, కృష్ణాపురం ప్రైమరీ పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు శనివారం రసవత్తరంగా జరిగాయి. ఈ పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం లేదని అధికార పార్టీ చెబుతున్నప్పటికీ శనివారం కడుము, కృష్ణాపురంలో నిర్వహించిన ఎన్నికలు మాత్రం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొన్నట్లు పరిస్థితులు కనిపిస్తున్నాయి. కడుము హైస్కూల్ కమిటీ ఎన్నిక అధికార తెలుగుదేశం పార్టీలో ప్రధాన పోటీ ఏర్పడింది. కమిటీ ఛైర్మన్ పదవి దక్కించుకోవడానికి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అనుచరులు, దేశంపార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కలమట అనుచరులు పోటీలో తలపడ్డారు. ఒక్క ఓటు తేడాతో కలమట వర్గీయులు ఛైర్మన్ పదవి దక్కించుకోగా వైస్‌ఛైర్మన్ పదవి ఎమ్మెల్యే మామిడి వర్గీయులు కైవసం చేసుకున్నారు. ఛైర్మన్‌గా బూరాడ రమేష్, వైస్‌ఛైర్మన్‌గా కిల్లారి జయసుధ ఎన్నికయ్యారు. అదే విధంగా కృష్ణాపురం పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్‌గా కూనపల్లి రవికుమార్, వైస్‌ఛైర్మన్‌గా కట్నాల స్వాతి ఎన్నికయ్యారు. ఎన్నికైన ఇరువురు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు వర్గీయులని ఆయన అనుచరుడు, సర్పంచ్ అదపాకల శంకరరావు తెలియజేశారు.

## సంక్షోభంలో జీడి పరిశ్రమ.. కొనుగోలు కానీ జీడిపప్పు..



కాశీబుగ్గ, ఆగస్టు 18 (ప్రభాత వార్త) : తెల్ల బంగారం అంటే జీడిపప్పు అందరికీ గుర్తొచ్చేది పలాస అని చెప్పక తప్పదు.. ఒకప్పుడు పలాస జీడిపప్పు తిరుపతి దేవస్థానానికి దిగుమతి అయ్యేది. అయితే కొందరు వ్యాపారస్తులు లాభం చూసుకొని నాసిరక పప్పును మిక్స్ చేయడంతో తిరుపతి దేవస్థానం వారు పలాస జీడి పప్పుఎగుమతిని తిరస్కరించినట్లుగా సమాచారం.. కళాశాల సుమారు 250 జీడి పరిశ్రమలుఉన్నాయి. వేలాదిమంది జీడి కార్మికులకు ఉపాధినిస్తూనే ఉంది. పలాస కాశీబుగ్గ ప్రారంభమై జీడి పరిశ్రమలు వజ్రపు కొత్తూరు, మందస, తదితర మండలాల్లో జీడి పరిశ్రమలు ఏర్పాటు చేశారు. ఆ జీడిపప్పు సంబంధించి ముడి సరుకులు ఉద్దానం జీడిపప్పు నుంచి ప్రప్రదంగా వ్యాపారస్తులు కొనుగోలు చేస్తుంటారు.. ఉద్దానం జీడిపప్పు నాణ్యత కలగని ఇతర రాష్ట్రాలకు వ్యాపారస్తులు కూడా తెలుసు. అందరికీ ఉద్దానం జీడిపప్పు ప్రత్యేక గుర్తింపు ఉంది... అయితే జీడి పరిశ్రమలు పెరగడం వల్ల ముడి సరుకులు దొరకకపోవడం వలన ఇతర దేశాలు నుంచి జీడి పిక్కలను ఇలా దిగుమతి చేయడం వల్ల ఉద్దాన జీడిపిక్కకు మద్దతు సమస్య ఎదురయింది.. ఉద్దానం జీడిపి క్కకు తగిన గిట్టుబాటు ధర కోసం దశాబ్దాలుగా పోరాటాలు జరుగుతున్నాయి.. దీంతో ఇలా దిగుమతి చేసుకోవడం వల్ల రైతులు ఇక్కడ వ్యాపారస్తులు పైన పాలకుల పైన ఉద్యమాలు సాగుతున్నాయి.. అయితే ఈ ఏడాది కొనుగోలు చేసిన పిక్కలు, జీడిపప్పు సకాలంలోఇతర రాష్ట్రాల నుండి జీడిపప్పు కొనుగోలు కోసం ఇక్కడికి రావడం లేదని పలాస జీడి వర్తకులు ఆందోళనలో ఉన్నారు. జీడిపప్పు కొనుగోలు కాకపోవడం వల్ల పరిశ్రమలు తాత్కాలికంగా బంద్ చేసినట్టు జీడి పరిశ్రమ దారులు తెలిపారు.. ఇటు వ్యాపారులకు, అటు కార్మికులకు సమస్యను ప్రభుత్వం పరిష్కారం చేయాలని వారు కోరుతున్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్



పాతపట్నం, ఆగస్టు 18 (ప్రభాత వార్త) : పాతపట్నం నియోజకవర్గం మెలియాపుట్టి మండలం పట్టుపురం గ్రామస్తులు పొట్నూరు రాంప్రసాద్, ప్రియదర్శిని, పొట్నూరు రాజేష్, లక్ష్మిప్రసన్న దంపతుల నూతన గృహప్రవేశం కార్యక్రమంలో శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు. అలాగే పాతపట్నం నియోజకవర్గం మెలియాపుట్టి మండలం పెద్దమడి గ్రామంలోగల గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో ప్రధాన అధ్యాపకులుగా పని చేస్తున్న కవిటి రేణుకేశ్వరరావు పదవీవిరమణ పొందారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో తన తల్లి, తండ్రి కవిటి జానకిరామయ్య, మహాలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం నిర్మించినటువంటి కళావేదికని ఎంజిఆర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బూర్లె కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



హిరమండలం, ఆగస్టు 18 (ప్రభాత వార్త) : హిరమండలం మండలం చవితిసీది గ్రామ వై.ఎస్.ఆర్.సీ.పీ నాయకులు బూర్లె గోవిందరావు మాతృమూర్తి చిన్న రాములమ్మ ఇటీవల మరణించి నందున, పాతపట్నం నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు రెడ్డి శాంతి చవితి గ్రామంలో గోవిందరావు కుటుంబ సభ్యులు కలిసి పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

19-8pg10.o/p:19-8pg10.qxd 1/1/02 8:31 AM Page 1



### 32 యేళ్ల తర్వాత..
### భారత్, ఆస్ట్రేలియా మధ్య
# టెస్ట్ సిరీస్
## దేశవాళి క్రికెట్‌కు కెప్టెన్ కమ్మిన్స్ దూరం

**ఢిల్లీ:** భారత్ జట్ల మధ్య జరిగే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి మంచి క్రేజ్ ఉంది. షాషెస్ సిరీస్ తర్వాత అత్యధిక ఫాలోయింగ్ ఉండే సిరీస్ ఇదే. ఏడాదికి ఒకసారి జరిగే ఈ సిరీస్ కోసం ఇరు జట్ల భిమానులు ఎంతో ఆతృత, ఆసక్తితో ఎదురు చూస్తుంటారు. ఈ సారి టీమిండియా, ఆస్ట్రేలియా జట్ల మధ్య ఐదు టెస్టుల సిరీస్ జరుగనుండటం 32 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి చివరిగా 1991-92 సంవత్సరంలో ఆస్ట్రేలియా-భారత్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ జరిగింది. గత రెండు పర్యాయాలు కంగారులను వారి సొంత గడ్డపై ఓడించిన టీమిండియా, ఇప్పుడు హ్యాట్రిక్ కొట్టాలని పట్టుదలతో ఉంది. మరోవైపు ఈ సారి భారత్‌పై ఎలాగైనా టెస్టు రిసీస్ విజయం సాధించి తమ 9 ఏళ్ల నిరీక్షణకు తెరదించాలని ఆస్ట్రేలియా భావిస్తోంది. అయితే ఆస్ట్రేలియాకు ఊహించని ఎదురు దెబ్బ తగిలింది. ఆ జట్టు కెప్టెన్ తీసుకున్న కీలక నిర్ణయం ఆసిస్ జట్లుకు భరీ షాక్ అయింది. ఆస్ట్రేలియా టెస్టు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ తీసుకున్న సంచలన నిర్ణయం ఇప్పుడు చర్చ నీయాంశమైంది. స్వదేశంలో టీమిండియాతో టెస్టు సిరీస్‌ను దృష్టిలో పెట్టుకుని కమ్మిన్స్ ఎనిమిది వారాల పాటు దేశవాళీ క్రికెట్‌కు దూరంగా ఉండాలని భావిస్తున్నాడు. ఇందులో భాగంగా దాదాపు రెండు నెలల పాటు దేశవాళీ క్రికెట్ మ్యాచ్‌ల్లో బౌలింగ్ చేయకూడదని నిర్ణయించుకున్నాడు. తొలుత బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి సన్నద్దమయ్యేందుకు దేశీవాళీ క్రికెట్‌లో కమ్మిన్స్ ఆడనున్నాడని వార్తలు వినిపించాయి. కానీ గత కొంత కాలంగా విశ్రాంతి లేకుండా క్రికెట్ ఆడుతుండటంతో దేశీవాళీ టోర్నీకి దూరంగా ఉండాలని కమ్మిన్స్ భావిస్తున్నాడు. ఇదే సందర్భంగా కమ్మిన్స్ తనపై జరుగుతున్న చర్చకు తెరదించే ప్రయత్న చేస్తున్నాడు. దాదాపుగా 18 నెలల కాలం అంటే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ నుంచి ఇప్పటి వరకూ కంటిన్యూగా బౌలింగ్ చేస్తున్నానని కమిన్స్ వివరణ ఇచ్చాడు. బాగా అలసి పోయానని, ప్రస్తుతం తాను విశ్రాంతి తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలియచేశాడు. దాదాపు ఏడు నుండి నిమిది వారాల పాటు ఎటువంటి క్రికెట్ ఆడకూడదని బలమైన సంకల్పంతో ఉన్నట్లు చెప్పాడు.






### అంతర్జాతీయ క్రికెట్‌కు
# సీనియర్లు దూరం
## అద్భుతంగా రాణించినా వయసే అడ్డంకి
## 30 దాటిన టాప్ ఫైవ్ క్రికెటర్లలో సూర్య

**ఢిల్లీ:** ఏ దేశమైనా యంగ్ క్రికెట్ ప్లేయర్లను భవిష్యత్‌గా భావిస్తూ, అటు వంటి వారికే ఎక్కువ అవకాశాలు ఇచ్చి ప్రోత్సహిస్తుంది. ఈ నేపథ్యంలో భారత్‌తో సహా వివిధ దేశాలు చాలా కాలంగా డొమెస్టిక్ క్రికెట్ ఆడుతున్న సీనియర్లను పక్కనపెడుతున్నాయి. వారి వయస్సు అంతర్జాతీయ క్రికెట్‌కు దూరం చేస్తోంది, అయినా ప్రతిభ, సంకల్పం విషయంలో వయస్సుతో సంబంధం లేదని చరిత్ర చెబుతోంది. ప్రతిభకు, వయస్సుకు సంబంధం లేదని చాలా మంది నిరూపించారు. క్రికెట్‌లో దాదాపు 30 ఏళ్లకు జాతీయ జట్టుకుఎంపికై, అద్భుత గుర్తింపు సాధించిన ప్లేయర్లు ఉన్నారు. అటువంటి వారిలో టాప్ 5 ప్లేయర్లను గూర్చి తెలుసుకుంటే టీమిండియాలో సూర్యకుమార్ యాదవ్ (33) జర్నీ చాలా ప్రత్యేకం. డొమెస్టిక్ క్రికెట్, ఐపీఎల్‌లో నిలకడగా రాణిస్తున్నప్పటికీ, అతనికి జాతీయ జట్టు నుండి పిలుపు మాత్రం రావడం లేదు.

2018 నుండి 2020 వరకూ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో అద్భుత ఇన్నింగ్స్‌లు ఆడాడు. దీంతో 2021లో చివరికి భారత్ టీ 20 జట్టులో చోటు దక్కింది. ఇప్పుడు అతను టి 20లలో 165 స్ట్రైక్ రేట్‌తో 39 యావరేజ్‌తో ప్రపంచ నంబర్ వన్ బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. అలాగే మిస్టర్ క్రికెట్‌గా గుర్తింపు పొందిన మైఖేల్ హస్సీ చాలా ఆలస్యంగా అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. 30 సంవత్సరాల వయస్సులో ఆస్ట్రేలియా తరపున అవకాశం అందుకున్నాడు. కెరీర్‌లో 79 టెస్ట్ మ్యాచ్‌లు, 185 వన్డేలు ఆడాడు. మొత్తం 12,000 కంటే ఎక్కువ పరుగులు సాధించాడు. ఐపీఎల్‌లోనూ అదరగొట్టాడు. 2013లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఆరెంజ్ క్యాప్ గెలిచాడు. అత్యుత్తమ క్రికెటర్లలో ఒకడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇక సయీద్ అజ్మల్ 31 సంవత్సరాల వయసులో పాకిస్థాన్ తరపున అరంగేట్రం చేశాడు. అప్పటికీ చాలా మంది బౌలర్ల కెరీర్ ముగింపు దశకు చేరుకుంది. అతడి ఆఫ్ స్పిన్ బౌలింగ్, వేరియేషన్లను ఎదుర్కోవడం బ్యాటర్లకు సవాలుగా మారింది. పాకిస్తాన్ 2009 టీ 20 ప్రపంచ కప్ విజయంలో సయీద్ కీలక పాత్ర పోషించాడు.

టెస్ట్ మ్యాచ్‌ల్లో 28 సగటుతో 178 వికెట్లు తీశాడు. అప్పుడప్పుడు బౌలింగ్ యాక్షన్‌లో సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ, అజ్మల్ గొప్ప పాక్ క్రికెటర్లలో ఒక్కడిగా గుర్తింపు పొందాడు. కాగా ర్యాన్ హారీస్ 29 ఏళ్ల వయసులో అరంగేట్రం చేశాడు. అతని ఖచ్చితత్వం, బంతిని స్వింగ్ చేసే సామర్థ్యం అతడ్ని తిరుగులేని టెస్ట్ బౌలర్‌గా నిలిపాయి. గాయాలతో అతని కెరీర్ కాస్త దెబ్బతిన్నప్పటికీ, ఇంగ్లాండ్‌తో జరిగిన 2013 యాషెస్ సిరీస్‌లో 19.58 సగటుతో 24 వికెట్లు పడగొట్టాడు. మొత్తంగా 27 టెస్టుల్లో 113 వికెట్లు, 21 వన్డేల్లో 44 వికెట్లు తీశాడు. అలాగే క్రిస్ రోజర్స్ 31 సంవత్సరాల ఏజ్‌లో అరంగేట్రం చేశాడు. అతని టెస్ట్ కెరీర్‌లో చాలా సార్లు జట్టులోకి వస్తూ, పోతూ ఉన్నాడు. అయితే 2013లో మాత్రం తనకొచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాడు. మొత్తం 25 టెస్టులు ఆడిన క్రిస్ 42 యావరేజ్‌తో కెరీర్ ముగించాడు.

# అలకరాజ్ అనూహ్య పరాజయం
## ఫ్రాన్స్ చేతిలో ఓటమితో విరిగిన రాకెట్



**ఢిల్లీ:** నాలుగు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లత స్పెయ్ సంచలనంగా మారిన కార్లోస్ అల్‌కరాజ్ సిన్సినాటి ఓపెనల్‌లో ఘోరంగా పరాజయం చెందాడు. ఈ ఓటమిని ఏ మాత్రం జీర్ణించులోనేకపోయాడు. దీంతో కోర్టులోనే ఈ ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్ తన రాకెటన్‌ను విరగ్గొట్టేశాడు. సిన్సినాటిలో జరిగిన పురుషుల సింగిల్స్ రెండో రౌండ్లో రెండో సీడ్ అల్‌కరాజ్ 6-4, 6-7 (5/7), 4-6తో ఫ్రాన్స్‌కు చెందిన గేల్ మోన్‌ఫిల్స్ చేతిలో పరాజయం చవిచూశాడు. తొలుత ఒక రోజు ముందు జరగాల్సిన ఈ మ్యాచ్ వర్షం కారణంగా నిలిచిపోయింది. తొలి సెట్ గెలుపొందగా, రెండో సెట్ టైబ్రేక్‌కు దారితీసింది. ఈ దశలో వర్షంతో మ్యాచ్ ఆగిపోయిన మ్యాచ్ మరుసటి రోజు టైబ్రేక్‌లో పుంజుకుని మ్యాచ్‌ను వరుస సెట్లలోనే ముగించవచ్చని అల్‌కరాజ్ భావించాడు. కానీ 37 ఏళ్ల వెటరన్ మోన్‌ఫిల్స్ పట్టుదలగా ఆడటంతో రెండో సెట్ అతని వశమైంది. అదే జోరుతో ఆఖరి సెట్‌నూ నెగ్గిన మోన్‌ఫిల్స్ ఈ వ్యాచ్‌లో గెలుపొందాడు. దీంతో తన ప్రదర్శన, మ్యాచ్ ఫలితంతో నిరాశ చెందిన స్పెయిన్ స్టార్ అల్‌కరాజ్ తన రాకెట్ బద్దలు కొట్టాడు. తన కెరీర్‌లో ఇదో చెత్త మ్యాచ్ అని, దీన్ని త్వరగా మర్చిపోయి అమెరికా ఓపెన్‌పై దృష్టిపెట్టాలనుకుంటున్నట్లు చెప్పాడు, కాగా న్యూయార్క్‌లో ఈ నెల 26వ తేదీ నుండి యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోరీన జరగనుంది.




# మహిళల అండర్ 19 టి 20 వరల్డ్ కప్ షెడ్యూల్ విడుదల
## జనవరి 19న వెస్టిండీస్‌తో భారత్ తొలి మ్యాచ్

**ఢిల్లీ:** మలేషియాలో జరగబోయే మహిళల అండర్ 19 టీ 20 వరల్డ్ కప్-2025 షెడ్యూల్ విడుదలైంది. ఈ మేరకు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఆదివారం దీనికి సంబంధించిన షెడ్యూల్ వివరాలను వెల్లడించింది. ఈ టోర్నీ 2025 జనవరి 18వ తేదీ నుండి ప్రారంభమై ఫిబ్రవరి 2వ తేదీన జరిగే ఫైనల్‌తో ముగియనుంది. ఈ మెగా ఈవెంట్‌లో మొత్తం 16 జట్లు పాల్గొంటాయి. నాలుగు జట్లు ఓ గ్రూప్‌గా విభజించబడి పోటీలు జరగుతాయి. ఈ టోర్నీ డిఫ్రెండింగ్ ఛాంపియన్ భారత్ రోసారి తమ అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. భారత్ గ్రూప్-ఎలో వెస్టిండీస్, శ్రీలంక, మలేషియాలతో పోటీ పడనుంది. గ్రూప్-బిలో ఇంగ్లండ్, పాకిస్థాన్, ఐర్లాండ్, అమెరికా జట్లు ఉన్నాయి. గ్రూప్-సిలో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, ఆఫ్రికా క్వాలిఫయర్, సమోవా దేశాలు పోటీ పడనున్నాయి. గ్రూప్-డిలో ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఆసియా క్వాలిఫయర్, స్కాట్లాండ్ జట్లు పోటీ పడనున్నాయి. టీమిండియా జనవరి 19వ తేదీన వెస్టిండీత్‌తో తమ తొలి మ్యాచ్ ఆడనుంది.

# టెస్ట్ సిరీస్ దక్షిణాఫ్రికా వశం
## సొంతగడ్డపై వెస్టిండీస్‌కు ఘోర పరాభవం

**ఢిల్లీ:** సొంతగడ్డపై వెస్టిండీస్‌కు ఘోర పరాభం జరిగింది. రసవత్తరంగా జరిగిన రెంటో టెస్టులో దక్షిణఫ్రికా ఘన విజయం సాధించి 1-0తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. తొలి టెస్టును అతికష్టం మీద డ్రా చేసుకున్న విండీస్ ఈసారి కనీస పోరాటం చేయడంలో వైఫల్యం చెందింది. కగిసో రబడ (3/50), కేశవ్ మహరాజ్ (3/37)ల ధాటికి టాపార్డర్ చేతులెత్తేయగా, టెయిలెండర్లు పట్టుదల ప్రదర్శించారు. అయినా సరే ఆతిధ్య జట్టుకు ఓటమి తప్పలేదు. జైడన్ సీల్స్ 27 పరుగులు చేసే సమయానికి మహరాజ్ ఔట్ చేయడంతో 40 పరుగుల తేడాతో తెంబా బావుమా బృందం జయభేరీ మోగించింది. గయాన వేదికగా జరిగిన రెండో టెస్టులో విండీస్ చేజేతులా ఓడింది. 262 పరుగుల ఛేదనలో ఆది నుండి తడబడి మ్యాచ్‌ను వెస్టిండీస్ దక్షిణాఫ్రికాకు అప్పగించేసింది.

రబడ (3/50) బుల్లెట్ బంతులతో హడలెత్తించగా, మహరాజ్ 3/37) మరోసారి తిప్పేశాడు. దాంతో 103 పరుగులకే సగం వికెట్లు కోల్పోయిన వెస్టిండీస్ జట్టు పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ సమయంలో వెస్టిండీస్‌ను జైడన్ సీల్స్ 27 పరుగులు, గుడకేశ్ మోతీ 45 పరుగులతో ఆదుకున్నారు. వీళ్లు మొండిగా పోరాడి 77 పరుగులు జోడించారు. అయితే మోతీని ఎల్బీగా ఔట్ చేసిన మహరాజ్ సఫారీలకు బిగ్ బ్రేకిచ్చాడు. 27 పరుగులు చేసి తదుపరి పరుగులు చేసేందుకు సిద్ధమైన జైడన్ సీల్స్‌ను మహరాజ్ ఔట్ చేయడంతో 40 పరుగుల తేడాతో తెంబా బవుమా బృందం జయభేరి మోగించింది. కాగా తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికాను విండీస్ 160 పరుగులతో కట్టడి చేసింది. అనంతరం నండ్ర బర్గర్ (3/49), మల్దర్ (4/32) విజృంభణతో విండీస్ కూడా కుప్పకూలింది. అయితే రెండో ఇన్నింగ్స్‌లో సఫరీ జట్టు భారీ స్కోర్ చేయలేకపోయింది. కైల్ వెర్రెయెన్నె 59 పరుగులు, ఎడెన్ మర్‌క్రమ్ 51 పరుగులతో అర్ధ శతకాలతో రాణించినా మిగతావాళ్లు విఫలమయ్యారు. జైడన్ సీల్స్ (6/61) ఆరు వికెట్లతో చెలరేగడంతో దక్షిణాఫ్రికా 246 పరుగులకే ఆలౌటయింది.

# ఐపిఒకు బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్

**ముంబై, ఆగస్టు 18:** బజాజ్ ఫైనాన్స్ అనుబంధ సంస్థ బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ ఐపిఒగా రానుంది. ప్రారంభ పబ్లిక్ ఆఫర్ కోసం కంపెనీ విలువను రూ.56వేల కోట్ల నుంచి రూ.59వేల కోట్ల మధ్య లెక్కగట్టాలని భావిస్తోంది. ఐపిఒ ద్వారా దాదాపు రూ.7వేల కోట్లు సేకరించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. అనేకసంవత్సరాల తర్వాత బజాజ్ గ్రూప్ నుంచి ఐపిఒ రానుంది. ఈ ఐపిఒను సెప్టెంబర్ మొదటి అర్ధభాగంలో తీసుకొచ్చే అవకాశం ఉంది. జూన్‌లో బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ ఐపిఒ ద్వారా రూ.7వేల




కోట్లు సేకరించడానికి సెబీకి ముసాయిదా పత్రాలను దాఖలుచేసింది. ఇందులో రూ.4వేల కోట్ల విలువైన కొత్త షేర్లు, రూ.3వేల కోట్ల ఆఫర్‌ను అమ్మకానికి పెట్టారు. మార్కెట్ రెగ్యులేటర్ ఈ నెల ప్రారంభంలో బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ ఐపిఒకి అనుమతి ఇచ్చింది. ఇష్యూ పరిమాణం రూ.6300 కోట్ల నుంచి రూ.6,600 కోట్లకు ఉండే అవకాశం ఉందని భావిస్తున్నారు. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ మార్కెట్ విలువ వరుసగా రూ.4లక్షల కోట్లు, రూ.2.46 లక్షల కోట్లుగా ఉంది. కోటాక్ మహీంద్రా కేపిటల్, బోఫా సెక్యూరిటీస్, యాక్సిస్ కేపిటల్, జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్, గోల్డ్‌మన్ శాక్స్, ఎస్‌బిఐ కేపిటల్ మార్కెట్లు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌లుగా ఉన్నాయి. సిరిల్ అమర్‌చంద్ మంగళదాస్ హౌసింగ్ ఫైనాన్షియర్‌కు న్యాయ సలహాదారుగా ఉన్నారు. ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం నోటిఫై ఇచ్చిన ఎన్బీఎఫ్సీలు మూడు సంవత్సరాలలో స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ కావాలి. అంటే బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ సెప్టెంబర్ 2025లోపు లిస్ట్ చేయాలి. సెప్టెంబర్ 30, 2022న, ఎన్‌బిఎఫ్‌సిల కోసం స్కేల్ బేస్డ్ రెగ్యులేషన్ కింద 16 ఎన్‌బిఎఫ్‌సిలజాబితాను ఆర్‌బిఐ ప్రకటించింది. ఫ్రేమ్‌వర్క్ ఎన్‌బిఎఫ్‌సిలను బేస్ లేయర్, మిడిల్ లేయర్, అప్పర్ లేయర్, టాప్ లేయర్‌లో వర్గీకరించింది. టాప్ లేయర్‌లో బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్‌తో పాటు, జాబితాలో టాటా సన్స్, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్, టాటా కేపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్, ఆదిత్య బిర్లా ఫైనాన్స్, షాంఫ్వీ ఫైనాన్స్ ఉన్నాయి. హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ కూడా ఐపిఒగా తీసుకొచ్చే అవకాశం ఉంది. బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ దేశవ్యాప్తంగా 76.5 మిలియన్‌ల కంటే ఎక్కువమంది వినియోగదారులకు అందించే విభిన్నమైన ఎన్‌బిఎఫ్‌సిగా ఉంది. పుణెలో ఉన్న ఇది గృహాలు లేదా వాణిజ్య స్థలాల కొనుగోలు, పునరుద్ధరణ కోసం వ్యక్తులతో పాటు కార్పొరేట్ సంస్థలకు అప్పులు ఇస్తోంది. బజాజ్ హౌసింగ్ ఫైనాన్‌రూ.91,370 కోట్ల ఆస్తులను కలిగి ఉంది.

# యేడాదిలో పెట్టుబడులు డబుల్ చేసిన స్టాక్స్

**ముంబై, ఆగస్టు 18:** శ్రీ అధికారి బ్రదర్స్ టెలివిజన్ నెట్‌వర్క్ యేడాదిలో 30,759శాతం పెరుగుదల సాధించింది. కార్పొరేట్ డేటాబేస్ ఏస్ ఈక్విటీ ప్రకారం ఆగస్టు 2023న రూ.145 నుంచి ఆగస్టు 2024 నాటికి రూ.447.45కి పెరిగింది. యేడాది క్రితం ఈ స్టాక్‌లో ఇన్వెస్ట్ చేయాలనే దూరదృష్టి ఉన్న ఇన్వెస్టర్లు ఇప్పుడు ఊహకందని లాభాలను సాధించారు. బెంచ్‌మార్క్ ఎన్ఎస్ఇ నిఫ్టీ50 గత యేడాదిలో 24శాతం లాభపడగా, నిఫ్టీ తదుపరి 50 ఇండెక్స్ 63శాతం ర్యాలీ చేసింది. అయితే ఇదే కాలంలో నిఫ్టీ మిడ్‌క్యాప్ 150, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 250 సూచీలు కూడా వరుసగా 49 శాతం, 52శాతానికి పెరిగాయి. వైస్రాయ్ హోటల్స్ మైండ్‌బాగ్లింగ్ రిటర్న్‌లను అందించాయి. ఇదే సమయంలో ఈ కంపెనీ షేర్లు రూ.2.40 నుంచి రూ.118.24కి పెరిగాయి. అలాగే షేఖావతి ఇండస్ట్రీస్ స్టాక్స్ కూడా గత యేడాది ఆగస్టు 14న, రూ.0.45గా ఉన్న కంపెనీ షేర్లు ఆగస్టు 13, 2024న 1,627 శాతానికి పెరిగి రూ.7.77కి చేరుకున్నాయి. ఆర్‌బిఎం ఇన్‌ఫ్రాకాన్, స్కై గోల్డ్, ఎలక్ట్రోథర్మ్, సహానా సిస్టమ్, వెబ్‌సోల్ ఎనర్జీ సిస్టమ్, కోర్ డిజిటల్, వీ2 రిటైల్ షేర్లు కూడా ఇదే కాలంలో 600-1,000శాతం పెరిగాయి. దీర్ఘకాలంలో పెట్టుబడిదారులకు తయారీ, ఎలక్ట్రానిక్స్, ఐటి, సేవలు, పునరుత్పాదక, ఆరోగ్య సంరక్షణ, ఇ-కామర్స్, మౌలిక సదుపాయాలు, రియల్‌ఎస్టేట్, వ్యవసాయం, వినియోగం వంటి రంగాల్లో పెట్టుబడి పెడితే మంచి రాబడి పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఈ యేడాదిలో ఒరియానా పవర్, మాక్‌పవర్ సిఎన్‌సి మెషీన్స్, ఆర్ఎస్ సాఫ్ట్ వేర్, యూనిటెక్, శక్తి పంప్‌లు, గాయత్రీ రబ్బర్స్, కెమికల్స్, జోడియాక్ ఎనర్జీ, క్రౌన్ లిఫ్టర్స్, వండర్ ఎలక్ట్రికల్స్, నెట్‌వర్క్ పీపుల్ సర్వీసెస్ టెక్నాలజీస్, కొచ్చిన షిప్‌యార్డ్, ఎస్ అండ్ ఎస్ పవర్ స్విచ్‌గేర్ 500 శాతానికిపైగా రాబడిని అందించాయి. అలాగే బ్రోకరేజ్ విస్తృత మార్కెట్లలో ఇండియన్ హోటల్స్, అశోక్ లేలాండ్, గోద్రెజ్ ప్రాపర్టీస్, కెఇఐ ఇండస్ట్రీస్, పిఎన్‌బి హౌసింగ్, సెల్లో వరల్డ్, కళ్యాణ్ జ్యుయెల్లర్స్, పెర్సిస్టెంట్ సిస్టమ్స్, ఏంజెల్ వన్, మెట్రో బ్రాండ్‌లు ఇన్వెస్టర్లను ఆకట్టుకున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు.



# వాణిజ్యం

# ట్యాక్స్‌లెస్ దేశాలివే..

**న్యూఢిల్లీ, ఆగస్టు 18:** దుబాయ్, అబుదాబి తమ పన్ను స్నేహపూర్వక విధానాలకు ప్రసిద్ధి చెందాయి. ఇక్కడ వ్యక్తిగత ఆదాయపు పన్ను లేదు. ఇది ప్రవాసులు, వ్యాపారవేత్తలకు ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మారుతుంది. అటువంటి 17 దేశాల గురించి తెలుసుకుందాం..

ఆంటిగ్వా, బార్బుడా: సున్నా ఆదాయపు పన్ను, సంపద, మూలధన లాభాలు, వారసత్వంపై మినహాయింపులతో ఆంటిగ్వా, బార్బుడా కూడా అంతర్జాతీయ వ్యాపార కంపెనీలకు 50 సంవత్సరాల పన్ను మినహాయింపును అందిస్తాయి. ఇది ప్రధాన పన్ను స్వర్గధామంగా మారింది.అయినప్పటికీ పరిమిత పన్ను ఒప్పందాలు అంటే విదేశీ పెట్టుబడిదారులు ఇప్పటికీ వారి స్వదేశాలలో పన్నులు చెల్లించవలసి ఉంటుంది. సెయింట్ కిట్స్, నెవిస్: నివాసితులకు ఆదాయం, డివిడెండ్లు, రాయల్టీలు లేదా వడ్డీపై పన్నులు లేవు. సెయింట్ కిట్స్, నెవిస్‌లను పన్నుస్వర్గధామం. సుందరమైన ద్వీపాలు పెట్టుబడిదారులను ఆకర్షిస్తాయి. బహ్రెయిన్: బహ్రెయిన్ ఎటువంటి ఆదాయపు పన్నును అందించదు. కార్పొరేట్ పన్నులు చమురు, గ్యాస్ రంగానికి మాత్రమే 46శాతం వర్తిస్తాయి. దాని 10శాతం వ్యాట్, పెట్టుబడి ద్వారా నివాసం కోసం ఎంపిక పన్ను ప్రయోజనాలను కోరుకునే వారికి ఆకర్షణీయంగా ఉంటుంది.

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్: యుఎఇ వ్యక్తిగత ఆదాయం, మూలధన లాభాలు, వారసత్వం లేదా ఆస్తి పన్నులనువిధించదు. ఎఇడి3,75,000 కంటే ఎక్కువ సంపాదించే కంపెనీలకు మాత్రమే తక్కువ 9శాతం కార్పొరేట్ పన్నును కలిగి ఉంటుంది. పన్ను ప్రయోజనాలు, ఆధునిక సౌకర్యాలను అందించడం ద్వారా పెట్టుబడి ద్వారా రెసిడెన్సీని పొందవచ్చు. బహామాస్: దాని వెచ్చని వాతావరణం, విశ్రాంతి జీవనశైలికి ప్రసిద్ధి చెందిన బహామాస్‌కు ఆదాయం లేదా కార్పొరేట్ పన్నులు లేవు. 3శాతం వరకు మాత్రమే టర్నోవర్ పన్ను ఉంటుంది. బెర్ముడా: ఆదాయం లేదా విలువ ఆధారిత పన్నులు లేకుండా, బెర్ముడా కార్పొరేట్ పన్ను




వాటా మూలధన స్థాయిలపై ఆధారపడి ఉంటుంది. అలాగే ఆస్తి పన్ను వార్షిక అద్దె విలువపై ఆధారపడి ఉంటుంది. కేమాన్ దీవులు: ఎలాంటి ఆదాయం, కార్పొరేట్, విలువ ఆధారిత పన్నులు కేమాన్ దీవులను పన్నుల స్వర్గధామంగా మార్చలేదు. 7.5శాతం స్టాంప్ డ్యూటీ వర్తిస్తుంది. పెట్టుబడితో రెసిడెన్సీని పొందవచ్చు. వనాటు: వ్యక్తిగతఆదాయం, వారసత్వం, మూలధన లాభాలు, మూలధన ఎగుమతులుపై ఎటువంటి పన్నులను అందించకుండా, వనాటు 300 డాలర్ల వార్షిక రుసుముతో 20సంవత్సరాల పాటు కార్పొరేట్ పన్నుల నుంచి కంపెనీలను మినహాయించింది.

# ఆతిథ్య పరిశ్రమ భేష్

**ముంబై, ఆగస్టు 18:** ఆతిథ్య పరిశ్రమలో సందడి వాతావరణం నెలకొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జూన్ మధ్య కాలంలో ఈ రంగంలోని కంపెనీలకు ఒక్కో గది వారీ ఆదాయం 4.8శాతం మేర అధికంగా సమకూరింది. రోజువారీ సగటు రూమ్ ధరల పెరుగుదల ఇందుకు అనుకూలించినట్లు 'జెఎల్ఎల్ హోటల్ మూమెంటమ్ ఇండియా' నివేదిక వెల్లడించింది. కానీ ఈ యేడాది జనవరి-మార్చి త్రైమాసికంతో పోలిస్తే జూన్ త్రైమాసికంలో ఆక్యుపెన్సీ స్వల్పంగా తగ్గినట్లు తెలిపింది. కార్పొరేట్ ప్రయాణాలు తగ్గడాన్ని కారణంగా పేర్కొంది. హోటళ్ల రోజువారీ సగటు రేటు(ఎడిఆర్) గోవాలో స్వల్పంగా క్షీణించగా, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, హైదరాబాద్ మార్కెట్లలో ఎడిఆర్‌లో చెప్పుకోదగ్గ వృద్ధి కనిపించినట్లు, ముఖ్యంగా హైదరాబాద్ ఈ విషయంలో ముందున్నట్లు జెఎల్ఎల్ నివేదిక వెల్లడించింది. హైదరాబాద్ ఆతిథ్య పరిశ్రమలో గదుల సగటు ఆదాయం మిగివలిన నగరాలతో పోలిస్తే మెరుగ్గా నమోదైనట్లు జెఎల్ఎల్ నివేదిక తెలిపింది. క్రితంయేడాది ఇదేకాలంతో పోలిస్తే ఈ యేడాది ఏప్రిల్-జూన్‌లో 11.9శాతం మేర ఆదాయం పెరిగింది. ఆ తర్వాత ఢిల్లీలో 11.8శాతం, బెంగళూరులో 10.4శాతం చొప్పున వృద్ధి నమోదైంది. క్రితం యేడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే ఆక్యుపెన్సీ రేటు స్థిరంగా ఉంది. రోజువారీ సగటు ధరల పెరుగుదలే రూమ్ వారీ సగటు ఆదాయంలో వృద్ధికి తోడ్పడింది.



# నెట్‌వర్కింగ్ దిగ్గజం 'సిస్కో'లో లేఆఫ్స్!

**ముంబై, ఆగస్టు 18:** జీతాల పెంపు, ప్రమోషన్లు అంటూ ఎన్నో ఆశలు పెట్టుకున్న టెక్కీల పరిస్థితి నానాటికీ ఇబ్బందికరంగా మారుతోంది. స్టార్టప్‌ల నుంచి మల్టీ నేషనల్ కంపెనీల వరకు ఎప్పుడు లేఆఫ్ ఇస్తాయో తెలియని సందిగ్ధం నెలకొందఇ. రోజులు గడుస్తున్నా ఈ విషయంలో మాత్రంఎటువంటి మార్పు కనిపించడంలేదు. ఖర్చులు తగ్గింపు, ఎఐ వంటి ఇతరటెక్నాలజీల్లో పెట్టుబడుల సాకుతో ఆయా సంస్థలు ఉద్యోగులపై వేటు వేస్తున్నాయి. ఈ పోకడ కాస్త కొత్తగా ఐటి రంగంలోకి రావాలనుకునే వారిలో భయాందోళక కలిగిస్తోంది. నెట్‌వర్కింగ్ దిగ్గజం సిస్కో తన గ్లోబల్ వర్క్‌ఫోర్స్‌లో 7శాతం మందిని తొలగించనున్నట్లు ప్రకటించి షాక్ ఇచ్చింది.

సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి టెక్నాలజీలపై దృష్టిసారంచడమే ఇందుకు కారణమని తెలిపింది. ఆ రంగాలలో అధిక వృద్ధిని సాధించవచ్చు అని తాము భావిస్తున్నట్లు పేర్కొంది. ఇప్పటికే ఓసారి ఉద్యోగులపై వేటు వేయగా ఈ యేడాదిలో ఇది రెండో సారి కావడం విశేషం. తొలగించనున్న ఉద్యోగుల సంఖ్యను సిస్కో అధికారికంగా వెల్లడించలేదు. అయితే కంపెనీకి ప్రపంచ వ్యాప్తంగా 84,900 మంది సిబ్బంది ఉన్నారు.




వారిలో 7శాతం అంటే దాదాపు 6వేల మందిపై దీని ప్రభావం ఉండనుంది. గతంలో ఫిబ్రవరిలోనూ 4వేల మందికి కంపెనీ వీడ్కోలు పలికింది. సంస్థ త్రైమాసిక ఆదాయం కూడా 10శాతం మేర క్షీణించడంతో ఈ నిర్ణయం తీసుకోక తప్పలేదని కంపెనీ వర్గాలు తెలిపాయి. ఏఐ స్టార్టప్స్‌లో పెట్టుబడులు పెట్టడానికి జూన్‌లో ఇప్పటికే ఒక బిలియన్ డాలర్లను సిస్కో కేటాయించింది. సైబర్‌సెక్యూరిటీ సంస్థ స్లంక్‌ను 28 బిలియన్ డాలర్లకు ఇటీవలే కొనుగోలు చేసింది. పునర్ నిర్మాణంలో భాగంగా తన సెక్యూరిటీ, నెట్‌వర్కింగ్, కొలాబరేషన్ విభాగాలను కలిపి ఒకే సంస్థగా మార్చాలని భావిస్తోంది. ఈ మేరకు తన ప్రణాళికలను ఎస్ఇసి ఫైలింగ్‌లో వెల్లడించింది. ఈ విషయం తెలుసుకున్న ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.